Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 162 పేజీలు 8 వెల : 5 శుక్రవారం 19 డిసెంబర్ 2025







జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో

## వీబీ జీ రామ్ జీ' బిల్లుకు లోక్‌సభ ఆమోదం



2లో..

లోక్‌సభలో ప్రతులు చించి నిరసన తెలిపిన విపక్షం

వెల్‌లోకి దూసుకెళ్లి పప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన

మహాత్ముడి పేరు మార్పు దుర్మార్గమని విమర్శలు

గాంధీ ఆశయాలను ముందుకు

తీసుకు వెళుతున్నమన్న శివరాజ్‌సింగ్



## నదీ జలాలలపై బిఆర్ఎస్ ద్రోహం

దమ్ముంటే కెసిఆర్ చర్చకు రావాలి

అసెంబ్లీలో ఎప్పుడైనా చర్చిస్తాం

మీడియా ముందుకు వచ్చినా వివరిస్తాం

కెసిఆర్‌కు సిఎం రేవంత్ రెడ్డి సవాల్

12,702 పంచాయతీలకు గాను 7,527 పంచాయతీల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచిందన్నారు. 808 కాంగ్రెస్ రెబల్స్ నెగ్గారని వివరించారు. 66 శాతం ఫలితాలను కాంగ్రెస్ సాధించిందని తెలిపారు. 3,511 కాంగ్రెస్ , 710 బీజేపీ మొత్తంగా 33 శాతం గెలిచాయని పేర్కొన్నారు. 94 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఎన్నికలు జరిగాయని..

-2లో


పంచాయితీ ఫలితాలు మా పాలనకు గీటురాయి రెండేళ్ల మా పాలన పట్ల ప్రజల్లో సానుకూలత కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో సైతం ఆదరించారు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఇవే ఫలితాలు రిపీట్ అవుతాయి బిఆర్ఎస్, బిజెపి కూటమికి 3-శాతం కూడా సీట్లు దక్కలేదు ఇప్పటికైనా బిఆర్ఎస్ బుద్ధిగా మసలుకోవాలి మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి

ఎంపీటీసీ, జేడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలపై త్వరలో నిర్ణయం అందరితో చర్చించి ఓ నిర్ణయానికి వస్తాం ఎన్నికలు సజావుగా నిర్వహించిన అధికారులకు కృతజ్ఞతలు మీడియా సమావేశంలో సిఎం రేవంత్ వెల్లడి



-2లో

## శాంతిభద్రతల విషయంలో రాజీలేదు



పోలీసింగ్ అంటే భయం ఉండాల్సిందే

క్రైమ్ రేట్ ఎక్కువగా ఉన్న జిల్లాలను సమీక్షించాలి

రెండోరోజు కలెక్టర్ల సదస్సులోశాంతిభద్రతలపై చంద్రబాబు

22ఎ భూ వివాదాల పరిష్కారానికి ప్రాధాన్యత

కావాలనే కొందరు భూవివాదాలు సృష్టించే యత్నం

విశాఖ, అనకాపల్లి తదితర జిల్లాల్లో భూ కబ్జాలపై చర్యలు

భూ వ్యవహారాల్లో రాజకీయ నేతల జోక్యం సహించం

కలెక్టర్ల సదస్సుల్లో సిఎం చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు



-2లో

## రెండుసార్లు రైతుభరోసాకు ఎగనామం

సిఎం రేవంత్ రెడ్డి నిర్వాకం

మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శలు



-2లో

## ప్రధాని మోడీకి మరో గౌరవం

ఆర్డర్ ఆఫ్ ఒమన్' పురస్కారం ప్రదానం

## రూ.15వేల కోట్ల విలువైన భూమి తెలంగాణ ప్రభుత్వానిదే



దిల్లీ: తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. రూ.15వేల కోట్ల విలువ చేసే భూములకు సంబంధించి సర్వోన్నత న్యాయస్థానం కీలక తీర్పు ఇచ్చింది. హైదరాబాద్ వనస్థలిపురం సమీపంలోని సాహెబ్‌నగర్ వద్ద ఉన్న 102 ఎకరాల భూమి తెలంగాణ అటవీశాఖదేనని తేల్చింది. దాదాపు 20 ఏళ్లుగా ఈ భూ వివాదం కొనసాగుతోంది. ఈ భూమిపై యాజమాన్య హక్కులు కోరుతూ నిజాం, సాలార్ జంగ్, మీరాలం వారసులమంటూ పలువురు న్యాయస్థానంలో పిటిషన్లు దాఖలు చేశారు. గతంలో పిటిషన్లు వేసిన 260 మందికి అనుకూలంగా హైకోర్టు తీర్పు ఇచ్చింది. హైకోర్టు తీర్పుపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో అప్పీలు చేసింది. సుదీర్ఘ విచారణ అనంతరం జస్టిస్ పంకజ్ మిత్తల్, జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టిల ధర్మాసనం.. ఇది పూర్తిగా అటవీ భూమి అని రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తి హక్కులు కల్పిస్తూ తీర్పు ఇచ్చింది. తీర్పు వెలువడిన 8 వారాల్లో రిజర్వ్ ఫారెస్ట్‌గా నోటిఫై చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని సుప్రీంకోర్టు ఆదేశించింది. నోటిఫికేషన్ ప్రతిని సుప్రీంకోర్టు రిజిస్ట్రీకి పంపాలని ధర్మాసనం ఆదేశించింది.

గాంధీభవన్ వద్ద భారీగా పోలీసుల మోహరింపు..

## ఉద్రిక్తత



హైదరాబాద్: నగరంలోని గాంధీభవన్ వద్ద భారీగా పోలీసులను మోహరించారు. నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌ను ఈడీ కేసులతో వేధిస్తున్నారని పార్టీ శ్రేణులు ఆరోపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఏఐసీసీ పిలుపు మేరకు టీపీసీసీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు నిరసన ర్యాలీకి సిద్ధమయ్యారు. భాజపా కార్యాలయం వరకు వెళ్లేందుకు పెద్దఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు తరలిరావడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఈ నిరసనకు అనుమతి లేదని చెప్పారు. దీంతో అక్కడ ఉద్రిక్తత నెలకొంది. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌తో పాటు ముఖ్యనేతలు గాంధీభవన్‌కు చేరుకున్నారు. నిరసనకు పోలీసుల నిరాకరించడంతో నేతలు అక్కడే బైఠాయించారు. భాజపాకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## తెలంగాణ గ్రూప్-3 ఫలితాలు విడుదల



హైదరాబాద్: తెలంగాణ గ్రూప్-3 అభ్యర్థుల ఫలితాలు గురువారం విడుదల య్యాయి. సెలక్షన్ లిస్ట్‌ను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ విడుదల చేసింది. గ్రూప్-3కి 1,370 మంది అభ్యర్థులు ఎంపికయ్యారు. గతేడాది నవంబర్ 17, 18 తేదీల్లో జరిగిన గ్రూప్-3 పరీక్ష జరిగిన విషయం తెలిసిందే. జూనియర్ అసిస్టెంట్, ఎల్‌డి స్టెనో, టైపిస్ట్, జూనియర్ స్టెనోగ్రాఫర్ తదితర పోస్టులను భర్తీ చేసేందుకు నిర్వహించిన పరీక్షకు సుమారు 2.5 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు.గ్రూప్ 3 పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల హాల్ టికెట్ నంబర్లు అధికారిక వెబ్‌సైట్ లో అందుబాటులో ఉంచింది. కోర్టులో ఉన్న పెండింగ్ కేసుల తుది తీర్పుకు లోబడి ఈ ఫలితాల ఎంపిక ఉంటుందని టీజీపీఎస్సీ స్పష్టం చేసింది.



## రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపించేలా దిశానిర్దేశం

రెండ్రోజులు కలెక్టర్ల సదస్సులో సిఎం సూచనలు

సమావేశ వివరాలను వెల్లడించిన మంత్రి పార్థసారథి

-2లో

కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో నేరాల 5.5 శాతం తగ్గాయని సీఎం తెలిపారని, 16 జిల్లాల్లో నేరాలు బాగా తగ్గాయని డీజీపీ నివేదించినట్లు వెల్లడించారు.

విద్యాసంస్థల్లో అమలుచేసే ముస్తాబు కార్యక్రమాన్ని అన్ని జిల్లాల్లో అమలుచేయాలని సీఎం ఆదేశించారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ పిల్లల భవిష్యత్తు కోసం ప్రత్యేకంగా కోచింగ్ ఇవ్వాలని సీఎం ఆదేశించినట్లు చెప్పారు. పీజీఆర్ఎస్‌లో లక్షల సంఖ్యలో సమస్యలు ప్రభుత్వం దృష్టికి తెచ్చారన్న మంత్రి... ఆర్థికేతర సమస్యలన్నింటినీ వీలైనంత త్వరగా పరిష్కరించాలని సీఎం ఆదేశించినట్లు తెలిపారు. నిర్దిష్ట కాల పరిమితిలో రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలని సీఎం గట్టిగా ఆదేశించారని తెలిపారు.

## రాష్ట్రంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ

దేశంలో అతిపెద్ద స్కాం అన్న జగన్

కోటి సంతకాల సేకరణ దస్త్రాలు గవర్నర్‌కు అందచేత

ఈ పోరాటం ఇంతటితో అగదని స్పష్టీకరణ

కోర్టులో కేసు వేస్తామని జగన్ హెచ్చరిక



విజయవాడ: రాష్ట్రంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ దేశంలో అతిపెద్ద స్కాం అని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సేకరించిన కోటి సంతకాల సేకరణ ప్రతులను గురువారం విజయవాడలోని లోక్‌భవన్‌లో గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు అందించారు. అనంతరం లోక్‌భవన్ వద్ద వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడారు. 'మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణతో చంద్రబాబు చేస్తున్న అన్యాయాన్ని గవర్నర్ దృష్టికి తీసుకెళ్లడమే కాకుండా రాష్ట్ర ప్రజల ఆకాంక్షను కూడా ఆయనకు తెలియజేశాం. ఈరోజు ఒక చారిత్రక ఘట్టం. ఏకంగా 1,04,11,136 సంతకాలు. దేశ చరిత్రలో కూడా ఇలాంటి ఉద్యమం జరిగి ఉండదేమో?. గత అక్టోబరు 7న ప్రజా ఉద్యమ కార్యాచరణ ప్రకటించాం. ఆ తర్వాత అక్టోబరు 10 నుంచి ఈనెల 10 వరకు ప్రతి గ్రామం, పట్టణం, ప్రతి వార్డులో రచ్చబండ కార్యక్రమం ద్వారా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వల్ల కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ.. వారిని ఉద్యమంలోకి తీసుకువచ్చాం. వాళ్ల సంతకాలు తీసుకున్నాం అని అన్నారు. నవంబర్ 12న ఒకసారి, మళ్లీ ఈనెల 10న మరోసారి అన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో భారీ ర్యాలీలు నిర్వహించాం. డిసెంబరు 10న ర్యాలీల తర్వాత కోటి సంతకాల పత్రాలను జిల్లా కేంద్రాలకు తరలించాం. అక్కడ డిసెంబరు 15న ర్యాలీలు నిర్వహించి, వాటిని ప్రజలకు చూపాం. ఆ తర్వాత వాటన్నింటినీ పార్టీ కేంద్ర కార్యాలయానికి తరలించి, గురువారం గవర్నర్‌కి చూపించాం. ఆ విధంగా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై ప్రజల నిరసన, వారి మనోభావాలను వివరించామని అన్నారు. ఈరోజు మీ అందరి ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని గట్టిగా ప్రశ్నిస్తున్నాను. మనం తీసుకునే నిర్ణయాలు భవిష్యత్ తరాలకు ఎలాంటి ప్రభావం పడుతుందన్నది ఆలోచన చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం స్కూల్స్ ఎందుకు నడుపుతుంది? దేశంలో అన్ని చోట్ల స్కూళ్లు, ఆస్పత్రులు, ఆర్టీసీ బస్సులను ప్రభుత్వమే ఎందుకు నడుపుతుందో ఆలోచించారా? రాష్ట్ర ప్రభుత్వమే వీటిని నడపకపోతే పేద, మధ్య తరగతి వారు ప్రైవేటును ఆశ్రయించలేక నష్టపోతారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వాలు వాటిని ఒక బాధ్యతగా భావించి నిర్వహిస్తాయి.

# నదీ జలాలలపై బిఆర్ఎస్ ద్రోహం

హైదరాబాద్ నదీజలాల విషయంలో ద్రోహం చేసిందెవరో మీడియా ముందకు వస్తే నిజాలు వెల్లడిస్తానని సిఎం రేవంత్ సవాల్ చేశారు. ఈ మేరకు బీఆర్ఎస్ అధినేత, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కి సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. నదీ జలాల విషయంలో మాట్లాడేందుకు కేసీఆర్ మీడియా ముందుకు రానున్నారని వార్తలు వస్తున్న నేపథ్యంలో.. సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. నదీ జలాలు, ప్రాజెక్టులపై చర్చిద్దాం రండి అంటూ కేసీఆర్‌కు ముఖ్యమంత్రి ఛాలెంజ్ విసిరారు. కేసీఆర్ ఎప్పుడు కోరితే అప్పుడు అసెంబ్లీ సమావేశాలు పెడతానని అన్నారు. బురదజల్లి పారిపోవడం కాదు.. నీటి వాటాల్లో ఎవరి హయాంలో అన్యాయం జరిగిందో చర్చిద్దాం రావాలంటూ కేసీఆర్‌కు సవాల్ విసిరారు. కృష్ణా జలాలపై ప్రతిపక్ష నేతగా లేఖ రాయండి. కృష్ణా జలాల్లో ఎవరు అన్యాయం చేశారో చర్చకు సిద్ధం. గోదావరి, కృష్ణా జలాలపై సభలో చర్చకు సిద్ధంగా ఉన్నాం. ఉమ్మడి రాష్ట్రంలో కంటే బీఆర్ఎస్ హయాంలోనే ఎక్కువ ద్రోహం చేశారు. మీరు చేసిన ద్రోహాన్ని ఆధారాలతో సహా నిరూపిస్తాం అని రేవంత్ అన్నారు. తెలంగాణలో పంచాయతీ ఎన్నిక పోరు ముగిసింది. ఈ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ హవా చాటింది. పెద్ద సంఖ్యలో సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా గురువారం నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీడియా ముందుకు వచ్చారు. కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లకు శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు.. రాష్ట్రంలో చోటు చేసుకుంటున్న రాజకీయ పరిణామాలపైనా కీలక కామెంట్స్ చేశారు. కేటీఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత జరిగిన ఏ ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ పార్టీ గెలవలేదని సీఎం రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. కేటీఆర్‌ను తప్పించాలని హరీష్ రావు వర్గం సోషల్ మీడియాలో ప్రచారం మొదలు పెట్టిందని.. అందుకే ఆ విషయం చర్చకు రాకుండా కేటీఆర్ జిల్లాల పర్యటనలు మొదలు పెట్టారని అన్నారు. ఇదిలాఉంటే.. ఫార్ములా ఈ రేస్ కేసుపైనా సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కేసుపై దర్యాప్తు జరుగుతోందన్నారు. అరవింద్ కుమార్‌కు సంబంధించి అనుమతి రావాల్సి ఉందన్నారు. డీవోపీటీ నుంచి అనుమతి రాగానే చర్యలు తీసుకుంటామని సీఎం తెలిపారు. మెస్సీ ఈవెంట్ పూర్తిగా ప్రైవేట్ కార్యక్రమం అని సీఎం మరోమారు స్పష్టం చేశారు. మెస్సీ ఈవెంట్‌కు తాను గెస్ట్ మాత్రమేనని చెప్పారు. సింగరేణి యాజమాన్యం అడ్వర్‌టైజ్‌మెంట్ ఇచ్చిందన్నారు. ఫుట్‌బాల్ ఆడించాలనే తన మనవడిని తీసుకెళ్లినట్లు సీఎం వివరించారు. తాము పబ్బులు, గబ్బుల చుట్టూ తిప్పలేదన్నారు.



**పంచాయితీ ఫలితాలు మా పాలనకు గీటురాయి**

హైదరాబాద్ మూడు దశల్లో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అద్భుతమైన ఫలితాలను సాధించిందని.. 2029 అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇవే ఫలితాలు పునరావృత మవుతాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మా రెండేళ్ల పాలనకు ప్రజలు ఇచ్చిన తీర్పు ఈ ఫలితాలని ఆయన అభివర్ణించారు. కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆశీర్వదించారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. పార్టీ విజయం కోసం కష్టపడిన కాంగ్రెస్ కార్యకర్తలందరి కీ ధన్యవాదాలు తెలిపారు. జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, ఉత్తమ్ కుమార్ రెడ్డిచ దామోదర్ రాజనర్సింహలతో కలిసి సీఎం మాట్లాడారు. మూడు విడతల్లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అద్భుత ఫలితాలు సాధించిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించిన ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ గెలుపునకు కష్టపడిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు శుభాకాంక్షలు చెప్పారు. ఈ పంచాయతీ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించిన అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. 12,702 పంచాయతీలకు గాను 7,527 పంచాయతీల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచిందన్నారు. 808 కాంగ్రెస్ రెబల్స్ నెగ్గారని వివరించారు. 66 శాతం ఫలితాలను కాంగ్రెస్ సాధించిందని తెలిపారు. 3,511 కాంగ్రెస్ , 710 బీజేపీ మొత్తంగా 33 శాతం గెలిచాయని పేర్కొన్నారు. 94 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఎన్నికలు జరిగాయని.. 87 నియోజక వర్గాల పరిధిలో కాంగ్రెస్ మెజారిటీ సాధించిందని స్పష్టం చేశారు. పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయన్నారు. తమ ప్రభుత్వంపై ప్రజలు సంపూర్ణ విశ్వాసం కనబరిచారని ధీమా వ్యక్తం చేశారు. స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ కూటమిగా పోటీ చేశాయని ఆరోపించారు. ÷ఖఆర్ఎస్, బీజేపీ కూటమికి 33శాతం విజయాలు మాత్రమే దక్కాయన్నారు. బీఆర్ఎస్‌కు 3,511 సర్పంచ్ స్థానాలు, బీజేపీ 710 చోట్ల గెలిచాయని చెప్పారు. బీఆర్ఎస్, బీజేపీ కూటమికి 4,221 స్థానాలు మాత్రమే దక్కాయని సీఎం రేవంత్ తెలిపారు. ఇటీవల ప్రజాపాలన రెండేళ్ల సంబురాలు నిర్వహించుకున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

రాష్ట్రంలోని 12వేలకు పైగా గ్రామపంచాయతీల్లో ఎన్నికలు ప్రశాంతంగా, ప్రజాస్వామ్య బద్దంగా జరిగాయి.

ఎన్నికలు సజావుగా నిర్వహించిన అధికారులకు అభినందనలు తెలిపారు. దాదాపు 146

గ్రామ పంచాయతీలు (ఒక శాతం) సీపీఐ, సీపీఎం, ఇతరులు గెల్చుకున్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లయిన తర్వాత జరిగిన ఎన్నికల్లోనూ ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరించారు. పంచాయతీ ఎన్నికల ఫలితాలు మా రెండేళ్ల పాలనపై తీర్పుగా భావిస్తున్నాం అని సిఎం అన్నారు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలనే పెద్దల సూచనను పాటిస్తాం. కానీ, ప్రతిపక్షంలో ఉన్న వారికి ఇంకా అహంకారం తగ్గలేదు. ఇప్పటికైనా ప్రజా తీర్పును గౌరవించి.. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు సహకరించాలని రేవంత్

రెడ్డి అన్నారు. పేదలకు మేం అందిస్తున్న సంక్షేమ పథకాలే మా విజయానికి కారణం. ఈ ఫలితాలను చూసి భారత రాష్ట్ర సమితి నేతలు అద్భుతం అంటున్నారు. సంతోషం.. మీరు కోరుకున్నట్టే ఈ అద్భుతం 2029లో కూడా జరుగుతుంది. 2/3 మెజార్టీతో 2029లో కాంగ్రెస్ తిరిగి అధికారంలోకి వస్తుంది. 1/3తో భారత రాష్ట్ర సమితి ఉంటే.. 2/3 మెజార్టీతో కాంగ్రెస్ ఉంటుంది. ఈ తీర్పు 2029లో కూడా పునరావృతం కాబోతోందని సీఎం అన్నారు.

# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో

న్యూఢిల్లీ: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో 'వీబీ జీ రామ్ జీ' పేరుతో తీసుకువచ్చిన బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. ప్రతిపక్ష ఎంపీల ఆందోళనలు, నిరసనల మధ్య ఈ బిల్లును ఆమోదించారు. అయితే, బిల్లును స్టాండింగ్ కమిటీకి పంపించాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్ష సభ్యులు వెల్‌లోకి దూసుకొచ్చి నిరసన వ్యక్తం చేశారు. విపక్ష సభ్యుల నిరసనలపై స్పందించిన స్పీకర్.. ఓం బిర్లా బిల్లుపై సుదీర్ఘంగా చర్చించారని చెప్పారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం' ఎంజీనరేగాను రద్దు చేసి దాని స్థానంలో కొత్త చట్టం తీసుకొచ్చేందుకు ఉద్దేశించిన 'వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్-గ్రామీణ్' (వీబీ జీ రామ్ జీ) బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. ఈ బిల్లుపై చర్చ సందర్భంగా విపక్షాలు పెద్దఎత్తున నిరసన వ్యక్తంచేశాయి. వారి ఆందోళన నడుమ స్పీకర్ ఓటింగ్ నిర్వహించగా.. బిల్లు కు ఆమోదం లభించింది. ఈ సమయంలో విపక్ష ఎంపీలు వెల్‌లోకి వచ్చి నిరసన చేపట్టాయి. కొందరు ప్రతిపక్ష నేతలు 'వీబీ జీ రామ్ జీ' బిల్లు ప్రతులను చించి విసిరేశారు. ఈ గందరగోళం నేపథ్యంలో లోక్‌సభ శుక్రవారానికి వాయిదా పడింది.అంతకుముందు బిల్లు తీరుపట్ల మరింత ఆగ్రహానికి గురైన విపక్ష సభ్యులు.. బిల్లు ప్రతులను చించి పడేశారు. వీరి ఆందోళనల మధ్యే బిల్లు ఆమోదం పొందినట్లు స్పీకర్ ప్రకటించారు. ఇక లోక్‌సభలో బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో.. ఈ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టనున్నారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా, డీఎంకే నాయకులు టీఆర్ బాలు, సమాజ్‌వాదీ పార్టీ నాయకులు ధర్మేంద్ర యాదవ్ సహా పలువురు విపక్ష పార్టీల సభ్యులు.. జీ రామ్‌జీ బిల్లును తీవ్రంగా వ్యతిరేకించారు. బిల్లుకు వ్యతిరేకంగా సభలో ఆందోళన చేపట్టారు. ఈ పథకానికి మహాత్మాగాంధీ పేరును తొలగించడం అంటే జాతిపితను అవమానించడమేనని, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ బిల్లుతో రాష్ట్రాలపై మరింత భారం పడుతుందని ఆరోపించారు. మరోవైపు జీ రామ్‌జీ బిల్లును కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సమర్థించారు. బిల్లుపై లోక్‌సభలో మాట్లాడిన శివరాజ్ సింగ్.. కాంగ్రెస్ ప్రభుత్వం అనేక పథకాలకు నెహ్రూ పేరును పెట్టిందని గుర్తుచేశారు. ఇప్పుడు ఎన్డీయే ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తోందని విమర్శించారు. ప్రభుత్వానికి పేర్లు మార్చాలనే దురుద్దేశం ఉందంటూ ప్రియాంక గాంధీ చేసిన వ్యాఖ్యలను సైతం ఆయన ఖండించారు. పేర్లు మార్చాలనే ఉద్దేశం కేవలం ప్రతిపక్ష పార్టీలకు మాత్రమే ఉందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని తమ ప్రభుత్వం కేవలం పనిపై మాత్రమే దృష్టి పెడుతోందని చెప్పుకొచ్చారు. అందరితో చర్చించిన తర్వాతే కొత్త చట్టాన్ని తీసుకువచ్చామని కేంద్రమంత్రి ఉద్ఘాటించారు. కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కామెంట్స్‌పై ప్రతిపక్ష సభ్యులు మరింత ఆగ్రహం వ్యక్తం చేశారు. పలువురు ఎంపీలు సభ వెల్‌లోకి ప్రవేశించి.. బిల్లుకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. బిల్లు ప్రతులను చించేశారు. ఈ సందర్భంగా స్పీకర్ ఓం ప్రకాశ్ బిర్లా మాట్లాడుతూ.. 'కాగితాలను చించివేయడానికి ప్రజలు మిమ్మల్ని ఇక్కడికి పంపలేదు. దేశం మిమ్మల్ని చూస్తోంది.' అని విపక్ష సభ్యులను హెచ్చరించారు. అంతకుముందు బిల్లుపై

చర్చ సందర్భంగా విపక్షాల ఆరోపణలకు కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ బదులిచ్చారు. మహాత్మాగాంధీ సిద్ధాంతాలకు అనుగుణంగానే మోదీ ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోందన్నారు. బాపూ సిద్ధాంతాలను కాంగ్రెస్ సర్కారు చంపేసింది. కానీ, ఎన్డీయే ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పనిచేస్తోంది. పీఎం ఆవాస్ యోజన, ఉజ్వల యోజన, స్వచ్ఛభారత్ మిషన్, ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలతో గాంధీజీ కలలను మేం సాకారం చేస్తున్నాం అని తెలిపారు. ఈ సందర్భంగా గత కాంగ్రెస్ పాలనపై ఆయన విరుచుకుపడ్డారు. తొలుత ఉపాధి హామీ పథకానికిఎన్ఆర్‌జిఎ అనే పేరు ఉండేది. ఆ తర్వాత 2009లో లోక్‌సభ ఎన్నికల సమయంలో ఓటర్లను ఆకర్షించేందుకు నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకానికి మహాత్మాగాంధీ పేరు చేర్చింది. అంతేకాదు.. వారి హయాంలో ఈ పథకం అమలులో అనేక లోటుపాట్లు చోటుచేసుకున్నాయి. కూలీలపై ఎక్కువ ఖర్చు చేసి.. మెటీరియల్ కొనుగోలుకు తక్కువ వెచ్చించారని చౌహాన్ మండిపడ్డారు. పేరు మార్పుపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ విమర్శలను ప్రస్తావిస్తూ.. గతంలోనే అనేక పథకాలకు కాంగ్రెస్ గాంధీ-నెహ్రూ పేర్లు పెట్టిన విషయాన్ని గుర్తుచేశారు. పల్లె ప్రాంత నిరుపేదలకు ఉపాధి కల్పించడం ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడం, గ్రామీణ ప్రాంతాల్లో సుస్థిర ఆస్తుల కల్పన, వనరుల ఉత్పాదకత, అభివృద్ధి లక్ష్యాలుగా దాదాపు రెండు దశాబ్దాల కిందట 'ఎన్ఆర్ఈజీఏ' చట్టాన్ని 2005లో అప్పటి యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చింది. తర్వాత 2009లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంగా పేరు మార్చారు.

అనంతరం సభను వాయిదా వేశారు. ం

# జిల్లా పరిషత్ ఎన్నికలకు సిద్ధం కండి

యాదాద్రి భువనగరి: జిల్లా పరిషత్ ఎన్నికలకు సిద్ధం కావాలని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీకి పూర్వ వైభవం ప్రారంభమైందని, భవిష్యత్తులో సాధించబోయే అఖండ విజయాలకు యాదాద్రి భువనగిరి జిల్లా గడ్డ పునాది వేసిందని కేటీఆర్ స్పష్టం చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ కార్యకర్తల్లో నూతనోత్సాహాన్ని నింపారు. తులం బంగారం ఇస్తామని, పింఛన్లు పెంచుతామని లంగ మాటలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, ఇప్పుడు రైతుబంధు రాక రైతులు అల్లాడుతున్నారని పేర్కొన్నారు. తినే ప్లేటులో మన్ను పోసుకున్నామని, పాలిచ్చే బర్రెను వదిలి తన్నే దున్నపోతును తెచ్చుకున్నామని ప్రజలు బాధపడుతున్నారని వ్యాఖ్యానించారు. వచ్చే జిల్లా పరిషత్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలని, భువనగిరి కోటపై గులాబీ జెండా ఎగరాలని పిలుపునిచ్చారు. పెద్దలు చెప్పినట్లు ఎక్కడైతే అధికారం పోగొట్టుకున్నామో, అక్కడే వెతుక్కోవాలని, ఈరోజు సర్పంచ్ ఎన్నికల ఫలితాలు ఆ ఉత్సాహాన్ని ఇస్తున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. రెండేళ్ల కిందట అసెంబ్లీ ఎన్నికల్లో కొద్దిపాటి ఓట్ల తేడాతో నిరాశ ఎదురైనా, నేడు భువనగిరిలో 56 మంది, ఆలేరులో 74 మంది, మునుగోడులో 15 మంది, తుంగతుర్తిలో 9 మంది, నకిరేకల్‌లో 7 మంది.. ఇలా జిల్లావ్యాప్తంగా మొత్తం 161 మంది సర్పంచులను గెలిపించుకోవడం సామాన్య విషయం కాదని ఆయన కొనియాడారు. ఈ విజయం రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శ్రేణులకు వెయ్యి ఏనుగుల బలాన్ని ఇచ్చిందని, లక్ష్మీ నరసింహస్వామి ఆశీస్సులతో గులాబీ జెండా మళ్లీ రెపరెపలాడుతుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజకీయం అత్యంత గలీజుగా మారిందని కేటీఆర్ మండిపడ్డారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో బీఆర్ఎస్ కార్యకర్తలపై జరుగుతున్న దాడులను ఆయన తీవ్రంగా ఖండించారు. నూతన్‌కల్ మండలంలో మల్లయ్య యాదవ్‌ను కిరాతకంగా చంపడం, నల్గొండలో అభ్యర్థిపై దాడి చేసి అమానవీయంగా మూత్రం తాగించి అవమానించడం వంటి ఘటనలు కాంగ్రెస్ నాయకుల వికృత మనస్తత్వానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. పదేళ్ల పాలనలో కేసీఆర్ ఎప్పుడూ ఇలాంటి చిల్లర రాజకీయాలకు తావివ్వలేదని గుర్తు చేశారు. అధికారులు కూడా అధికార పక్షానికి కొమ్ముకాస్తూ, గెలిచిన బీఆర్ఎస్ అభ్యర్థులను దొంగతనంగా ఓడించే ప్రయత్నం చేస్తున్నారని, 150కిపైగా గ్రామాల్లో జరుగుతున్న ఈ అన్యాయంపై కోర్టుల ద్వారా న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు. పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలపై కేటీఆర్ నిప్పులు చెరిగారు. అభివృద్ధి కోసమే కాంగ్రెస్‌లోకి వెళ్లామని సిగ్గు లేకుండా మైకుల్లో చెబుతున్న కడియం శ్రీహరి వంటి నాయకులు, అసెంబ్లీలో ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకోలేని హీనస్థితిలో ఉన్నారని ఎద్దేవా చేశారు. 70 ఏళ్ల వయసులో సంపాదించుకున్న గౌరవాన్ని రేవంత్ రెడ్డి సంకలో చేరి నాశనం చేసుకున్నారని, గబ్బిలాలు సూరు పట్టుకుని వేలాడినట్లు వీరి పరిస్థితి తయారైందని ఘాటుగా విమర్శించారు. స్పీకర్ కూడా ముఖ్యమంత్రి చెప్పినట్లు ఆడుతూ, ఫిరాయింపులు కనపడనట్లు నటిస్తున్నారని దుయ్యబట్టారు. రేవంత్ రెడ్డి మూడు ఫీట్లు ఉన్నా ముప్పై ఫీట్ల డైలాగులు కొడతారని, కానీ క్షేత్రస్థాయిలో ప్రజలు మోసపోయామని గ్రహిస్తున్నారని కేటీఆర్ అన్నారు. సర్పంచులు, ఎంపీటీసీలు సమన్వయంతో పనిచేయాలని, పార్టీ బీ-ఫామ్ మీద జరిగే ఈ ఎన్నికల్లో కారు గుర్తుకు తిరుగులేని విజయం అందించాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్లు, పింఛన్లు ఎవరి అత్త సొమ్ము కాదని, అవి రాజ్యాంగబద్ధంగా ప్రజలకు అందాల్సిన హక్కులని, ఏ ఎమ్మెల్యే వాటిని ఆపలేదని భరోసా ఇచ్చారు.



గత పదేళ్లలో కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ, ముఖ్యంగా ఉమ్మడి నల్గొండ జిల్లా సాధించిన అభివృద్ధిని కేటీఆర్ వివరించారు.

# శాంతిభద్రతల విషయంలో రాజీలేదు

అమరావతి: 22ఎ భూముల వివాదాల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. వచ్చే కలెక్టర్ల భేటీలో 22ఎ భూముల వివాదాల పరిష్కారంపై తొలి ఎజెండాగా చేపడతామని ఆయన తెలిపారు. ఇదే సమయంలో రెవెన్యూ శాఖపై సీఎం చంద్రబాబు సీరియస్ అయ్యారు. కొందరు ప్రొఫెషనల్స్ కావాలనే భూవివాదాలు సృష్టించే యత్నం చేస్తున్నారని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి వారిపై అవసరమైతే పీడీ యాక్ట్ పెట్టి కఠినంగా వ్యవహరించండని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. అలానే రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు నేరుగా ఓనర్లకు చేర్చేలా చర్యలు తీసుకోవాలని చంద్రబాబు ఆదేశించారు. ఈ క్రమంలో రెవెన్యూ శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీరియస్ అయ్యారు. గురువారం కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో భూ వివాదాలు, 22ఎ భూములపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. హౌసింగ్‌లో పొజిషన్ సర్టిఫికెట్లు త్వరితగతిన క్లియర్ చేయాలని అధికారులకు తెలిపారు. 20-30 ఏళ్లుగా నివసిస్తున్న ఇళ్లకు పొజిషన్ సర్టిఫికేషన్ జారీ చేయాలని సీఎం తెలిపారు. విశాఖ, అనకాపల్లి సహా ఐదారు జిల్లాల్లో భూ కబ్జాలు నియంత్రించండని, భూకబ్జా ఫిర్యాదులపై తక్షణం కలెక్టర్లు, ఎస్పీలు చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు తెలిపారు. నిందితుల్ని ఎట్టి పరిస్థితుల్లో వదిలిపెట్టకుండా చర్యలు తీసుకోండని ఎస్పీలకు చంద్రబాబు ఆదేశించారు. అలానే విశాఖలో భూ వివాదాల్లో నేతల జోక్యంపై డిప్యూటీ సీఎం పవన్ ప్రస్తావించారు. భూ వివాదాల్లో కొందరు రాజకీయ నేతల జోక్యం ఉంటోందని, ఆ అంశంలో తనకు ఫిర్యాదులు అందాయని సీఎం దృష్టికి పవన్ కల్యాణ్ తెచ్చారు. డిప్యూటీ సీఎం తెలిపిన అంశంపై సీఎం చంద్రబాబు స్పందిస్తూ.. భూ వివాదాల్లో రాజకీయ నేతల జోక్యాన్ని సహించొద్దని కలెక్టర్లు, ఎస్పీలను ఆదేశించారు. భూవివాదాల్లో రాజకీయ నేతలు జోక్యం చేసుకున్నారనే ఫిర్యాదులు రాకూడదని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

**రెండోరోజు కలెక్టర్ల సదస్సులోశాంతిభద్రతలపై చంద్రబాబు**

అమరావతి: రాష్ట్రంలో శాంతిభద్రతలే ప్రభుత్వానికి ముఖ్యమని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఇందుకోసం అధికారులు కఠినంగా ఉండాల్సిందేనని అన్నారు. పోలీసింగ్ అంటే భయం ఉండాలని స్పష్టం చేశారు. గురువారం జిల్లా కలెక్టర్ల సదస్సులో రెండోరోజు శాంతిభద్రతలపై జిల్లా ఎస్పీలు, కలెక్టర్లకు ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. కొన్ని జిల్లాల్లో క్రైమ్ రేటు ఎక్కువగా ఉందని.. మరికొన్ని చోట్ల తక్కువగా ఉందన్నారు. కడప, అల్లూరి, ఏలూరు జిల్లాల్లో ప్రాపర్టీ సంబంధిత కేసులు ఎక్కువగా ఉండటానికి కారణం

ఏమిటో విశ్లేషించాలని ఉన్నతాధికారులకు ఆయన సూచించారు. రాష్ట్రంలో 5.5 శాతం మేర నేరాల రేటు తగ్గిందని.. కానీ జిల్లాల మధ్య వ్యత్యాసం చాలా ఎక్కువగా ఉందని పేర్కొన్నారు. అన్నమయ్య, కోనసీమ, నెల్లూరు, గుంటూరు, తిరుపతి జిల్లాల్లో ఎందుకు నేరాలు అధికమయ్యాయో విశ్లేషించాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో గతంతో పోలిస్తే 5.5 శాతం మేర నేరాల రేటు తగ్గిందని వెల్లడించిన డీజీపీ హరీష్ కుమార్ గుప్తా తెలిపారు. అలాగే మహిళలపై నేరాలు గణనీయంగా తగ్గాయన్నారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో శాంతి భద్రతలపై డీజీపీ హరీష్ కుమార్ గుప్తా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. 16 జిల్లాల్లో నేరాలు బాగా తగ్గాయని.. మిగతా జిల్లాల్లో వేర్వేరు కారణాల వల్ల క్రైమ్ ట్రెండ్ పెరుగుతోందని వివరించారు.అన్నమయ్య లాంటి జిల్లాలో మైగ్రేషన్ లేబర్ కారణంగా నేరాలు జరుగుతున్నాయని ఆయన సోదాహరణగా వివరించారు. కిడ్నాపింగ్ లాంటి కేసులు తగ్గుముఖం పట్టాయని పేర్కొన్నారు. 56 శాతం మేర డిటెక్షన్ రేట్, 55 శాతం మేర రికవరీ రేటు ఉందన్నారు. ఎన్టీఆర్, పశ్చిమగోదావరి జిల్లాల సహా ఐదు జిల్లాల్లో సీసీటీవీల అనుసంధానంతో నేరాలు క్రమంగా తగ్గుముఖం పట్టాయని చెప్పారు. డీహెచ్ఎంఎస్.. ఆధునిక సాంకేతికత ద్వారా సీసీ కెమెరాల హెల్త్‌ను నమోదు చేస్తున్నామన్న ఈ సమావేశంలో విజయవాడ నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర బాబు వివరించారు. నగరంలో నిఘా కోసం 10 వేల సీసీ కెమెరాల డ్యాష్ బోర్డును కమ్యూనిటీ సహకారంతో రూపొందించామన్నారు. ఫేస్ రికగ్నిషన్ కెమెరాల ద్వారా నిందితుల్ని పట్టుకునే ప్రయత్నం చేస్తున్నామని సీపీ రాజశేఖర్ బాబు వెల్లడించారు.

# రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపించేలా దిశానిర్దేశం

అమరావతి: రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించడమే లక్ష్యంగా సిఎం చంద్రబాబు పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారని, కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారని సమాచారశాఖ మంత్రి మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడించారు. ప్రజల్లోకి ప్రభుత్వ నిర్ణయాలను తీసుకుని వెళ్లడమే లక్ష్యంగా కలెక్టర్ల సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసకున్నట్టు పార్థసారథి తెలిపారు. రాష్ట్ర భవిష్యత్తుకు దిక్సూచిగా రెండు రోజుల కలెక్టర్ల సమావేశం జరిగిందని మంత్రి వెల్లడించారు. కలెక్టర్ల మధ్య అభివృద్ధి, సంక్షేమంలో పోటీ తత్వాన్ని పెంపొందించేలా సమావేశాల్లో చర్చలు

జరిగాయన్నారు. ప్రజలకు వేగంగా సుపరిపాలన అందించేలా, పలు సమస్యల పరిష్కారించేలా సమావేశం జరిగిందన్నారు. 18 నెలలల్లో రాష్ట్రం సాధించిన ప్రగతి, సంక్షేమం, అభివృద్ధిపై చర్చ జరిపినట్లు తెలిపారు. విద్యాసంస్థల్లో అమలుచేసే ముస్తాబు కార్యక్రమాన్ని అన్ని జిల్లాల్లో అమలుచేయాలని సీఎం ఆదేశించారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ పిల్లల భవిష్యత్తు కోసం ప్రత్యేకంగా కోచింగ్ ఇవ్వాలని సీఎం ఆదేశించినట్లు చెప్పారు. పీజీఆర్ఎస్‌లో లక్షల సంఖ్యలో సమస్యలు ప్రభుత్వం దృష్టికి తెచ్చారన్న మంత్రి... ఆర్థికేతర సమస్యలన్నింటినీ వీలైనంత త్వరగా పరిష్కరించాలని సీఎం ఆదేశించినట్లు తెలిపారు. నిర్దిష్ట కాల పరిమితిలో రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలని సీఎం గట్టిగా ఆదేశించారని తెలిపారు. రీసర్వే, 22ఏ, పాస్ బుక్‌ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించినట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో తమకు దక్కని భూములను 22ఏలో చేర్చి ప్రజలను ఇబ్బందులు పెట్టారని, లింక్ డాక్యుమెంట్లు అంటూ ఇబ్బంది పెట్టకుండా అందుబాటులో ఉన్న డాక్యుమెంట్లతో సమస్య పరిష్కరించాలని ఆదేశించినట్లు వివరించారు. వివాదాలు, గొడవలు సృష్టించే వారిపై పీడీ యాక్ట్ పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో నేరాల 5.5 శాతం తగ్గాయని సీఎం తెలిపారని, 16 జిల్లాల్లో నేరాలు బాగా తగ్గాయని డీజీపీ నివేదించినట్లు వెల్లడించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఎస్సీ, ఎస్టీలపై నేరాలు తగ్గాయని, క్రైం రేట్ ను తగ్గించాలని ఎస్పీలకు సీఎం చంద్రబాబు ఆదేశించారని మంత్రి తెలిపారు. సోషల్ మీడియాలో కించపరిచేవారు, అరాచకాలు చేసేవారిపై ఉక్కుపాదం మోపాలని సీఎం ఆదేశించినట్లు మంత్రి చెప్పారు.

# రెండుసార్లు రైతుభరోసాకు ఎగనామం



మెదక్: రేవంత్ రెడ్డి వచ్చాక రెండు సార్లు రైతు భరోసా ఎగ్గొట్టారని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. వ్యవసాయానికి కరెంట్, నీళ్లు అవసరం అయితే కాంగ్రెస్ మాత్రం యాప్ లు, మ్యాప్ లు కావాలి అంటుందన్నారు. తాజాగా మెదక్‌లో ఆయన మాట్లాడారు. రేవంత్ రెడ్డి వచ్చాక బస్ ఛార్జీలు రెండేళ్లలో రెండింతలు పెరిగాయి.. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు రైతు వ్యతిరేక ప్రభుత్వాలని ఆరోపించారు. రైతులకు యూరియా సరిపడ రెండు ప్రభుత్వాలు ఇవ్వట్లేదు.. కాంగ్రెస్ చేసే తుగ్లక్ పనులతో కౌలు రైతులు, రైతుల మధ్య పంచాయితీ జరుగుతుందని విమర్శించారు. ఎరువుల కోసం యాప్ తెచ్చి రైతులను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తుంది.. సింగూరు ప్రాజెక్టుపై ఆధారపడ్డ రైతులకు క్లారిటీ ఇవ్వాలన్నారు. ఒక వేళ నీళ్లు ఇవ్వకుంటే ప్రకటన విడుదల చేసి నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పాలనలో రైతులకు అడుగడుగునా కష్టాలే.. ఈ రోజు వరకు కూడా 40 శాతం రైతులకు మాత్రమే రుణమాఫీ జరిగిందని చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతు అంశాల్లో ఫెయిల్ అయ్యిందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. 'యాసంగి 1200 కోట్ల బోనస్, వర్షాకాలం రూ. 600 కోట్ల బోనస్ నగదు ఇప్పటి వరకు ఇవ్వలేదు.. రైతు భరోసా ఇప్పటివరకు ఇవ్వలేదు.. మెదక్ రైతులు అగమ్యగోచరంగా ఉన్నారు.. ఘనపురం అనకట్ట నుంచి యాసంగి పంటకు నీళ్లు ఇస్తారా లేదా క్లారిటీ లేదు.. సింగూరు ప్రాజెక్టు మరమ్మతుల పేరిట నీళ్లు ఖాళీ చేస్తున్నారు.. గత వేసవిలో ప్రాజెక్టు మరమ్మతులు చేసే అవకాశం ఉన్నా చేయలేదు.. ప్రభుత్వం నుంచి స్పష్టత కోసం రైతులు ఎదురు చూస్తున్నారు.. సింగూరు ప్రాజెక్టు ఉమ్మడి మెదక్, నిజామాబాద్ జిల్లాలో వ్యవసాయానికి జీవనాధారం.. పదేళ్ల ఃఖా పాలనలో బోరు బండ్లు లేవు.. ఇప్పుడు మళ్ళీ బోరు బండ్లు వచ్చాయి..' అని వ్యాఖ్యానించారు.

# ప్రధాని మోడీకి మరో గౌరవం

**ఆర్డర్ ఆఫ్ ఒమన్' పురస్కారం ప్రదానం**

**న్యూఢిల్లీ:** భారత ప్రధాని నరేంద్ర మోదీకి అంతర్జాతీయ స్థాయిలో మరో అరుదైన గౌరవం దక్కింది. బుధవారం ఇథియోపియా అత్యున్నత పురస్కారాన్ని అందుకున్న ప్రధాని మోదీ.. మరుసటి రోజే మరో అరుదైన ఘనతను దక్కించుకున్నారు. ఒమన్ దేశం కూడా తన అత్యున్నత పౌర పురస్కారంతో ప్రధాని మోదీని గౌరవించడం విశేషం. ప్రధాని మోదీ తన మూడు దేశాల పర్యటనలో భాగంగా చివరిగా ఒమన్‌లో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య పలు ఒప్పందాలు ఖరారయ్యాయి. భారత్, ఒమన్ దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంలో చేసిన కృషికి గుర్తింపుగా ఒమన్ సుల్తాన్ హైతం బిన్ తారిక్.. మోదీకి 'ఆర్డర్ ఆఫ్ ఒమన్' పురస్కారాన్ని ప్రదానం చేశారు. 'ఆర్డర్ ఆఫ్ ఒమన్' అనేది ఒమన్, విదేశీయులకు ఇచ్చే అత్యంత విశిష్టమైన పౌర పురస్కారం.భారత్ - ఒమన్ దేశాల మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి 70 ఏళ్లు పూర్తయిన సందర్భంగా మోదీ ఒమన్‌లో పర్యటిస్తున్నారు. కాగా, ప్రధాని మోదీ ఇప్పటివరకు వివిధ దేశాల నుంచి 29 అత్యున్నత పౌర పురస్కారాలను అందుకున్నారు. ఇటీవల కువైట్ ప్రభుత్వం కూడా 'ఆర్డర్ ఆఫ్ ముబారక్ అల్-కబీర్'తో ఆయనను గౌరవించింది. బుధవారం ఇథియోపియా తన అత్యున్నత పురస్కారమైన 'నిషాన్ ఆఫ్ ఇథియోపియా'తో ప్రధాని మోదీని సత్కరించింది.

# నకిలీ మద్యం కేసు

**అమరావతి:** నకిలీ మద్యం కేసులో జోగి బ్రదర్స్‌కు ఊరట లభించలేదు. అద్దేపల్లి బ్రదర్స్, జోగి బ్రదర్స్ బెయిల్ పిటిషన్లను ఎక్సైజ్ కోర్టు గురువారం డిస్మిస్ చేసింది. ఈ కేసులో ఏడుగురు నిందితులు.. బాదల్ దాస్ (ఎ7), ప్రదీప్ దాస్ ( ఎ8), కళ్యాణ్ ( ఎ12), రవి (ఎ4), శ్రీనివాస్ తిరుమలశెట్టి (ఎ13), శ్రీనివాస్ రెడ్డి (ఎ11), సతీష్ (ఎ17) లకు కోర్టు బెయిల్ మంజూరు చేసింది.నకిలీ మద్యం కేసులో అరెస్టయిన మాజీ మంత్రి జోగి రమేష్, ఆయన సోదరుడు జోగి శ్రీరాములు, అద్దేపల్లి జనార్ధన్ రావు (ఎ1)తోపాటు ఆయన సోదరుడు అద్దేపల్లి జగన్మోహన్ రావు (ఎ2)తోపాటు ఈ కేసులో ప్రమేయం ఉన్న నిందితులు నెల్లూరు జైలులో రిమాండ్ ఖైదీలుగా ఉన్నారు. బెయిల్ కోసం వీరు ఎక్సైజ్ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై గురువారం విచారణ జరిపిన కోర్టు ఈ కేసులో కీలక నిందితులుగా ఉన్న ఈ నలుగురికి తప్పించి.. మిగిలిన ఏడుగురికి బెయిల్ మంజూరు చేసింది. ఈ సందర్భంగా ఇరు వర్గాల న్యాయవాదుల వాదనలు విన్న కోర్టు ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. జగన్ ప్రభుత్వ హయాంలో ఈ నకిలీ మద్యం కేసులో అద్దేపల్లి బ్రదర్స్‌కు జోగి బ్రదర్స్ అండగా ఉండి ప్రోత్సహించినట్లు కోర్టుకు ఆధారాలను ప్రభుత్వం తరఫు న్యాయవాది ఇప్పటికే అందజేశారు.

## ఎమ్మిగనూరు డిపో మేనేజర్ గారి మొండి వైఖరికి, నిరంకుశ వైఖరికి నిరసనగా మొదటి రోజు ఎర్ర బ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న నేషనల్ మద్దూర్ యూనిటీ అసోసియేషన్ సభ్యులు .

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు డిసెంబర్ 18 గురువారం
గురువారం నాడు నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఎమ్మిగనూరు డిపో నందు డిపో మేనేజర్ నిరంకుశ వైఖరికి నిరసనగా ఎర్రబ్యలతో మొదటి బస్సు నుండి ఉద్యోగులంతా ఎర్ర బ్యాడ్జీలతో ధరించి ఉద్యోగానికి హాజరయ్యారు.
ఏపీఎస్ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ డిపో కమిటీ తీర్మానంతో డిపో మేనేజర్ మదిలేటి నాయుడు ఏకపక్ష నిర్ణయాలతో ఒకే యూనియన్ కు ఉత్తసు పలుకుతూ ఏ సమస్యను చెప్పిన పెడచెవిన పెడుతూ నిర్లక్ష్యంగా మాట్లాడుతున్నందుకు గురువారం ,శుక్రవారం
ఎర్ర బ్యాడ్జీలతో నేషనల్ మజ్ద్ యూనిటీ అసోసియేషన్ ఎమ్మిగనూరు కమిటీ నిరసన తెలిపారు. డిపోలో ఉద్యోగుల సమస్యలు తీర్చే దిశగా ఆలోచించాల్సిన డిపో మేనేజర్ ఒకే యూనియన్ మాటలను వింటూ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ సభ్యులు సమస్య వినిపిస్తున్న పట్టించుకోకుండా అప్పుడే పని ఉన్నట్లు వెళ్దాం రండి నటరాజ్ అంటూ వెళ్లిపోతున్నారు. నటరాజ్ ఎస్. డి. ఐ. డ్రైవర్లకు శిక్షణ ఇస్తూ కేఎంపిఎల్ ఇచ్చే సూచనల ను ఇవ్వాల్సింది బదులు డిపో మేనేజర్ గారితో తిరుగుతూ గడిపేయడం గమనార్హం. డిపోలో సమస్యలను తీర్చే బదులు డిపో మేనేజర్ పెంచి పోషిస్తూ డిపోలో నేషనల్ మద్దూర్ యూనిటీ అసోసియేషన్ సభ్యులను అశాంతికి గురి చేస్తున్నారు. చెప్పుడు మాటలు వింటూ డిపోలో ఉన్న పాత బస్సులను ఎప్పటికప్పుడు రిపేరు చేయవలసింది చేయకుండా ఊరికే కూర్చుని వెళ్లే మెకానికులకు హాజరు వేస్తూ వారికి వత్తాసు పలుకుతున్నారు. డిపోలో జరుగుతున్న సమస్యలను పెడచెవిన పెడుతున్నందుకు నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ డిపో మేనేజర్ మొండి వైఖరిని నిరసిస్తూ ఈరోజు రెడ్ బ్యాడ్జిలను ధరించి నిరసన తెలిపారు.
ముఖ్య సమస్యలు: 1) రెండున్నర సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న చార్ట్ కౌన్సిలింగ్ వెంటనే జరపాలని
2) అవకతవకలకు పాల్పడుతున్న ఏ డి సి రాజును చార్ట్ దగ్గర నుండి వెంటనే తొలగించాలని,
3) చెప్పుడు మాటలు విని నేషనల్ మద్దూర్ యూనిటీ అసోసియేషన్ సభ్యులను లేని కారణాలు సృష్టించి భయభ్రాంతులకు గురి చేయడం మానాలని,
4) ప్రతి ఆర్జీ ఉన్న బస్సులను మెకానిక్ లతో పని చేయించి ఆర్జీ లేకుండా కండిషన్ వాహనాలను లైనుకు ఇవ్వాలని,
5) ఎవరైనా సభ్యులు డిపోలోని సమస్యలను చెబితే విని పరిష్కరించి లేక పరిష్కరించే మార్గాన్ని చూడాలని,
6) ఇదివరలో నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఇచ్చినటువంటి ఐదు మెమొరాండం లలోని సమస్యలను వెంటనే పరిష్కరించాలని అట్లు కాణిపక్షంలో నేషనల్ మద్దూర్ యూనిటీ అసోసియేషన్ ఎమ్మిగనూరు కమిటీ ఉద్యోగుల పరిష్కారం కోసం ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో నేషనల్ మద్దూర్ యూనిటీ అసోసియేషన్ రీజనల్ సహాయ కార్యదర్శి కే సురేష్ బాబు పాల్గొన్నారు. మొదటి రోజు ఎర్ర బ్యాడ్జీలతో డిపో అధ్యక్ష. ఎస్. ఎం . రఫీక్ కార్యదర్శి ముస్తాక్ అహ్మద్ ల ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో నేషనల్ మజ్దూర్ యనిటీ అసోసియేషన్ డిపో చైర్మన్ ఎస్ పి ఎం సాహెబ్, డిపో వైస్. ప్రెసిడెంట్ యు . ఎమ్. శేఖర్, ప్రచార కార్యదర్శి బజార్ అప్ప, కోశాధికారి ఎం .చంద్రయ్య, సహాయ కార్యదర్శి కె మదర్ సాహెబ్, అసిస్టెంట్ సెక్రటరీ షరీఫ్, సహాయ కార్యదర్శి ఆర్ .వి .లలిత మరియు ఎంఎల్ రెడ్డి, హెచ్ ఎస్ సి ఎం బాబు, మల్లికార్జున, ఎల్ బి నవాజ్, పి రంగడు, ఎస్ ఎం డి జావిద్, గుడికల్ శేఖర్, ఎస్ వి భాష, పి ఖాజావలి, ఎస్ బషీర్, ఎస్ ఎమ్ బాషా, పాల శీను, తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా, పి పి పి విధానాన్ని రద్దు చేసి ప్రభుత్వమే మెడికల్ కళాశాల లను నిర్వహించాలని సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఆదోని డిసెంబర్ 18 గురువారం నిర్మాణంలో ఉన్న మెడికల్ కాలేజీ దగ్గర ఆందోళన కార్యక్రమం నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా కార్యదర్శి కా %దీ% గిడ్డయ్య జిల్లా లో అన్ని ప్రాంతాల నుంచి సిపిఐ నాయకత్వం. యువజన సంఘం. విద్యార్థి. రైతు. మహిళా. కార్మిక సంఘలు పాల్గొనడం జరిగింది

## డిసెంబరు 29 నుండి జనవరి 2వ తేదీ వరకు శ్రీకపిలేశ్వరాలయంలో తెప్పోత్సవాలు

**తిరుపతి ,ఉత్తేజిత ప్రతినిధి, డిసెంబర్ 18**



తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో డిసెంబరు 29 నుండి జనవరి 2వ తేదీ వరకు తెప్పోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగనున్నాయి. ఐదు రోజులపాటు జరిగే తెప్పోత్సవాలలో మొదటిరోజైన డిసెంబరు 29వ తేదీన శ్రీ వినాయక స్వామివారు, శ్రీ చంద్రశేఖర్ స్వామివారు పుష్కరిణిలో 9 చుట్లు విహరిస్తారు. నవంబరు 30న శ్రీ వళ్లి దేవసేన సమేత శ్రీ సుబ్రమణ్యస్వామివారు 9 చుట్లు, డిసెంబరు 31న శ్రీ సోమస్కందస్వామివారు 9 చుట్లు, జనవరి 1న శ్రీ కామాక్షి అమ్మవారు 9 చుట్లు, జనవరి 2న శ్రీ చండికేశ్వరస్వామివారు మరియు శ్రీ చంద్రశేఖర స్వామివారు తెప్పలపై 9 చుట్లు తిరిగి భక్తులకు దర్శనమిస్తారు. ప్రతిరోజూ సాయంత్రం 6 నుండి రాత్రి 8 గంటల వరకు ఊంజల సేవ, తెప్పోత్సవాలు నిర్వహిస్తారు. జనవరి 3వ తేదీన ఆరుద్ర దర్శన మహోత్సవం సందర్భంగా ఉదయం 6 నుండి రాత్రి 9 గంటల వరకు శ్రీ నటరాజస్వామివారు, శ్రీ శివగామి అమ్మవారు, శ్రీ మాణిక్యవాసగ స్వామివారి ఉత్సవ విగ్రహాలను పురవీధులలో ఊరేగించనున్నారు. తెప్పోత్సవాల సందర్భంగా టిటిడి అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో ప్రతిరోజూ భక్తి సంకీర్తనలు ఆలపిస్తారు.

# డిసెంబర్ 21న తిరుమలలో పల్స్ పోలియో

**తిరుమల, ఉత్తేజిత ప్రతినిధి, డిసెంబర్ 18.**

దేశవ్యాప్త కార్యక్రమంలో భాగంగా తిరుమలలో డిసెంబర్ 21వ తేదీ పల్స్ పోలియో కార్యక్రమం జరుగనుంది. ఐదేళ్లలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమం డిసెంబర్ 21న ఉదయం 7 గంటలకు ప్రారంభమై సాయంత్రం 5 గంటలకు ముగుస్తుంది. భక్తుల సౌకర్యార్థం తిరుమలలోని వివిధ ప్రాంతాల్లో పల్స్ పోలియో కేంద్రాలను ఏర్పాటు చేశారు. అశ్విని ఆసుపత్రి, ఆర్టీసీ బస్టాండ్, జీఎన్సీ టోల్ గేట్, సిఆర్ఓ, పీఏసీ 1 మరియు 2, కొత్త బస్టాండ్, హెల్త్ ఆఫీస్, వైకుంఠం క్యూ కాంప్లెక్స్ -1 మరియు 2, ఏటీసీ, ఎంబీసీ-34, వరాహస్వామి విశ్రాంతి గృహం 1, రాంభగీచా రెస్ట్ హౌస్ 1, కల్యాణకట్ట, మేదరమిట్ట, పాపవినాశనం, సుపథం, బాలాజీ నగర్ వినాయక ఆలయం, బాలాజీ నగర్ బాలబడి, ఎస్వీ హై స్కూల్, తిరుమల ఆలయం లోపల మరియు వెలుపల, ఉద్యోగుల డిస్పెన్సరీల వద్ద పల్స్ పోలియో కేంద్రాలు ఏర్పాటు చేసి పోలియో చుక్కలు వేస్తారు. ఇందులో భాగంగా 20వ తేది ఉదయం 10 గంటలకు ఎస్వీ హైస్కూల్ నుంచి బాలాజీ నగర్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహిస్తారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి యాత్రికులు మరియు స్థానికుల కొరకు జీపులో ప్రకటనలు చేస్తూ అవగాహన కలిగించనున్నారు.



## ముక్కోటి ఏకాదశి ని విజయవంతం చేయండి

**బేతంచెర్ల : ఉత్తేజిత ప్రతినిధి**



బేతంచెర్ల మండల పరిధిలోని ఆర్.ఎస్. రంగాపురం గ్రామ శివారులోవెలసిన ప్రసిద్ధ వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ ఘన మద్దిలేటి నరసింహ స్వామి దేవస్థానాన్ని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి,దర్శించుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,ఆలయ అభివృద్ధి కార్యక్రమాలపై ఆలయ అధికారులతో చర్చించారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఈనెల 28 నుండి 31వరకు జరిగే ముక్కోటి ఏకాదశి ఉత్సవాల ఏర్పాట్లపై అధికారులతో ఆలయ ఉప కమిషనర్ ఈవోరామాంజనేయులు,
ఆధ్వర్యంలోఏర్పాటు చేసిన సమీక్ష సమావేశానికి ఎమ్మెల్యే హాజరై,ఆయన మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలను పకడ్బందీగా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఉత్సవాల సమయంలోభద్రత,త్రాగునీరు, పారిశుద్ధ్యం,విద్యుత్ వంటి మౌలిక వసతులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అలాగే విఐపిల కంటే సామాన్య భక్తులకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన తెలిపారు. అనంతరం ముక్కోటి ఏకాదశి వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలోఆర్డిఓ నరసింహులు,ఎంపీడీవో ఫజల్ రహిమాన్,సీఐ వెంకటేశ్వరరావు,డిప్యూటీ తాసిల్దార్ మారుతి,వైద్యుడు అబ్దుల్ అలీమ్,విద్యుత్ శాఖ రూరల్ ఏఈ శ్రీనివాసులు,ఎస్సై రమేష్ బాబు,వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 9వరోజు ఆదోని జిల్లా సాధన జేఏసీ రిలే దీక్షలకు ప్రజా సంఘాల మద్దతు

## ఆదోని జిల్లా - మా హక్కు

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి ఎమ్మిగనూరు డిసెంబర్ 18 గురువారం**



ఆదోని జిల్లా సాధన జేఏసీ ఆధ్వర్యంలో 9వ రోజు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆదోని జిల్లా సాధనకై ఏర్పాటు చేసిన రిలే నిరాహార దీక్షలో మద్దతుగా పాల్గొన్న ఎమ్మిగనూరు %CPIML% న్యూ డెమోక్రసీ చంద్ర పుల్లారెడ్డి వర్గం ఏసేపు, అనీఫ్, జయరాజు,సాంసోను, షద్రక్, రవి నాయకులు దీక్షా శిబిరంలో పాల్గొనడం జరిగింది . ఈ సందర్భంగా ఆదోని జిల్లా సాధన జేఏసీ గౌరవ అధ్యక్షులు కమల గణేష్ , బతకన్న, సత్యనారాయణ రెడ్డి, సత్తన్న నాయకులు లు దీక్షలో కూర్చున్న సభ్యులకు పూలమాల, కండువా వేసి దీక్ష ప్రారంభించారు ఈ దీక్షకు కురువ సంఘం నాయకులు డాక్టర్ సత్యన్నా మెకానిక్ బీరప్ప హనుమంతు మరియు సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ మల్లికార్జున, వెంకప్ప ,పి ఓ డబ్ల్యు మనీ నాయకులు మాట్లాడుతూ ఆదోని జిల్లా గా ప్రకటించడానికి ఆదోని పట్టణానికి అన్ని అర్హతలు ఉన్నాయని ఇతర నియోజకవర్గాలకు 30 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయని రాయలసీమ పశ్చిమ ప్రాంత అభివృద్ధిని చేయాలంటే పరిపాలకులు ఆదోని జిల్లాగా ప్రకటించాలని పరిపాలన వికేంద్రీకరణ చేయాలని అభివృద్ధిలో వెనుకబడిన ఈ ప్రాంతం లో వలసలు నివారించాలంటే పరిశ్రమలు ఏర్పాటు ఉపాధి కల్పన సాగునీరు తాగునీరు అందుబాటులోకి వస్తే వలసలు ఆగుతాయని సాగునీరు తాగునీరకై పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను సరిగా తిన పూర్తి చేయాలని అన్నారు తక్షణమే కోటవే ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి వీడి పశ్చిమ ప్రాంతాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకొచ్చే ప్రయత్నాలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు కృష్ణ, ఉదయ్, ఆఫ్రిది రఘునాథ్, మహేంద్ర,నల్లారెడ్డి, సురేంద్ర, వెంకటేష్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## అక్రిడిటేషన్ ఏపి రాష్ట్ర కమిటిలో ఏపిఎంఎఫ్

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, డిసెంబర్ 18.**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ అక్రిడిటేషన్ కమిటిలో ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ (ఏపిఎంఎఫ్) కు ప్రాతినిధ్యం కల్పించించేందుకు కృషి చేసిన ఏపిఎంఎఫ్ వ్యవస్థాపక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.డిల్లిబాబు రెడ్డి గారిని కలిపి అభినందనలు తెలపడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా యూనియన్ బలోపేతానికి డిల్లిబాబు రెడ్డి గారు చేస్తున్న కృషి వలనే వరుసగా రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తున్న అక్రిడిటేషన్ కమిటిల్లో ఏపిఎంఎఫ్ యూనియన్ కు ప్రత్యేక స్థానం వున్నదనన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎంఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లుపల్లి సురేంధర్ రెడ్డి, తిరుపతి జిల్లా కార్యదర్శి తిరుపాల్, ఉపాధ్యక్షులు జయశంకర్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరి రాజు, జాయింట్ సెక్రటరి గాదె మునిచంద్రా రెడ్డి, కార్యవర్గసభ్యులు బాలసుబ్రమణ్యం తదితరులు.

# కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, డాక్టర్ ఆదిమూలపు సతీష్‌ను అభినందించిన వైయస్ జగన్

### ఏడాదంతా కంటి వైద్య శిబిరం అద్భుత కార్యక్రమన్న పార్టీ అధినేత

### కంటి వైద్య శిబిరం కరపత్రాలు ఆవిష్కరించిన మాజీ సీఎం వైయస్ జగన్

**ఉత్తేజిత న్యూస్ డిసెంబర్ 18**



దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి స్ఫూర్తితో వైయస్ఆర్‌సీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి బాటలో రాజకీయాల్లో అడుగుపెట్టిన కోడుమూరు నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ ఆదిమూలపు సతీష్‌గారిని పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి అభినందించారు. కంటికి చూపుకు భరోసా.. ప్రతి ఇంటికి వైద్యం అన్న నినాదంతో వైఎస్ జగన్ పుట్టిన రోజు కానుకగా డాక్టర్ ఆదిమూలపు సతీష్ ఈ నెల 21వ తేదీన ప్రారంభించనున్న వినూత్న కార్యక్రమం పోస్టర్, కరపత్రాలను గురువారం పార్టీ కేంద్ర కార్యాలయంలో వైయస్ జగన్ ఆవిష్కరించారు వారితో పాటు జిల్లా అధ్యక్షులు ఎస్ వి మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోట్ల హర్షవర్ధన్ రెడ్డిగారిని,డాక్టర్ ఆదిమూలపు సతీష్ గారినీ సేవా దృక్పథాన్ని పార్టీ అధినేత అభినందించారు. సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత సహకారం అందించాలన్న గొప్ప మనసును మెచ్చుకున్నారు. ఇందుకు సహకరిస్తూ.. అన్ని విధాల ప్రోత్సహిస్తున్న కుడా మాజీ చైర్మన్, కోడుమూరు నియోజకవర్గ సమన్వయకర్త, పార్టీ ఎస్ఈసీ సభ్యుడు కోట్ల హర్షవర్ధన్‌రెడ్డిని కూడా వైయస్ జగన్ మోహన్ రెడ్డి అభినందించారు.


21వ తేదీ నుంచి కంటి వైద్యశిబిరాలు ప్రారంభం

కోడుమూరు నియోజకవర్గంలో ఏడాదంతా కంటి వైద్య పరీక్షలు చేసేందుకు వైయస్ జగన్ పుట్టిన రోజు డిసెంబర్ 21న గూడూరు పట్టణ నందు వాసవి కళ్యాణ మండపంలో ప్రారంభిస్తున్నారు. ప్రతి గ్రామంలో కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి,అధినేత పుట్టినరోజును కేవలం వేడుకగా కాకుండా పేదల జీవితాల్లో నిజమైన మార్పు తీసుకొచ్చే సేవగా మార్చడమే ఈ కార్యక్రమం ప్రత్యేకత. కోడుమూరు నియోజకవర్గంలో ఈ ఏడాది ప్రారంభమయ్యే ఈ కంటి వెలుగు కార్యక్రమం, వచ్చే ఏడాది జగనన్న పుట్టినరోజు నాటికి వేలాది మందికి చూపును తిరిగి అందించి. వారి జీవితాల్లో వెలుగులు నింపుతుందని కోట్ల హర్షవర్ధన్ రెడ్డి,డాక్టర్ ఆదిమూలపు సతీష్ ఆశాభావం వ్యక్తం చేశారు.

కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి ప్రోత్సాహంతో..

జగనన్న పుట్టిన రోజునే కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలన్న డాక్టర్ ఆదిమూలపు సతీష్ ఆలోచనను కుడా మాజీ చైర్మన్,రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి ప్రోత్సహించారు. నియోజకవర్గంలోని ప్రజలకు ఏడాదంతా కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆదిమూలపు సతీష్ గారి నిర్ణయాన్ని అభినందించారు. ప్రతి గ్రామంలో ఈ శిబిరం ఏర్పాటు చేసి ప్రజలందరికీ దృష్టి లోపం లేకుండా వైద్యసేవలు అందించాలని గొప్ప సంకల్పంతో ముందుకు రావడం శుభపరిణామమని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టిన రోజు డిసెంబర్ 21న ముహూర్తం ఖరారు చేయడం నిజంగా పండుగనే అన్నారు. డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి చేపట్టిన ఆరోగ్యశ్రీ పథకం దేశంలోనే ఆదర్శంగా నిలిచింది. ఈ పథకం ద్వారా పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందుబాటులోకి తెచ్చారు. ఆయన స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చిన డాక్టర్ ఆదిమూలపు సతీష్ కూడా తన వంతుగా ప్రజలకు సేవా చేయాలని నిర్ణయించుకోవడం గొప్ప విషయం అన్నారు. తాను స్వతహాగా కంటి వైద్యుడు కావడంతో తన నియోజకవర్గంలో ఎవరూ కూడా దృష్టిలోపంతో బాధపడకూడదని భావించాడు. ఇదే ఆలోచనను రాజకీయ గురువుగా సంతోషిస్తున్నానని, మేమిద్దం ఇలాంటి సేవా
కార్యక్రమాలతో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తామని, ఇలాంటి అవకాశం కల్పించిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌కు కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి,డాక్టర్ ఆదిమూలపు సతీష్ కృతజ్ఞతలు తెలిపారు.

## శాలివాహన అధ్యక్షుడిగా మాజీ సర్పంచ్ ఫకీరయ్య ...!



**నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి డిసెంబర్ 18 -**

: నందికొట్కూరు పట్టణంలోని స్థానిక సుంకులమ్మ దేవాలయ ఆవరణంలో గురువారం నందికొట్కూరు నియోజకవర్గ శాలివాహన సంఘం నూతన కమిటీ జిల్లా అధ్యక్షుడు మద్దయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి బలరాం మరియు పరిశీలకుడు నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ ఎన్నికలో నందికొట్కూరు నియోజకవర్గ శాలివాహన అధ్యక్షుడిగా పగిడ్యాల మండల పరిధిలోని సంకిరేణి పల్లె గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పకీరయ్య, గౌరవ అధ్యక్షుడిగా సుబ్బరాయుడు, ప్రధాన కార్యదర్శిగా కృష్ణయ్య, కోశాధికారిగా సుగురు శివన్న, ఉపాధ్యక్షుడిగా సూగురు శివుడు, హుస్సేనయ్య, శ్రీనివాసులు, రాము, వర్కింగ్ ప్రెసిడెంట్ గా పరుశరాముడు, అసోసియేట్ ప్రెసిడెంట్ గా నరసింహుడు, గౌరవ సలహాదారుడుగా రాముడు, పుల్లయ్యలు ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ గ్రామాల శాలివాహన సోదరులు పాల్గొన్నారు

**- శాలివాహన సంఘం నూతన కమిటీ ఎన్నిక**

**- శాలివాహన కమిటీ సభ్యులకు సన్మానం**

**- శాలివాహన సమావేశానికి హాజరైన పాత్రికేయుడు చెన్న రాయుడు**

# కామ్రేడ్ వినోద్ మిశ్రా 27వ వర్ధంతి





**:ఘన నివాళులు సిపిఐ(ఎంఎల్) లిబరేషన్**

**కామ్రేడ్ వి.ఎం. చూపిన మార్గంలోనే పార్టీని అన్ని రంగాల్లో బలోపేతం చేయాలి**

**:ప్రముఖ వ్యాపారవేత్త సామాజిక సేవకుడు గుజ్జుల గౌరీశ్వర్ నాయుడు.**

**రాష్ట్ర కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు, నాగార్జున**

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు డిసెంబర్ 18 :**

నంద్యాల జిల్లా నందికొట్కూరులో సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ మూడవ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ వినోద్ మిశ్రా 27వ వర్ధంతి. నందికొట్కూరు పట్టణంలోని శ్రీలక్ష్మి ఫెర్టిలైజర్స్ ఫెస్టిసైడ్స్. గోడౌన్లో సదస్సు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా నివాళులర్పించి సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ పి. వెంకటేశ్వర్లు, కామ్రేడ్ ఎస్. నాగార్జున పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,కామ్రేడ్ వినోద్ మిశ్రా భారత కమ్యూనిస్టు ఉద్యమానికి ఒక విప్లవాత్మక మలుపు తీసుకొచ్చిన నాయకుడని అన్నారు. ప్రజాస్వామ్య, లౌకిక భారత నిర్మాణం కోసం మాస్ పోరాటాలే ఏకైక మార్గమని ఆయన ఆలోచనలు నేటికీ మార్గదర్శకమని చెప్పారు.ఈ పరిస్థితుల్లో కామ్రేడ్ వినోద్ మిశ్రా చూపిన దారిలోనే పార్టీని అన్ని రంగాల్లో బలోపేతం చేస్తూ, ప్రజల మధ్యకు వెళ్లి పోరాటాలను ఉధృతం చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. రానున్న కాలంలో ప్రజా ఉద్యమాలను మరింత చురుకుగా నడిపి, ఫాసిస్టు శక్తులపై విస్తృత ఐక్యంతో పోరాడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ నాయకులు గుజ్జలగౌరీశ్వరి నాయుడు పాల్గొని సిపిఐ (యమ్ యల్) లిబరేషన్ నంద్యాల జిల్లా నుండి నూతన రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నికైన కామ్రేడ్ పి.వెంకటేశ్వర్లు కామ్రేడ్.నాగార్జున కి ఆత్మీయ సన్మానం నిర్వహించారు.ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నందికొట్కూరు మండల కార్యదర్శి కాటేపోగు సామన్న గాబ్రియేలు. జూపాడుబంగ్లా మండల కార్యదర్శి. టీ. నరసింహులు.స్ .బీబీ మూర్తుజాబి .స్. ఫర్జానా.ఎం . మల్లేశ్వరమ్మ. పి మణికుమారి.కార్యకర్తలు, ఎస్ మహబూబ్ బాషా కమ్మరి బ్రహ్మయ్య. మండల నారాయణ చాకలి లింగస్వామి దేవనూరు కృష్ణ.అభిమానులు పాల్గొన్నారు.

# సెమీ క్రిస్మస్ వేడుకల్లో మాండ్ర ఎమ్మెల్యే

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు డిసెంబర్ 18:**



నందికొట్కూరు పట్టణంలోని టిడిపి నాయకులు జయన్న ఆధ్వర్యంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ముఖ్య అతిథిగా నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి , నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య లు ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి ముందస్తు క్రిస్టమస్ శుభాకాంక్షలు క్రైస్తవ సోదరులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ టిడిపి ఇన్చార్జి విక్టర్ పట్టణ క్రైస్తవ సోదరులు, మరియు సోదరిమణులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ టిడిపి ఇన్చార్జ్ విక్టర్ శేఖర్ ఫిల్లింగ్ స్టేషన్ లో

## మెగా రైతు మేలను సద్వినియోగం చేసుకోండి




**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు డిసెంబర్ 18 :**

నందికొట్కూరు నంద్యాల రోడ్డులో ఉన్న మాజీ టిడిపి ఇన్చార్జి విక్టర్ శేఖర్ ఫిల్లింగ్ స్టేషన్ వద్ద 18 తేదీ నుండి 19 తేదీ రెండు రోజులపాటు గ్రామీణ ప్రాంతాల రైతులకు మంచి సర్వీస్ చేయాలని ఉద్దేశంతో రైతు మేళ ను ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ,యంత్ర పరికరాల ట్రాక్టర్లను ఉపయోగించే చుట్టుపక్కల గ్రామీణ రైతాంగానికి మీడియా ద్వారా తెలియజేస్తూ రైతుల ట్రాక్టర్లకు టూవీలర్లకు ఇండియన్ ఆయిల్ హైడ్రాలిక్ ఆయిల్ కొనుగోలుపై ఒక లీటర్ పెట్రోల్ డీజిల్ ఉచితంగా అందిస్తూ మెకానిక్ సర్వీసులు కూడా ఉచితంగా అందజేస్తూ మెగా రైతు మేలను ఇండియన్ ఆయిల్ వారు నంద్యాల రోడ్డు నందికొట్కూరులో ఉన్న మాజీ టిడిపి ఇన్చార్జ్ విక్టర్ శేఖర్ ఫిల్లింగ్ స్టేషన్ వద్ద 18 తేదీ నుండి 19 తేదీ రెండు రోజులపాటు ఈ సర్వీస్ అందజేస్తున్నట్లు ఇండియన్ ఆయిల్ కంపెనీ ప్రతినిధులు హరీష్ రాజా రిటైల్ సేల్స్ మేనేజర్, సురేంద్ర రాయలసీమ రీజినల్ మేనేజర్ లూబ్రికేన్స్ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ నంద్యాల వరు తెలిపారు ఈ రైతు మేలను చుట్టుపక్కల ఉన్న గ్రామీణ ప్రాంతాల రైతుల కు అందుబాటులో ఉందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని గ్రామీణ పరిసర ప్రాంత ప్రజలకు ఇండియన్ ఆయిల్ కంపెనీ ప్రతినిధులు మీడియా ద్వారా తెలియజేశారు.

# నూతన ఎస్ఐ గా మణికంఠ బాధ్యతలు..!

**నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి డిసెంబర్18- :**



నందికొట్కూరు మండల పరిధిలోని బ్రాహ్మణ కొట్టుకూరు పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా మణికంఠ బాధ్యతలు చేపట్టారు. ఈయన 2024 బ్యాచ్ నంద్యాల విఆర్ నుండి కోడుమూరులో ట్రైనింగ్ ఎస్సైగా పనిచేస్తూ మొట్టమొదటి బ్రాహ్మణ కొట్కూరు ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ కొట్టుకూర్ స్టేషన్ పరిధిలోని గ్రామాల ప్రజలకు చట్టపరంగా రక్షణ కల్పిస్తూ ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నా వంతు బాధ్యతలు నిర్వహిస్తానని తెలిపారు.

# నిబద్ధతకు ప్రతిరూపం రాఘవాచారి

నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి, విలువలు, నిబద్ధతతో కూడిన జర్నలిజానికి మారుపేరుగా నిలిచిన పాత్రికేయులు, సంపాదకులు చక్రవర్తుల రాఘవాచారి. నిరంతరం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎనలేని సేవలు చేశారు. రాఘవాచారి స్వస్థలం వరంగల్ జిల్లా పాలకుర్తి మండలం శాతాపురం. 1939 సెప్టెంబరు 10న ఆయన జన్మించారు. నిబద్ధతత, విలువలతో కూడిన జర్నలిజానికి మారుపేరుగా నిలిచారు. తెలుగు పబ్లిక్ రచయితల్లో నిరుప మానమైన మేధావి చక్రవర్తుల రాఘవాచారి, తెలుగు, ఇంగ్లీష్ సంస్కృత భాషల్లో పండితులు. పాత్రికేయుడు, సీనియర్ జర్నలిస్ట్. 1972 నుండి 2005 వరకు విశాలాంధ్రలో సంపాదకుడిగా పనిచేశారు. ఆయన మూర్తీభవించిన నిజాయితీ పరుడు. ఆయన వృత్తిలోనూ, వ్యక్తిగత జీవితంలోనూ ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. సాంప్రదాయక బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. అయిదో ఏటి నుంచి ప్రబంధాలు, ప్రాచీన కావ్యాలు రామాయణ మహా భారతాలు చదివారు. ఆయనకు ఇంగ్లీష్, తెలుగు, ఉర్దూ నేర్పడానికి ముగ్గురు ఉపాధ్యాయులను నియ మించారు. సంస్కృతం నేర్చు కోవడానికి ఆయనను ఆంధ్ర ప్రాంతంలోని పొన్నూరు పంపించారు. వరంగల్ జిల్లా పాలకుర్తి మండలం శాతా పురం గ్రామంలో జన్మించిన రాఘవాచారి సికింద్రాబాద్ సమీపంలోని లాలాగూడ రైల్వే పాఠశాలలో 11వ ఏట అయిదో తరగతిలో చేరారు. 1953 నుంచి విశాలాంధ్ర చదవడం ప్రారంభించారు. నిజాం కళాశాలలో పి.యు.సి.లో చేరి, ఉస్మానియా విశ్వవిద్యాలయం 6వ ర్యాంకు సాధించారు. ఉస్మానియా విశ్వ విద్యాలయం ఇంజనీరింగ్ కాలేజీలో చేరారు. కానీ ఇంజనీరింగు రెండో సంవత్సరంలోకి వచ్చేటప్పటికి ఆయనకు చదువు మీద ఆసక్తి తగ్గింది. వరంగల్ వెళ్లి బీఎస్సీలో చేరారు. కమ్యూనిస్టు పార్టీ అనుబంధ విద్యార్థి సంఘంలో చేరారు. కళాశాల విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి పదవికి పోటీ చేసి అద్భుతమైన మెజారిటీతో గెలిచారు. పట్టభద్రుడైన తరువాత హైదరాబాద్ వచ్చి న్యాయశాస్త్రం చడివారు. అఖిల భారత విద్యార్థి సమాఖ్య ప్రతినిధిగా లా కళాశాల విద్యార్థి సంఘం అధ్యక్ష స్థానానికి పోటీ చేశారు. అప్పుడు విశ్వ విద్యాలయంలో ఎం.ఎ. ఇంగ్లిష్ చదువుతున్న ఎస్. జైపాల్ రెడ్డి వంటి వారు తీవ్రమైన వ్యతిరేక ప్రచారం చేసినా రాఘవాచారి అఖండ విజయం సాధించారు. న్యాయ శాస్త్రంలో పట్ట భద్రుడైన తరువాత ఎల్.ఎల్.ఎం. చేశారు. 1969–71 మధ్య ఆయన ఢిల్లీ నుంచి వెలువడే వామపక్ష అనుకూల ఇంగ్లీష్ పత్రిక విలేకరిగా పని చేశారు.1971లో ఆయన విజయవాడ వెళ్లి విశాలాంధ్రలో చేరారు. కొద్ది కాలానికే ఆ పత్రికకు సంపాదకుల య్యారు. 28 ఏళ్ల సుదీర్ఘ కాలం విశాలాంధ్ర సంపాదకులుగా ఉన్నారు. ఆయన సంపాదకీయాలు సూటిగా, స్పష్టంగా ఉండేవి. స్పష్టత, సంక్షిప్తత ఆయన శైలి. 'తెలుగు పత్రిక పరిణామం – ప్రయోగాలు – ప్రయోజనం' అన్న వ్యాసంలో తెలుగు పత్రికా రంగంలో వాడే భాషా ప్రామాణీకరణ జరగలేదని విచారం వ్యక్తం చేశారు. విజయ వాడ, ఇతర ప్రాంతాల.లోనూ ఉపన్యాసకుడిగా ఆయనను ఆహ్వానించే వారు. ఆయన మాటల్లో అడుగడుగునా వ్యంగ్యం తొణికిస లాడేది. ఆయన గొప్పవాడిగా కనిపించే ప్రయత్నం ఎన్నడూ చేయలేదు. మేధావిగా ఆయనకు ఎంత గుర్తింపు ఉన్నా ఎనిమిది పదుల వయసు నిండి నాకా, ఆయనతో మాట్లాడిన వారు ఎవరైనా ఆయన జ్ఞాన విస్తృతి చూసి ముచ్చట పడేవారు. నిబద్ధత కలిగి, విలువలకు జీవితాంతం కట్టుబడిన కమ్యూనిస్టుగా విజ్ఞానఖనిగా రాఘవాచారి పేరు గాంచారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడిగా విద్యార్థి ఉద్యమానికి ఆయన అందించిన సేవలు ఎనలేనివి. 30 ఏళ్ల పాటు విశాలాంధ్ర సంపాదకులుగా బాధ్యతలు నిర్వర్తించిన రాఘవాచారి, సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్‌గా, సీపీఐ జాతీయ కంట్రోల్ కమిషన్ సభ్యులుగా సేవలందించారు. 1972లో విశాలాంధ్ర ఎడిటర్‌గా బాధ్యతలు స్వీకరించిన రాఘవాచారి 2005 వరకు కొనసాగారు. రాఘవాచారి, హైదరాబాదులోని ఒక హాస్పిటల్‌లో చికిత్సపొందుతూ 2019, అక్టోబరు 28వ తేది తెల్లవారు జామున మరణించారు. తెలుగు పత్రికా రంగానికి ఆయన చేసిన సేవను తెలుగు ప్రజలు ఎప్పుడూ గుర్తించుకునే, ఉదాత్తమైన వ్యక్తిత్వం ఉన్న రాఘవాచారి నిస్సందేహంగా మేధావి.

# ప్రజా పాత్రికేయాన్ని కాపాడుకుందాం



పత్రికా స్వేచ్ఛ వదలరాని విలువైన ప్రత్యేక హక్కు అని గాంధీ అన్నారు. పత్రికా రంగం ప్రజాస్వామ్య నాల్గవ స్తంభం. మానవత్వ విలువల, సామాజిక బాధ్యతల, నైతిక పాత్రికేయత సమాజ నిర్మాణానికే మూలం. భారత జాతీయోద్యమంలో, స్వాతంత్ర్య సమరంలో, స్వేచ్ఛా సాధనలో, జాతీయ భావాల ప్రచారంలో, ఉద్యమాల నిర్మాణంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ప్రజా సమీకరణ, ఐక్యతలలో, బలమైన ప్రజాభిప్రాయ నిర్మాణంలో పత్రికా రంగం కీలకంగా కృషి చేసింది. ఈస్ట్ ఇండియా కంపెనీ పాలనలో, బ్రిటిష్ రాణి ప్రత్యక్ష ఏలుబడిలో బ్రిటిష్ ప్రభుత్వం పత్రికా స్వేచ్ఛపై అనేక పరిమితులు విధించింది. లండన్ నుండి ప్రచురించే పత్రికలు భారత స్వాతంత్ర్య పోరాట ఘటనలను వక్రీకరించాయి. స్వాతంత్ర్యం తర్వాత భారత రాజ్యాంగ అధికరణ 19, దాని ఉపాధికరణలు వాక్ స్వాతంత్ర్యం, భావ ప్రకటన, పత్రికా స్వేచ్ఛలను అందించాయి. జాతీయోద్యమంలో పాత్రికేయ కట్టడితో బాధలు పడిన భారత తొలి పాలకులు పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించ లేదు.

ప్రథమ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ పత్రికా స్వేచ్ఛను ప్రోత్సహించినట్లు, తనపై శంకర్స్ వీక్లీ విమర్శలను ఆహ్వానించినట్లు చరిత్ర చెపుతోంది. ప్రభుత్వ విధానాల విమర్శ వ్యక్తి విమర్శ కాదని, దిద్దుబాట్లకు అవకాశమిస్తుందని, దేశ నిర్మాణంలో అది అవసరమని నెహ్రూ ఉద్దేశం కావచ్చు.ఆర్ఎస్ఎస్ మతవాదయితే తానూ మతవాదినేనని వితండీకరించిన సోషలిస్టు జయప్రకాశ్ నారాయణ్, ప్రభుత్వానికి వ్యతిరేకంగా సైన్యాన్ని, పోలీసులను, ప్రజలను ఒక బహిరంగ సభలో రెచ్చగొట్టారు. రాజ్యాంగ అధికరణ 352(2) ప్రకారం ఇందిర ఆత్యయిక స్థితిని రుద్దారు. 25 జూన్ 1975 నుండి 21 మార్చి 1977 వరకు 21 నెలల పాటు సాగిన అత్యవసర స్థితి కాలంలో పత్రికా స్వేచ్ఛ హరించబడింది. పాత్రికేయులను జైళ్ళలో పెట్టారు. కాని సమాజాన్ని మతపరంగా చీల్చలేదు. వైదికవాదులను ముస్లిం, క్రైస్తవులపై ఉసిగొల్పలేదు. ఆధిపత్య వర్ణాధికారంతో అల్పసంఖ్యాకులను పరాయీకరించలేదు. ప్రపంచీకరణలో ఉత్పత్తి రంగాలు, జాతి సంపదలతో పాటు సేవలనూ ప్రైవేటీకరించారు. ఈ నేపథ్యంలో పాత్రికేయ విధానంపై పరిమితులు ప్రారంభమయ్యాయి.

వార్తా ప్రసారం ప్రభుత్వాధికారంగా మారింది. వార్తా ప్రసార వ్యవస్థలు అందులో ప్రవేశించరాదన్న భావం నిర్మించబడింది. అయినా నాటి ప్రభుత్వాలు క్రమం తప్పకుండా పత్రికా సమావేశాలను నిర్వహించేవి. నేటి పాలకులు అధికరణ 19ని తుంగలో తొక్కారు. పత్రికా సమావేశాల ఊసే లేదు.సంఘీయులు పాత్రికేయులను విదేశాల్లో కూడా అవమానించారు, దాడులు చేశారు. నిజాలను బయటపెట్టి, నిర్మొహమాటంగా ప్రశ్నించిన, దేశభక్త, సత్యశోధక, ప్రజాపాత్రికేయులు, నిర్వాహకులను పాలకులు నేర పరిశోధన సంస్థల దాడులకు గురి చేస్తున్నారు. తమను సమర్థించని పాత్రికేయుల కంప్యూటర్లను విచ్ఛిన్నం చేశారు. వాటిలో తప్పుడు సమాచారాలను ఎక్కించారు. దొంగ సాకులతో ప్రాథమిక సమాచార నివేదిక, విచారణలు లేని, బెయిలు అవకాశం లేని చట్ట వ్యతిరేక కార్యక్రమాల నిరోధక చట్టం (ఉపా) కింద వారిని నిర్బంధిస్తున్నారు. జైళ్ళలో కుక్కుతున్నారు. టెలిగ్రాఫ్ ఆంగ్ల దినపత్రిక సంపాదకుడు ఆర్. రాజగోపాల్, అంతర్జాల పత్రికలు వైర్ సంపాదకులు సిద్ధార్థ వరదరాజన్, న్యూస్ క్లిక్ సంపాదకులు ప్రబీర్ పురకాయస్థ, నిర్వాహకులు ముకేశ్ చక్రవర్తి మొదలగు వారు ఈ జాబితాలో ఉన్నారు.

అస్మత్ పాత్రికేయులకు అనుచిత ప్రయోజనాలు కల్పిస్తున్నారు. రిపబ్లికన్ టివి సంపాదకులు ఆర్ణబ్ రంజన్ గోస్వామి వీరిలో ప్రముఖులు. న్యాయస్థానాలు కూడా పాత్రికేయుల ప్రభుత్వ అనుబంధాన్ని బట్టి బెయిల్ నిర్ణయం తీసుకుంటున్నాయి. ఆర్ణబ్ గోస్వామి బెయిల్ కోసం ఒకేసారి కింది కోర్టు నుండి సుప్రీంకోర్టు దాకా అభ్యర్థనలు దాఖలు చేసినా న్యాయమూర్తులు అభ్యంతర పెట్టలేదు. పాత్రికేయులకు న్యాయం చేయడం న్యాయస్థానాల బాధ్యతన్నారు. బెయిల్ ఇచ్చి, ఆ తీర్పు ప్రతి అందినంత వరకు ఆగవద్దని, అంతర్జాల ప్రతి పైనే చర్య తీసుకొమ్మని ఆదేశించారు. ఉత్తరప్రదేశ్ హత్రాస్‌లో 19 ఏళ్ల దళిత బాలిక అగ్రవర్ణ సామూహిక అత్యాచార హత్యకు గురయ్యారు. ఆ సమాచార సేకరణకు వెళుతున్న కేరళ వాసి, ఢిల్లీ పాత్రికేయుడు సిద్దీక్ కప్పన్‌ను ఉపా చట్టం కింద అక్టోబర్, 2020 లో అరెస్టు చేసి మథుర జైళ్ళో పెట్టారు. జైల్లో ఆయనకు కోవిడ్ సోకినా బెయిల్ ఇవ్వలేదు. రెండేళ్ళ తర్వాత బెయిల్ ఇచ్చినా మరొక కేసులో జైల్లోనే ఉంచారు. 23 డిసెంబర్ 2022 న అలహాబాద్ హైకోర్టు బెయిల్ ఇచ్చింది. ఇద్దరు స్థానికుల రూ. లక్ష హామీ షరతు విధించింది. కేరళీయ, ఢిల్లీ పాత్రికేయునికి స్థానిక నగదు పూచీకత్తు సాధ్యమా?

ఈ రోజు 72% పత్రికలు, టివిలు న్యూస్– 18 పేరుతో ముకేశ్ అంబానీ వే. పత్రికా రంగంలో సంచలన మార్పులు తెచ్చిన రామోజీ రావు దిన పత్రికలు, టివిలు (ఈనాడు తెలుగు దినపత్రిక, ఈటివి తెలుగు తప్ప) ముకేశ్ అంబానీ సొంతం. కోల్‌కత పాత్రికేయురాలు రాధిక రాయ్, ఆమె భర్త ఆర్థిక నిపుణులు ప్రణయ్ రాయ్ 1984లో 24 గంటల ప్రసార స్వతంత్ర్య న్యూ ఢిల్లీ టివి (ఎన్‌డిటివి) ని స్థాపించారు. వార్తా ప్రసారాలపై ప్రభుత్వ గుత్తాధిపత్యాన్ని తెంచారు. నిష్పక్షపాత వార్తలను అందించారు. ప్రధాని మోడీ ఎన్‌డిటివికి ప్రకటనలు ఆపు చేయించారు. వ్యాజ్య వ్యూహం పన్నారు. వారి పత్రికా స్వేచ్ఛపై దాడి చేశారు. 2022 ఆగస్టులో బహుళ జాతి సంస్థ యజమాని మోడీ మిత్రుడు గౌతం అదానీ ఎన్‌డిటివిలో 29.18 % వాటాను కబ్జాచేశారు. నవంబర్‌లో మరో 8% వాటాను కొన్నారు. డిసెంబర్ లో రాయ్ దంపతుల నుండి 27.53% వాటాను మాయాజాలంతో సంపాదించారు. దీంతో ఎన్‌డిటివిలో అదానీ వాటా 64.71కి ఎదిగింది. మోడీ అనానుకూల, ప్రజానుకూల పాత్రికేయత మూతపడింది. పత్రికల సంపాదక ప్రమాణాల పెంపుకు, పత్రికా స్వేచ్ఛ రక్షణకు స్థాపించబడ్డ స్వతంత్ర సంస్థ భారత ఎడిటర్స్ గిల్డ్ కు మౌనమే మిగిలింది.

దేశంలో ప్రతి రాజకీయ పార్టీకి దినపత్రికలు, టివి ఛానళు ళ్ళున్నాయి. 2021 ఫిబ్రవరికి 900 అనుమతించిన ప్రైవేట్ ఉపగ్రహ ఛానళ్ళున్నాయి. ఇవి తమ యాజమాన్య కార్పొరేట్ సంస్థలకు, తమకు వాణిజ్య ప్రకటనలిచ్చిన సంస్థలకు, కార్పొరేట్ అనుబంధ ప్రభుత్వానికి అనుకూలంగా పని చేస్తాయి. ప్రజాస్వామ్యానికి, సమాజానికి ప్రజలు ఐదవ స్తంభం. ఈ రోజు ప్రజలు మతాధారంగా చీల్చబడ్డారు. పాలకులు మెజారిటి మతస్థులకు మతోన్మాదాన్ని ఎక్కించారు. వారి మెదళ్ళను అబద్ధాలతో, చారిత్రక వక్రీకరణలతో నింపారు. ఈ పనిలో పాలకవర్గ దళారీ సంస్థల ధృతరాష్ట్ర విశ్వవిద్యాలయం (వాట్స్యాప్‌లు) ప్రధాన పాత్ర పోషిస్తోంది. ఇప్పుడు పురుషుల క్రికెట్, నేరాలు, చలనచిత్ర ప్రముఖులు, రాజకీయులు పత్రికారంగ ప్రధాన అంశాలు. సామాన్యులకు, స్త్రీలకు, సామాజికంగా వెనక్కునెట్టబడ్డ వారికి స్థానం లేదు. నేటి పాలకులు రాబోయే ఎన్నికల్లో కూడా నెగ్గితే ప్రజాపాత్రికేయతకే కాదు, ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి, పేద ప్రజా బాహుళ్యానికి ముప్పు.సమాజ మార్పుకు పత్రికా రంగం తక్షణ స్వల్పకాలిక ఆయుధం. సత్యసేకరణ, వాస్తవ నివేదిక పాత్రికేయతకు ప్రధానం. పాత్రికేయతనూ, పాత్రికేయులనూ నేటి పాలకులు చీల్చారు. ప్రభుపక్ష పాత్రికేయులను ప్రయోజనాలతో ప్రోత్సహిస్తున్నారు. ప్రజాపాత్రికేయుల మీద ఊహించని రీతుల్లో విపరీతమైన వత్తిడి పెంచారు. స్వేచ్ఛగా నిజాలు రాయడానికి, పాలకపక్ష ప్రజాస్వామ్య, రాజ్యాంగ, ప్రజా వ్యతిరేక విధానాలను, భావజాల, సాంస్కృతిక దుర్మార్గాలను ప్రస్తావించడానికి అనేకులు జంకుతున్నారు. జనసామాన్యానికి అవసరమైన ప్రజా పాత్రికేయులను కాపాడుకోవలసిన బాధ్యత ప్రజాస్వామ్యవాదులందరిదీ. రాజ్యాంగమిచ్చిన పాత్రికేయ రక్షణకు ప్రజా సంఘాలు, పౌర హక్కుల వేదికలు, ప్రత్యామ్నాయ పార్టీలు కూడా పోరాడాలి.

చారిత్రక వక్రీకరణలతో నింపారు. ఈ పనిలో పాలకవర్గ దళారీ సంస్థల ధృతరాష్ట్ర విశ్వవిద్యాలయం (వాట్స్యాప్‌లు) ప్రధాన పాత్ర పోషిస్తోంది. ఇప్పుడు పురుషుల క్రికెట్, నేరాలు, చలనచిత్ర ప్రముఖులు, రాజకీయులు పత్రికారంగ ప్రధాన అంశాలు. సామాన్యులకు, స్త్రీలకు, సామాజికంగా వెనక్కునెట్టబడ్డ వారికి స్థానం లేదు. నేటి పాలకులు రాబోయే ఎన్నికల్లో కూడా నెగ్గితే ప్రజాపాత్రికేయతకే కాదు, ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి, పేద ప్రజా బాహుళ్యానికి ముప్పు. సమాజ మార్పుకు పత్రికా రంగం తక్షణ స్వల్పకాలిక ఆయుధం. సత్యసేకరణ, వాస్తవ నివేదిక పాత్రికేయతకు ప్రధానం. పాత్రికేయతనూ, పాత్రికేయులనూ నేటి పాలకులు చీల్చారు. ప్రభుపక్ష పాత్రికేయులను ప్రయోజనాలతో ప్రోత్సహిస్తున్నారు. ప్రజాపాత్రికేయుల మీద ఊహించనిరీతుల్లో విపరీతమైన వత్తిడి పెంచారు. స్వేచ్ఛగా నిజాలు రాయడానికి, పాలకపక్ష ప్రజాస్వామ్య, రాజ్యాంగ, ప్రజా వ్యతిరేక విధానాలను, భావజాల, సాంస్కృతిక దుర్మార్గాలను ప్రస్తావించడానికి అనేకులు జంకుతున్నారు. జనసామాన్యానికి అవసరమైన ప్రజా పాత్రికేయులను కాపాడుకోవలసిన బాధ్యత ప్రజాస్వామ్యవాదులందరిదీ. రాజ్యాంగమిచ్చిన పాత్రికేయ రక్షణకు ప్రజా సంఘాలు, పౌర హక్కుల వేదికలు, ప్రత్యామ్నాయ పార్టీలు కూడా పోరాడాలి.

## కొత్త డిస్కమ్ ఏర్పాటుకు ఆమోదం ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం




హైదరాబాద్: విద్యుత్‌శాఖలో మరో విద్యుత్ పంపిణీ సంస్థ డిస్కంను ఏర్పాటుకు తెలంగాణ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. మూడో డిస్కమ్‌కు సంబంధించిన మార్గదర్శకాలను బుధవారం విడుదల చేసింది. వ్యవసాయానికి, పేదల గృహాలకు 200 యూనిట్లు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలకు ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ పథకాల నిర్వహణ, అలాగే ప్రభుత్వ విద్యుత్ రంగాన్ని సంస్కరించడం ఈ డిస్కం ముఖ్య ఉద్దేశం. ఇప్పటికే ఉన్న తెలంగాణ సదరన్, నార్తర్న్ డిస్కమ్‌లతో పాటు ఈ కొత్త డిస్కం పనిచేయనుంది. దీనివల్ల విద్యుత్ పంపిణీ వ్యవస్థలో ఆర్థిక స్థిరత్వం, సంక్షేమ పథకాల అమలును మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకున్నారు. కొత్త డిస్కమ్ ఏర్పాటుపై గతంలోనే కేబినేట్‌లో నిర్ణయించారు. దీనిద్వారా విద్యుత్ వినియోగాన్ని లెక్క కట్టాలని చూస్తున్నట్లు తెలుస్తోంది.

# ఢిల్లీలోనే సీఎం రేవంత్ మకాం

**అక్కడే ఉండడంతో రాజకీయంగా చర్చలు**

హైదరాబాద్:తెలంగాణ సీఎం రేవంత్ హస్తినలో మూడు రోజుల నుంచి మకాం వేశారు. ముఖ్యమంత్రి ఢిల్లీ వెళ్ళడం కొత్తకాదు, పార్టీ పెద్దలు, కేంద్ర మంత్రుల్ని కలవడమూ కొత్త కాదు.. మరి ఇప్పుడే ఎందుకు ప్రత్యేకంగా అక్కడే ఉ ండిపోవడంపై సర్వత్రా చర్చ సాగుతోంది. ఫుట్‌బాల్ స్టార్ మెస్సీ హైదరాబాద్ టూర్ ముగిసిన వెంటనే సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటనకు వెళ్ళిపోయారు. మ్యాచ్ చూడ్డానికి వచ్చిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీతో కలిసి ఉప్పల్ స్టేడియం నుంచే నేరుగా ఢిల్లీ వెళ్ళిపోయారు. ఓట్‌చోరీ అంటూ 14న అక్కడ రామ్ లీలా మైదానంలో పార్టీ నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. పార్టీ ముఖ్యులతో కూడా భేటీ అయ్యారు. ఇక మంగళవారంనాడు సోనియాగాంధీ, ఇద్దరు కేంద్ర మంత్రులతో కూడా సమావేశమయ్యారు. అంతవరకు బాగానే ఉన్నా? సీఎం ఇన్ని రోజులు ఢిల్లీలో ఉండటం మీదనే రకరకాల అనుమానాలు, చర్చలు వస్తున్నాయి. వాస్తవానికి సోమవారం ఉదయమే ఆయన హైదరాబాద్ తిరిగి వస్తారని అంతా భావించారు. అలా కాకుండా మూడు రోజులు ఢిల్లీలో మకాం వేశారంటే?ఏదో జరిగిపోతోందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. అయితే రాహుల్ కూడా అక్కడ లేదు.



ఆయన జర్మనీ పర్యటనకు వెళ్లారు. సీఎం ఢిల్లీ టూర్‌కు ముందే మాట్లాడిన పీసీసీ అధ్యక్షుడు మహేష్‌గౌడ్ క్యాబినెట్ పునర్ వ్యవస్థీకరణకు కసరత్తు జరుగుతోందని ప్రకటించారు. దీంతో ఆ విషయమై సీరియస్‌గా వర్కౌట్ చేయడం కోసమే ముఖ్యమంత్రి ఇన్నాళ్ళు ఢిల్లీలో ఉన్నారా అన్నది కూడా అనుమానమే. ఇదే అయితే రాహుల్ ఉంటేనే ఇది ముందుకు సాగుతుంది. అదే సమయంలో మరిన్ని అనుమానాలు కూడా ఉన్నాయి . హైదరాబాద్ రవీంద్రభారతిలో సోమవారం నాడు దివంగత గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహావిష్కరణ జరిగింది. ఆ కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి వస్తున్నట్టు చెప్పారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం మూడు గంటల దాకా ఇదే మాట వినిపించింది. ఎస్పీ బాలు విగ్రహాన్ని సీఎం ఆవిష్కరిస్తారని అనుకున్నా కానీ జరగలేదు. రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్‌రావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ క్రమంలో సీఎం రాకపోవడానికి.. ఢిల్లీ మీటింగ్స్‌కు మించిన ప్రత్యేక కారణాలు వేరే ఉన్నాయా అన్న అనుమానాలు వస్తున్నాయి. ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహాన్ని రవీంద్రభారతిలో పెట్టడాన్ని వ్యతిరేకించారు కొందరు తెలంగాణ కవులు. రాష్ట్ర గీతంగా ఉన్న జయ జయ జయహే తెలంగాణ పాటను అప్పట్లో పాడటానికి ఎస్పీబీ నిరాకరించారని, అలాంటి గాయకుడి విగ్రహం ఇక్కడ ఎందుకంటూ.. పృధ్వీ లాంటి తెలంగాణా ఉద్యమకారులు అభ్యంతరం చెప్పారు. ఇది మెల్లిగా పెరిగి వివాదాస్పద స్థాయికి చేరుకుంది. అందుకే ఢిల్లీలో ఉన్న సీఎం రేవంత్ విగ్రహావిష్కరణకు డుమ్మా కొట్టారన్నది కొందరి విశ్లేషణ. రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రి శ్రీధర్ బాబును పంపించి తాను మాత్రం కావాలనే ఢిల్లీలో పార్టీ పెద్దలు, కేంద్ర మంత్రులతో షెడ్యూల్ పెట్టుకున్నారని అనుమానించే వాళ్ళు సైతం ఉన్నారు. మంగళవారంనాడు ఢిల్లీలో బిజీ షెడ్యూల్‌లోనే ఉన్నారు సీఎం. పార్టీ పెద్ద సోనియాగాంధీతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ని కలిసి రాష్ట్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకు సహకరించమని విజ్ఞప్తి చేశారు. మొత్తం 105 స్కూల్స్ పెట్టాలనుకుంటున్నందున వీటి కోసం తీసుకునే రుణాలను ఎఫ్‌ఆర్బీఎం నుంచి మినహాయించాలని నిర్మలను కోరారు సీఎం. తర్వాత కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కలిసి రాష్ట్రంలో ఐఐఎం ఏర్పాటుకు కావాల్సిన 200 ఎకరాల భూమిని గుర్తించామని చెప్పారు. అనుమతులు మంజూరు చేస్తే అవసరమైన వసతులు కల్పిస్తామని కూడా వివరించారు. ఇకపోతే బుధవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్‌కు వచ్చారు. ఆమెకు డిప్యూటి సిఎం భట్టి స్వాగతం పలికారు. షెడ్యూల్ ప్రకారం సిఎం రేవంత్ రెడ్డి స్వాగతించాలి. కానీ ఢిల్లీలోనే ఉండిపోవడంతో రాలేకపోయారు.

ఎవరి అనుమానాలు ఎలా ఉన్నా.. ఈ మూడ్రోజులు అక్కడే ఎందుకు మకాం వేశారన్న దానిపై అనుమానాలు కలుగుతూనే ఉన్నాయి.

## రాజేంద్రనగర్‌లో హైకోర్టు భవన నిర్మాణం

**పనుల పురోగతిని పరిశీలించిన స్పెషల్ చీఫ్ సెక్రటరీ**



హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం రాజేంద్రనగర్‌లో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న నూతన హైకోర్టు భవన నిర్మాణ పనులను రోడ్లు మరియు భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ పర్యటనలో ఆయనతో పాటు ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్లు రాజేశ్వర్ రెడ్డి, లింగారెడ్డి క్షేత్రస్థాయి ఇంజనీర్లు, కాంట్రాక్ట్ సంస్థ ప్రతినిధులు మరియు కన్‌స్టలెంట్లు పాల్గొన్నారు. పనుల పురోగతిని సమీక్షించిన అనంతరం, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సంబంధిత అధికారులకు మరియు సంస్థలకు కీలక ఆదేశాలను జారీ చేశారు. సుమారు రూ. 2583.00 కోట్లు వ్యయంతో 36.52 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మిస్తున్న హైకోర్టు భవనం రాష్ట్ర ఐకానిక్ బిల్డింగ్ లా ఉండాలని, అధికారులు అందుకు తగ్గట్టుగా మనసుపెట్టి పనిచేయాలని ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పనుల్లో జాప్యం కలగకుండా ఉండటానికి, కన్‌స్టలెంట్లు డ్రాయింగ్ షెడ్యూల్‌ను ముందుగానే అందించాలి. దీనివల్ల కాంట్రాక్ట్ సంస్థ అవసరమైన సిబ్బందిని, యంత్రాలను మరియు సామగ్రిని సిద్ధం చేసుకోవడానికి వీలవుతుంది. కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయాలని కాంట్రాక్ట్ సంస్థను ఆదేశించారు.'నుల పురోగతిపై శాఖా పరమైన అధికారులు కన్‌స్టలెంట్ మరియు కాంట్రాక్టర్‌తో తరచుగా సమీక్షా సమావేశాలు నిర్వహించాలని సూచించారు. జ్యుడీషియల్ అధికారుల సూచనల మేరకు సవరించిన ఎ÷–లాన్లను వెంటనే సిద్ధం చేసి అనుమతులు తీసుకోవాలని కన్‌స్టలెంట్లను ఆదేశించారు. అలాగే, జోన్ 2కి సంబంధించిన అటవీ శాఖ అనుమతులను త్వరితగతిన పూర్తి చేయాలని స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్ చీఫ్ ఇంజనీర్‌కు సూచించారు.

# ఆందోళనకరంగా రూపాయి పతనం !

రోజురోజుకూ రూపాయి పతనం ఆందోళన కలిగిస్తోంది. అదేపనిగా దిగుమతులు పెంచుకోవడం, ఎగుమతులు తగ్గడం వంటి కారాణాలకు తోడు అంతర్జీతాయ పరిణామాల నేపథ్యంలో రూపాయి దిగజారుతోంది. ప్రపంచ మార్కెట్లో మన వస్తువుల ఉత్పత్తులు పెరిగితేనే మన విదేశీ మారక నిల్వలు పెరగడంతో పాటు, రూపాయి బలపడగలదు. అయితే గత దశాబ్దకాలంతో పోలిస్తే రూపాయి విలువ వందశాతం పడిపోయింది. ఇప్పుడు డాలర్‌తో పోలిస్తే 91 రూపాయలకు చేరింది. ఇది మనకు గుదిబండగా మారినా పెద్దగా స్పందన రావడం లేదు. ఆర్థికవేత్తలు, ప్రభుత్వం దీనిపై సీరియస్‌గా దృష్టి సారించడం లేదా అన్న అనుమానాలు వస్తున్నాయి. ఫారెక్స్ మార్కెట్లో రూపాయి యథేచ్ఛగా దిగజారుతూనే ఉంది. మంగళవారం డాలర్ మారకంలో రూపాయి విలువ మరో 15 పైసలు క్షీణించి ఆల్‌టైమ్ కనిష్ఠ స్థాయి 90.93 వద్ద స్థిరపడింది. అంతకు ముందు ఇంట్రాడేలో 36 పైసలు క్షీణించి జీవితకాల కనిష్ఠ స్థాయి 91.14 వరకు కూడా దిగజారింది. కేవలం 10 ట్రేడింగ్ సెషన్లలోనే డాలర్ మారకం లో రూపాయి 90 నుంచి 91 స్థాయికి పడిపోయింది. కేవలం ఐదు సెషన్లలోనే 1 శాతం మేరకు నష్టపోయింది. డాలర్ బలహీనత, క్రూడాయిల్ ధరల తగ్గుదల సైతం రూపాయి పతనాన్ని నిలువరించలేకపోయాయి. బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 1.54 శాతం దిగజారి 59.63 డాలర్లకు దిగివచ్చింది. ప్రస్తుత పరిస్థితుల్లో ఈ నెలలోనే రూపాయి 92 కన్నా దిగజారవచ్చని ఫారెక్స్ ట్రేడర్లు అంచనా వేస్తున్నారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందానికి భారత్ చేసిన కొత్త ప్రతిపాదనలను స్వీకరించేందుకు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అంగీకరించలేదన్న వార్తలు రూపాయి మారకాన్ని ప్రభావితం చేశాయని ఫారెక్స్ ట్రేడర్లంటున్నారు. సరికొత్త ప్రతిపాదనలను భారత్ ఖరారు చేసే వరకు డీల్ నిలిచిపోయినట్టే అన్న భయాలు సెంటిమెంట్‌ను దెబ్బతీశా యి. మరోపక్క రూపాయి పతనాన్ని నిలువరించేందుకు ఆర్‌బీఐ జోక్యం చేసుకోకపోవడం వల్ల విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు నిధులు ఉపసంహరించడం మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టయింది.ఇదిలా ఉండగా 2027 జూన్ నాటికి రూపాయి 92–94 స్థాయికి దిగజారవచ్చని యాక్సిస్




బ్యాంక్ చీఫ్ ఎకనామిస్ట్ నీలకంఠ్ మిశ్రా అంచనా వేస్తున్నారు. అయితే రూపాయి ఎంత దిగజారినా మనం భయపడాల్సిందేమీ లేదన్నది ఆయన అభిప్రాయంగా ఉంది. మనం 68,500–69,000 కోట్ల డాలర్ల భారీ విదేశీ మారకపు నిల్వలతో అత్యంత శక్తివంతంగా ఉన్నామని ఆయన అన్నారు. ఈ ఏడాది డిసెంబరు 3వ తేదీ వరకు రూపాయి విలువ 5.1 క్షీణించిందని కేంద్రమంత్రి పంకజ్ వెల్లడించారు. రూపాయి విలువ ఇంతగా పడిపోవడానికి వాణిజ్య లోటే కారణమని ప్రభుత్వం చెబుతోంది. రూపాయి నిరంతర పతనం అంశాన్ని కొందరు సభ్యులు రాజ్యసభలో ప్రస్తావించగా ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదురి ఈ ప్రకటన చేశారు. ఈ ఏడాది రూపాయి విలువను వాణిజ్య లోటు, అమెరికాతో వాణిజ్య ఒప్పందం ప్రభావితం చేశాయని మంత్రి చెప్పారు. రూపాయి విలువ క్షీణత వల్ల ఎగుమతి రంగం పోటీ సామర్థ్యం పెరుగుతుందని ఆయన అన్నారు. ఇదే సమయంలో దిగుమతుల విలువ పెరగవచ్చని కూడా ఆయన అంగీకరించారు. రూపాయి విలువను మార్కెట్ నిర్ణయిస్తుందని, దానికి ఎలాంటి లక్ష్యాన్ని నిర్దేశించలేదని మంత్రి స్పష్టం చేశారు. అయితే రూపాయి కదలికలను ఆర్‌బీఐ నిరంతరం ట్రాక్ చేస్తున్నదని, ఆటుపోట్లు తీవ్రంగా ఉంటే అవసరమైన మేరకు జోక్యం చేసుకుంటుందని ఆయన చెప్పారు. అయితే డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకపు విలువ మరింత క్షీణించే అవకాశం ఉందని, అయితే దీనిపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కొందరు వాదిస్తున్నారు. ఫార్వర్డ్స్ మార్కెట్‌లో ఆర్‌బీఐ జోక్యం వల్ల సమస్య వస్తోందని, ఇంతకు ముందు రూపాయిని ఒక స్థాయికి కట్టడి చేయడం ఒక తప్పిదమని పేర్కొన్నారు. గతంలో చేసిన తప్పిదాలు ఇప్పటికీ వెంటాడుతున్నాయని తెలిపారు. ఇకపోతే ఇటీవలి కాలంలో అమెరికా తనకు గిట్టని దేశాలపై డాలర్‌తో బాదుతోంది. రష్యా, ఇరాన్, వెనెజువెలా దేశాలపై ఆర్థిక ఆంక్షలు విధించింది. డాలర్లు చిక్కకుండా చేసి, వాటి వ్యాపారాన్ని దెబ్బతీసింది. ఆ దేశాలను ప్రపంచ వాణిజ్యం నుంచి బయటికి పంపడానికి ఇదంతా చేసింది. రేపు తమకూ ఇలాంటి పరిస్థితే తలెత్తితే ఎలాగని ఇతర దేశాల్లో ఆందోళనతో కూడిన అనుమానం మొదలైంది. ఫలితంగా, డాలర్ మీద ఆధారపడటం తగ్గించి కొత్త మార్గాల్లో వాణిజ్యం చేసే ప్రయత్నం ఊపందుకొంటోంది. రష్యా కూడా చైనా, భారత్, కొన్ని ఆఫ్రికన్ దేశాల కరెన్సీలు, రూబుళ్లలో వ్యాపారం చేస్తోంది. భారత్ 30 దేశాలతో రూపాయితో జమలు, చెల్లింపులకు ఖాతాలు తెరచింది. అయితే రష్యాకు భారత్ చేసే ఎగుమతులకన్నా దిగుమతులే ఎక్కువ కావడంతో మన రూపాయలు రష్యన్ బ్యాంకుల్లో పేరుకుపోతున్నాయి. రష్యా భారత్ నుంచి ఎక్కువ దిగుమతులు చేసుకుంటే అవి ఖర్చయ్యేవి. కాకపోతే, ఆ రూపాయలతో భారత్‌లో పెట్టుబడులు పెట్టే అవకాశం ఉండటంతో, ఆ దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. భారత్ ఇతర దేశాలతో రూపాయలు, స్థానిక కరెన్సీల్లో వ్యాపారం మొదలుపెట్టింది. సింగపూర్, యుఏఈ, నేపాల్, భూటాన్‌లలో యూపీఐ చెల్లింపులు ఊపందుకుంటున్నాయి. ఒక్కసారిగా డాలర్లకు దూరం జరిగితే చమురు, ఇతర దిగుమతుల ధరలు పెరిగిపోయి సామాన్యులు ద్రవ్యోల్బణం బారిన పడతారు. అందుకే డాలర్ ఆధిపత్యాన్ని క్రమక్రమంగా వదిలించుకోవాలని ప్రపంచ దేశాలు చూస్తున్నాయి.ఈ క్రమంలో భారత్ కూడా బలమైన వాణిజ్యం దిశగా అడుగులు వేయాల్సి ఉంది. అంతకుముందే రూపాయిని బలోపేతం చేసుకుంటే మంచిది. ప్రపంచంలో ఇప్పటికీ 47శాతం లావాదేవీలకు డాలర్లనే ఉపయోగిస్తున్నారు. అందుకని, మరికొంత కాలం డాలర్ ఆధిపత్యం కొనసాగవచ్చు. ఆ తరవాత కూడా డాలర్ స్థానాన్ని ఏ ఒక్క దేశ కరెన్సీ ఆక్రమించకపోవచ్చు. స్థానిక కరెన్సీలు, డిజిటల్ కరెన్సీలు, బంగారం వాడకం పెరగవచ్చు.

## కాంగ్రెస్‌కు అనుకూలంగా పోలీసులు తీరు

**మండిపడ్డ బిఆర్ఎస్ ఎమ్మెల్యే సునీత**

**కుటుంబ సభ్యులుతో కలసి ఓటేసిన మాజీమంత్రి**



మెదక్: స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ నాయకులకు అనుకూలంగా పోలీసులు వ్యవహరిస్తూ బీఆర్ఎస్ మద్దతుదారుల సర్పంచ్ అభ్యర్థులు, కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేశారని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. బుధవారం స్థానిక ఎన్నికల సందర్భంగా స్వగ్రామమైన మెదక్ జిల్లా శివ్వంపేట మండలం గోమారం గ్రామంలో తన కుటుంబ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు పోలీసుల అండతో దౌర్జన్యాలకు పాల్పడుతూ ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్నారని మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండు సంవత్సరాలలో ఏ ఒక్క అభివృద్ధి పని చేయకపోగా.. గ్రామాల్లో ఓటర్లను మద్దతుదారులను లక్ష్యంగా చేసుకుని తమకు ఓటు వేయకపోతే సంక్షేమ పథకాలు నిలిపివేస్తామని కాంగ్రెస్ నాయకులు బెదిరింపులకు దిగుతున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇది ఎన్నికల నియమావళికి విరుద్ధమైన చర్యగా ఆమె విమర్శించారు. పోలీసులు గత రెండు మూడు రోజులుగా వ్యవహరిస్తున్న తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే, మండలంలోని బిజిలిపూర్ గ్రామంలో బీఆర్ఎస్ కార్యకర్త ఇంట్లోకి చొరబడి కొట్టడం అమానుషమని అన్నారు.అలాగే కొల్చారం మండలం రంగంపేట గ్రామంలో బీఆర్ఎస్ మాజీ జడ్పిటిసి ఇంట్లో లిక్కర్ అమ్ముతున్నారంటూ హడావుడి చేయడం రాజకీయ కక్షతో చేసిన చర్యగా ఆరోపించారు. నర్సాపూర్ మండలం రెడ్డిపల్లి గ్రామంలో నిన్న రాత్రి పోలీసుల పహారాలోనే డబ్బులు తీసుకువచ్చి లైట్లు ఆపేసి కాంగ్రెస్ నాయకులు డబ్బులు పంపిణీ చేశారని ఎమ్మెల్యే తీవ్రంగా మండిపడ్డారు. ఇలాంటి అక్రమాలకు పోలీసులు మౌనసాక్షిగా ఉండటం ప్రజాస్వామ్యానికి మచ్చగా పేర్కొన్నారు.ఈ ఘటనలపై వెంటనే ఉన్నతాధికారులు విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి రో÷–లడెక్కి ఉద్యమిస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకులు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు మెజారిటీ స్థానాలను కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వెంట జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ చంద్ర గౌడ్, బీఆర్ఎస్ నాయకులు సంతోష్ రెడ్డి, కుంట లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

## 20,21 తేదీల్లో రెండ్రోజలు ఉపరాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లను ఆరా తీసిన సిఎస్ రామకృష్ణారావు

హైదరాబాద్: భారత ఉప రాష్ట్రపతి సి.పీ. రాధాకృష్ణన్ హైదరాబాద్ లో



ఈనెల 20 ,21 తేదీల్లో పర్యటించనున్నారు. డిసెంబర్ 20 వ తేదీన శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కు చేరుకొని అక్కడ నుండి నేరుగా రామోజీ ఫిలిం సిటీ కి వెళ్తారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ ల జాతీయ సదస్సు ముగింపు కార్యక్రమంలో పాల్గొని అక్కడ నుండి లోక్ భవన్ లో రాత్రి బస చేస్తారు. 21 వ తేదీ ఉదయం కన్హా శాంతి వనంలో ఏర్పాటు చేసిన ప్రపంచ ధ్యాన దినోత్సవం కార్యక్రమంలో పాల్గొని అక్కడి నుండి శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌కు చేరుకొని న్యూఢిల్లీ తిరిగి వెళ్తారు. ఉప రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు సంబంధిత ఉన్నతాధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. బందోబస్తు ఏర్పాట్లు, ఉప రాష్ట్రపతి ప్రయాణించే మార్గంలో రహదారుల నిర్వహణ, ప్రోటోకాల్ తదితర ఏర్పాట్లపై సమీక్షించారు. ఉప రాష్ట్ర పతి పర్యటనకు ఏ విధమైన లోటు జరగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## పాత సామాన్ల డింపింగ్ అగ్నికి ఆహుతి

సిద్దిపేట: సిద్దిపేట జిల్లా అక్బర్‌పేట–భూంపల్లి మండల కేంద్రంలోని ఓ పాత ఇనుప సామాన్ల డంపింగ్ యార్డులో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. డంపింగ్ యార్డులో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో.. రూ.లక్షల విలువైన వస్తువులు అగ్నికి ఆహుతయ్యాయి. నిల్వ ఉంచిన ప్లాస్టిక్ వస్తువులకు మంటలు అంటుకొని క్షణాల్లో ఉవ్వెత్తున ఎగసిపడ్డాయి. దీంతో పరిసర ప్రాంతాల ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ప్రమాదంపై సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ÷ర్ఇరజిన్లతో హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## ప్రధాని నరేంద్ర మోదీకి అరుదైన గౌరవతం

**ఇథియోపియా దేశ అత్యున్నత పురస్కారం ప్రదానం**

న్యూఢిల్లీ: భారత ప్రధాని నరేంద్ర మోదీకి ఇథియోపియా దేశ అత్యున్నత పురస్కారం వరించింది. అదిస్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్‌లో మంగళవారం జరిగిన ఓ కార్యక్రమంలో ఆ దేశ ప్రధాని డాక్టర్ అబి అహ్మద్ అలీ.. 'ది గ్రేట్ ఆనర్ ఆఫ్ నిషాన్ ఆఫ్ ఇథియోపియా' అవార్డుతో మోదీని సత్కరించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ స్పందిస్తూ.. భారతీయులందరి తరఫునా ఈ అవార్డు స్వీకరిస్తున్నానన్నారు. భారత్–ఇథియోపియా బంధాలను పటిష్ఠం చేసేందుకు సహకరించిన ఎందరో భారతీయులకు ఇది గుర్తింపు అభివర్ణించిన మోదీ.. ఆ దేశ ప్రధాని అబీ అహ్మద్ అలీకి కృతజ్ఞతలు తెలిపారు. మోదీ.. తన తొలి ద్వైపాక్షిక పర్యటనలో భాగంగా ఇథియోపియా రాజధాని అదిస్ అబాబా చేరుకున్నారు. అంతకముందు.. విమానాశ్రయంలో ఆయనకు అబీ అహ్మద్ అలీ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇరు దేశాల ప్రధానుల మధ్య పరస్పర ప్రయోజనకర విస్తృత స్థాయి ద్వైపాక్షిక చర్చలు జరిగాయి. థియోపియాకు వెళ్లడానికి ముందు జోర్డాన్ దేశంలో పర్యటించారు మోదీ. ఆ దేశ రాజధాని అమ్మాన్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్నారు. రానున్న ఐదేళ్లలో భారత్–జోర్డాన్ ద్వైపాక్షిక వాణిజ్య బంధాన్ని రెట్టింపు చేసి 500 కోట్ల డాలర్ల స్థాయికి చేరుకునేలా ప్రయత్నం చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.

## రెండేళ్లుగా గ్రామాల్లో అభివృద్ధి శూన్యం

**ఓటేసిన మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి**

మహబూబ్‌నగర్: అధికార పార్టీ ఎన్ని ఇబ్బందులు పెట్టిన బీఆర్ఎస్ అభ్యర్థులు తెగించి కొట్లాడుతున్నారని, మూడో విడతలలో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు గెలుపు ఖాయమని దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం భూత్పూర్ మండలం అన్నసాగర్ గ్రామంలో కుటుంబ సభ్యులతో కలిసి ఆయన ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండేళ్ల కాలంలో గ్రామాలు అభివృద్ధి చెందలేదని పేర్కొన్నారు. రెండేళ్లుగా ప్రజలు అవకాశం కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యేల సొంత గ్రామంలో కాంగ్రెస్ ఓటమి పాలవుతుండడంతో కాంగ్రెస్ సర్పంచును గెలిపిస్తేనే నిధులు మంజూరు చేస్తామని అనేక చోట్ల ఎమ్మెల్యేలు ఓటమితో ఫ్రస్టేషన్‌తో మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు.ఎమ్మెల్యే నియోజకవర్గంలో అందరికీ ప్రజా ప్రతినిధిగా ఉంటారని, అభివృద్ధి, సంక్షేమంలో ప్రజలను సమానంగా చూడాలన్నారు. సీఎం జిల్లా నుంచి ఉన్నప్పటికీ ఆశించినంత అభివృద్ధి జరగడం లేదని ఆరోపించారు. రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం సాధిస్తుందని వెల్లడించారు.

## మైలార్‌దేవ్‌పల్లిలో ఇన్నోవా కారు బీభత్సం

**ఒకరు మృతి..తండ్రీ కొడుకులకు తీవ్ర గాయాలు**

హైదరాబాద్: నగరంలోని మైలార్‌దేవ్‌పల్లిలో ఇన్నోవా కారు బీభత్సం సృష్టించింది. ఫుట్‌పాత్‌పై నిద్రిస్తున్న వారిపైకి కారు దూసుకెళ్లడంతో ఒకరు మరణించగా, తండ్రీ కొడుకులు తీవ్రంగా గాయపడ్డారు.బుధవారం తెల్లవారుజామున 5 గంటల సమయంలో వేదంగా దూసుకొచ్చిన ఇన్నోవా కారు అదుపుతప్పి దుర్గానగర్ వద్ద ఓ షెడ్డులోకి దూసుకెళ్లిది. దీంతో అందులో నిద్రిస్తున్న వారిపైనుంచి వెళ్లింది. ఈ ప్రమాదంలో దీపక్ (25) అనే యువకుడు అక్కడికక్కడే మృతిచెందాడు. అతని తండ్రి ప్రభుమహరాజ్ (60), సత్తునాథ్ (27) తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను ఉస్మానియా దవాఖానకు తరలించారు. బాధితులు మధ్యప్రదేశ్‌కు చెందిన వారిగా గుర్తించారు. శంషాబాద్ నుంచి సంతోశ్‌నగర్ వైపు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. కాగా, ప్రమాదానికి కారణమైన కారులో ముగ్గురిని అదుపులోకి తీసుకున్నామని, మరో ముగ్గురు పరారీలో ఉన్నారని వెల్లడించారు.

## రాజధాని కాలుష్యంపై ఆందోళన

**50శాతం వర్క్ ఫ్రమ్ హోమ్‌కు సర్కార్ ఆదేశం**

న్యూఢిలీ దేశ రాజధాని ఢిల్లీ కాలుష్య కోరల్లో చిక్కుకుని అల్లాడిపోతోంది. శీతాకాలం కావడంతో ఢిల్లీలో వాయు కాలుష్య సంక్షోభం తలెత్తింది. గత కొన్ని రోజులుగా వాయు కాలుష్యం ప్రమాదకరస్థాయిలో నమోదవుతోంది. ఏక్యూఐ లెవెల్స్ 400కిపైనే నమోదవుతున్నాయి. దీంతో ప్రజలు పలు ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో కాలుష్య కట్టడికి ప్రభుత్వం కఠిన నిబంధనలు అమలు చేస్తోంది. ఇప్పటికే పలు ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. నగరంలోని అన్ని సంస్థలకు 50శాతం వర్క్ ఫ్రమ్ హోమ్‌ను తప్పనిసరి చేసింది.

ఢిల్లీ ప్రభుత్వం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. నగరంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు తప్పనిసరిగా 50 శాతం వర్క్ ఫ్రమ్ హోమ్ పద్ధతిలో పనిచేయాలని ఆదేశించింది. ఈ ఆదేశాలను ఉల్లంఘించిన వారికి జరిమానాలు విధిస్తామని కూడా హెచ్చరించింది. అంతేకాదు, కాలుష్య నిరోధక ఆంక్షల కారణంగా పని కోల్పోయిన రిజిస్టర్డ్ నిర్మాణ కార్మికులకు రూ. 10,000 పరిహారం అందించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. రాజధాని ఢిల్లీలో కాలుష్యం కట్టడిపై అక్కడి ట్రిపుల్ ఇంజిన్ సర్కారు చేతులెత్తేసింది. రోజురోజుకూ దిగజారుతున్న కాలుష్య ప్రమాణాలపై బీజేపీ మంత్రి మంజీందర్ సింగ్ మంగళవారం ప్రజలకు క్షమాపణ చెప్పారు. కాలుష్య కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్న మాట వాస్తవమేనని అంగీకరించిన ఆయన, ఆ తప్పునకు మాత్రం మునుపటి ఆప్ ప్రభుత్వమే కారణమని

ఆరోపించారు. కేవలం 9,10 నెలల్లో కాలుష్య స్థాయిని తగ్గించడం సాధ్యం కాదన్నారు. ఢిల్లీలో కాలుష్యం నేపథ్యంలో ఇక నుంచి పొల్యూషన్ అండర్ కంట్రోల్ సర్టిఫికెట్ (ఖజఅఅ)ని చూపిన వాహనదారులకే ఇంధనం నింపాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# భోజనం చేశాక తాగితే షుగర్ కంట్రోల్

నేటి కాలంలో చాలా మంది షుగర్‌తో బాధపడుతున్నారు. ఈ సమస్యని తగ్గించుకోవాలంటే కొన్ని ఆయుర్వేద మార్గాలను ఫాలో అవ్వాల్సిందే. అలాంటి కొన్ని టిప్స్ గురించి తెలుసుకుందాం.

బాడీలో చక్కెర, ఇన్సులిన్ పెరిగిపోవడమే డయాబెటిస్ అనే సమస్య. మీరు సరైన డైట్, మెడిసిన్, హెల్దీ డైట్ ఫాలో అయితే, ఈ సమస్యని అదుపులో ఉంచుకోవచ్చు. షుగర్ ఉన్నవారు వారి డైట్‌పై దృష్టి సారించాలి. కొన్ని ఫుడ్స్ మాత్రమే తీసుకోవాలి. డైటీషియన్ ప్రకారం.. షుగర్‌ని కంట్రోల్ చేసేందుకు డైటీషియన్ షీనమ్ మల్హోత్రా కొన్ని టిప్స్‌ని తన ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసుకున్నారు. ఈ ఇంటి చిట్కాలని ఫాలో అయితే షుగర్ కంట్రోల్ అవుతుందని ఆమె చెబుతున్నారు. మరి అవేంటో తెలుసుకోండి.

మెంతి నీరు.. షుగర్‌ని కంట్రోల్ చేయడంలో మెంతులు బాగా పనిచేస్తాయి. ఈ నీటిలో







కార్బోహైడ్రేట్స్, చక్కెర శోషణని కంట్రోల్ చేయడంలో హెల్ప్ చేస్తాయి. చక్కెర స్థాయిలు పెరగకుండా చేస్తాయి. షుగర్ కంట్రోల్ చేయడానికి ఏం చేయాలంటే ముందుగా రాత్రి పడుకునే ముందు ఓ టేబుల్ స్పూన్ మెంతులని గ్లాసు నీటిలో నానబెట్టి ఆ నీటిని ఉదయాన్నే ఖాళీ కడుపుతో రాయాలి. దీని వల్ల డయాబెటిస్ కంట్రోల్ అవుతుంది.

గోధుమ పిండి బదులు.. సాధారణంగా షుగర్ ఉన్నవారు సాధారణ పిండితో చేసిన వంటలు తినే బదులు రాగులు, జొన్నలు, కొర్రలు వంటి తృణధాన్యాలతో తయారు చేసిన పిండిని వాడాలి. దీని వల్ల ఫైబర్ అందుతుంది. ఇందులో గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుంది.

యాంటీ డయాబెటిక్ పౌడర్.. అదే విధంగా, ఓ బెస్ట్ పౌడర్ గురించి చెబుతున్నారు డైటీషియన్. అదేంటంటే.. సోంపు, వాము, జీలకర్రలని సమాన పరిమాణంలో తీసుకుని డ్రై రోస్ట్ చేసి పౌడర్‌లా చేయాలి. దీనిని ఏయిర్ టైట్ గాజు కంటెయినర్‌లో స్టోర్ చేసుకోవచ్చు. ఈ పౌడర్‌ని రోజూ భోజనం చేశాక ఓ గ్లాసు గోరువెచ్చని నీటిలో ఓ స్పూన్ పరిమాణంలో కలిపి తాగాలి. ఇలా చేయడం వల్ల చాలా వరకూ షుగర్ లెవల్స్ కంట్రోల్ అవుతాయి. వీటిని ఫాలో అయ్యే ముందు.. షుగర్ కంట్రోల్ అయ్యే ముందు ఈ ఆయుర్వేద పదార్థాలను తీసుకునే ముందు మీరు ఓ సారి డాక్టర్‌ని కలవడం చాలా ముఖ్యం. మీరు ఏదైనా ఆహార పదార్థాలను డైట్‌లో చేర్చే ముందు డాక్టర్‌ని సంప్రదించాలి.



# ఈ జ్యూస్ తాగితే.. నొప్పులు తగ్గుతాయ్..!

నోని పండు.. దీనిని వామిట్ ఫ్రూట్ అని కూడా అంటారు. తెలుగులో దీన్ని తొగరు పండు అని పిలుస్తారు. నోని పండు చూడటానికి బంగాళాదుంప ఆకారంలో, పసుపు, లేత ఆకుపచ్చ రంగులో ఉంటుంది. దీని లోపల చిన్నచిన్న గింజలు ఉంటాయి. గతంలో ఈ పండు గురించి చాలామంది తెలియదు. దీని ఔషధ గుణాలు, పోషక విలువలు తెలుసుకున్న తర్వాత.. తెలుగు రాష్ట్రాల్లో చాలా చోట్ల దీన్ని పండిస్తున్నారు. నోని పండు ఔషధాల గని. ఈ పండులో విటమిన్ సి, బయోటిన్, ఫోలేట్, విటమిన్ ఇ, మొక్కల ఆధారిత ఫ్లేవనాయిడ్లు, యాంటీఆక్సిడెంట్ లక్షణాలతో కూడిన ఆర్గానిక్ యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి.



జీవక్రియ మెరుగుపడుతుంది.. నోని పండ్లలో కేలరీలు తక్కువగా ఉంటాయి. ఇది ఫైటో న్యూట్రియెంట్ల స్టోర్ హౌస్, ఇవి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లుగా పనిచేస్తాయి. ఇవి శరీరంలోని వివిధ జీవరసాయన ప్రతిచర్యలకు ఆహారాన్ని శక్తిగా మార్చడం ద్వారా సరైన జీవక్రియను సంరక్షించడంలో సహాయపడతాయి. హానికరమైన ఫ్రీ రాడికల్స్‌ను తొలగించడంతోపాటు ఆరోగ్యకరమైన కణాలను ఆక్సీకరణం మరియు దెబ్బతినకుండా కాపాడతాయి. వ్యాయామానికి ముందు.. నోని జ్యూస్ తాగితే శరీరానికి పుష్కలంగా శక్తి అందుతుంది. శక్తి స్థాయిలను పెంచుతుంది, కండర కణాలు అరిగిపోకుండా కాపాడుతుంది.



ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఇవి పాటించడం వల్ల ఫలితాలు అనేవి వ్యక్తిగతం మాత్రమే. వీటిని పాటించే ముందు డైటీషియన్‌ని సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.

కీళ్ల నొప్పులు తగ్గిస్తుంది.. రుమటాయిడ్ ఆర్థరైటిస్, గౌట్, ఆస్టియోపోరోసిస్ వంటి సమస్యల్లో కీళ్ల నొప్పులను తగ్గించడానికి నోని జ్యూస్ అద్భుతంగా పనిచేస్తుంది. రోజూ ఒకటి నుంచి రెండు గ్లాసుల నోని జ్యూస్ తాగితే.. బంధన కణజాలం వశ్యత మెరుగుపడుతుంది. దీనిలోని యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు.. వాపును తగ్గించి నొప్పి నుంచి ఉపశమనం ఇస్తాయి.



గుండెకు మంచిది.. నోని పండ్లలో.. పొటాషియం సమృద్ధిగా ఉంటుంది. ఇది హైపర్‌టెన్షన్‌ను తగ్గించడానికి, రక్తపోటును కంట్రోల్‌లో ఉంచడానికి, ఎలక్ట్రోలైట్ సమతుల్యతను కాపాడుకోవడానికి, శరీరంలోని రక్త నాళాలు, రక్త ప్రసరణను ఆరోగ్యంగా ఉంచడానికి పొటాషియం సహాయపడుతుంది. నోని జ్యూస్‌లోని యాంటీఆక్సిడెంట్లు, పాలీఫెనాల్స్ చెడు కొలెస్ట్రాల్, సి-రియాక్టివ్ ప్రోటీన్ స్థాయిలను తగ్గిస్తాయి. ఇవి రక్తంలో మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతాయి. అథెరోస్క్లెరోసిస్, హృదయ సంబంధ వ్యాధులు, ఇతర గుండె సమస్యల ముప్పును తగ్గిస్తాయి.

ఇమ్యూనిటీ పెంచుతుంది.. నోని పండులో విటమిన్ సి సమృద్ధిగా ఉంటుంది. విటమిన్ సి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. ఇది ఇమ్యూనిటీని మెరుగుపరుస్తుంది, ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తుంది. విటమిన్ తరచుగా వచ్చే జ్వరం, దగ్గు, జలుబు అలాగే సీజనల్ ఇన్‌ఫెక్షన్లు, మధుమేహం, గుండె జబ్బులు, క్యాన్సర్, డిమెన్షియా, ఊపిరితిత్తుల శ్వాసకోశ వైకల్యాలు వంటి దీర్ఘకాలిక వ్యాధులను నివారించడంలో సహాయపడుతుంది. . నోనిలో కెరోటినాయిడ్ యాంటీఆక్సిడెంట్లు కూడా ఉంటాయి. ఇవి శరరీరం నుంచి ఫ్రీ రాడికల్స్‌ను తొలగిస్తాయి. శారీరక దృఢత్వం, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి.

ఆరోగ్యకరమైన చర్మం, జుట్టు అందిస్తుంది.. నోని పండులో విటమిన్ సి, బయోటిన్, జింక్, కాపర్, సెలీనియం, ఫైటోన్యూట్రియెంట్స్ వంటి పోషకాలు.. చర్మ ఆకృతిని రియాక్టివేట్ చేస్తాయి, జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. నోని జ్యూస్‌లో యాంటీఆక్సిడెట్స్, యాంటీమైక్రోబియల్ గుణాలు శరీరాన్ని డిటాక్స్ చేస్తాయి. వృద్ధాప్య ఛాయలను ఆలస్యం చేస్తాయి. ఇవి కొల్లాజెన్ సంశ్లేషణను పెంచుతాయి. మొటిమలు, మచ్చలను నయం చేస్తాయి. చర్మ ఛాయను మెరుగుపరుస్తాయి.



# ఉదయం పూట ఈ గ్రీన్ స్మూతీ తాగితే..



మనం ఆరోగ్యంగా ఉండటానికి.. సమతుల్య ఆహారం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, ప్రశాంతమైన నిద్ర చాలా కీలకం. ముఖ్యంగా.. మన ఆరోగ్యాన్ని రక్షించుకోవడానికి పోషకాహారం ఎంతో అవసరం. ఈ క్రమంలో– ప్రత్యేకించి ఉదయాన్నే మనం తీసుకునే ఆహారం విషయంలో జాగ్రత్తగా ఉండాలి. ఉదయం పూట మన డైట్‌లో పోషకాహారంపై శ్రద్ధ వహించాలని నిపుణులు సూచిస్తున్నారు. మీరు ఉదయం పూట ఈ హెల్తీ స్మూతీ తాగితే.. అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. ఈ హెల్తీ స్మూతీ ఎలా తయారు చేసుకోవాలి, ఆరోగ్య ప్రయోజనాల గురించి ఈ స్టోరీలో చూద్దాం.

కావలసిన పదార్థాలు..

లెట్యూస్ ముక్కలు – అరకప్పు, పాలకూర – అరకప్పు, వాము ఆకులు – అరకప్పు, అవిసె గింజలు – 2 టీస్పూన్లు, సబ్జా గింజలు – 2 టీస్పూన్లు, అరటిపండు ముక్కలు – అరకప్పు, కొబ్బరి నీళ్లు – కప్పు, ఇలా తయారు చేసుకోండి..

ముందుగా గింజలన్నింటినీ కొబ్బరి నీళ్లలో 10 నిమిషాల పాటు నానబెట్టాలి. ఈ లోపు ఆకుకూరలన్నీ శుభ్రం చేసి పెట్టుకోవాలి. ఆ తర్వాత పైన పేర్కొన్న పదార్థాలన్నీ మిక్సీ జార్‌లో వేసి బ్లెండ్ చేయండి. అంతే టేస్టీ.. హెల్తీ.. స్మూతీ రెడీ అవుతుంది.

లెట్యూస్‌లో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. దీనిలోని విటమిన్లు శరీరంలో ఇన్ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి. దీనిలో క్యాలరీలు తక్కువగా ఉంటాయి, యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. దీనిలో విటమిన్ ఏ, కె గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. బరువును కంట్రోల్‌లో ఉంచుతాయి. లెట్యూస్‌లోని జీక్సంతిన్, లుటిన్ కళ్ల ఆరోగ్యాన్ని రక్షిస్తాయి, కంటి చూపును మెరుగుపరుస్తాయి. లెట్యూస్‌లోని విటమిన్ కొల్లాజెన్ ఉత్పత్తిలో తోడ్పతాయి (ఎముక నిర్మాణంలో మొదటి దశ). విటమిన్ %ఖ% మృదులాస్థి, బంధన కణజాలాలను నిర్మించడంలో సహాయపడుతుంది.







లెట్యూస్‌లోని పదార్థాలు.. మెదడులోని న్యూరానల్ సెల్ మరణాన్ని నియంత్రిస్తాయని అధ్యయనాలు చెబుతున్నాయి. పాలకూర కంటి ఆరోగ్యానికి ఎంతో మంచిది. ఇందుకు ఈ ఆకుకూరలోని 'ఎ', 'సి', 'కె'.. విటమిన్లే కారణం. యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా లభించే వాము ఆకులు జీర్ణశక్తిని పెంచడానికి, వాపును తగ్గించడానికి దోహదం. అవిసె గింజల్లోని ఒమెగా– 3 ఫ్యాటీ యాసిడ్స్ బ్రెస్ట్‌క్యాన్సర్, ప్రొస్టేట్ క్యాన్సర్ ముప్పును తగ్గిస్తాయని తాజా అధ్యయనాలు చెబుతున్నాయి. సబ్జా గింజల్లో అధికంగా ఉండే ప్రొటీన్, ఫైబర్ పదార్థం బరువు తగ్గడంలో సహకరిస్తాయి. శరీరం కోల్పోయిన తేమను తిరిగి అందించడంలో కొబ్బరి నీళ్లు ముఖ్య పాత్ర పోషిస్తాయి. అలాగే రక్తపోటును అదుపులో ఉంచుకోవడానికి, మూత్రపిండాల్లో రాళ్లు రాకుండా కొబ్బరి నీళ్లు తోడ్పడతాయి.

# ఈ జ్యూస్ తాగితే జుట్టు పొడుగ్గా పెరుగుతుందట..









నేటి కాలంలో జుట్టు సమస్యలు చాలా కామన్ అయిపోయాయి. జుట్టు రాలడం, చిట్లడం ఇలాంటి సమస్యలని దూరం చేసి జుట్టు పొడుగ్గా పెరగాలంటే టిప్స్ పాటించడంతో పాటు హెల్దీ డైట్ కూడా చాలా ముఖ్యం. ఇది ఆరోగ్యాన్ని పెంచడంతో పాటు జుట్టు ఆరోగ్యాన్ని కూడా కాపాడుతుంది. అలాంటి హెల్దీ డైట్‌లో ఓ డ్రింక్ గురించి తెలుసుకోండి. అదే ఎబిసిజి జ్యూస్. ఆ జ్యూస్ ఏంటి. దీని గురించి పూర్తి వివరాలు ఏంటో తెలుసుకోండి.

ఏబీసీజీ జ్యూస్.. ఏబీసీజీ జ్యూస్‌లో జుట్టు పెరుగుదలని పెంచే గుణాలు ఉన్నాయి. అసలు ఏబీసీజీ జ్యూస్ అంటే.. ఏ అంటే ఆపిల్, బీ అంటే బీట్‌రూట్, సీ అంటే క్యారెట్, జీ అంటే జింజర్.. ఈ నాలుగింటిని కలిపి జ్యూస్‌లా తయారు చేస్తారు. ఈ జ్యూస్‌లో జుట్టుని పెంచే విటమిన్స్, యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి.

ఎలా చేయాలంటే..

ముందుగా ఓ యాపిల్, ఓ బీట్‌రూట్, ఓ క్యారెట్, చిన్న అల్లం ముక్క వీటన్నింటిని బాగా కడిగి పీల్ చేయాలి. తర్వాత చిన్న చిన్న ముక్కలుగా కట్ చేయాలి. ఈ ముక్కల్ని మిక్సీ జార్‌లో వేసి పేస్టులా రుబ్బాలి. మరీ చిక్కగా ఉంటే నీరు పోసి మిక్సీ పట్టాలి. తర్వాత స్ట్రైనర్ చేయాలి.

నిమ్మరసం.. వడపోసిన జ్యూస్‌లో మీకు ఇష్టం అనుకుంటే నిమ్మరసం కలపాలి. ఇందులో విటమిన్ సి ఎక్కువగా ఉంటే ఇది శిరోజాల ఆరోగ్యానికి మేలు చేస్తుంది. కాబట్టి, కలిపి హ్యాపీగా తాగొచ్చు.

ఉసిరి పొడి.. ఈ జ్యూస్‌ని మరింత హెల్దీగా చేయాలంటే ఇందులో కొద్దిగా ఉసిరి పొడిని కలపాలి. ఉసిరిలోని గుణాలు జుట్టు పెరుగుదలని ప్రోత్సహిస్తాయి.

తాగే ముందు.. ఈ జ్యూస్ హెల్దీ అయినప్పటికీ వీటి ప్రయోజనాలు వ్యక్తి నుండి వ్యక్తికి మారుతుంటాయి. కాబట్టి, తాగే ముందు ఎక్స్‌పర్ట్స్ సలహా తీసుకోవడం మంచిది.

# బరువు తగ్గడంతో పాటు మజిల్స్ పెరుగుతాయి..



మగవారు ఎక్కువగా తమ కండరాలని పెంచుకోవాలనుకుంటారు. వారు కచ్చితంగా తినాల్సిన ఫుడ్స్ ఏంటో ఇప్పుడు తెలుసుకోండి. ఈ ఫుడ్స్ తింటే బరువు తగ్గడంతో పాటు మజిల్స్ పెరుగుతాయి.. మజిల్స్ పెరగాలంటే కేవలం నాన్ వెజ్ మాత్రమే తినాలనే అపోహ చాలా మందికి ఉంటుంది. అలా కాకుండా వెజ్‌లో కూడా కొన్ని ఫుడ్స్ మజిల్స్‌ని పెంచుతాయి. మజిల్స్‌ని పెంచడంలో వర్కౌట్ ఎంత ముఖ్యమో, ఫుడ్ కూడా కీ రోల్ పోషిస్తుంది. అయితే, వెజిటేరియన్స్ ఏ ఫుడ్స్ తింటే మజిల్స్ పెరుగుతాయో తెలుసుకోండి.

నట్స్.. నట్స్‌లో కూడా ప్రోటీన్స్ ఎక్కువగా ఉంటాయి. కాబట్టి, బాదం, వాల్‌నట్స్ శరీరానికి అవసరమైన ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ ఎక్కువగా ఉంటాయి. కాబట్టి, వర్కౌట్‌కి ముందు రోజూ కొన్ని నట్స్ తింటే కండరాల బలం, పెరుగుదలని మెరుగ్గా చేస్తుంది.



పెరుగు.. డైటలో ఉన్నవారికి పెరుగు కూడా మంచి ఫుడ్. ఇందులో ప్రోటీన్ కూడా ఉంటుంది. రోజూ ఉదయాన్నే పెరుగు తింటే ప్రో బయోటిక్ లక్షణాలు ఆరోగ్యాన్ని మెరుగ్గా చేస్తాయి. కండరాల పెరుగుదలని పెంచుతాయి. దీంతో కండర ద్రవ్యరాశిని పెంచుతుంది. క్వినోవా.. క్వినోవా తింటే బరువు తగ్గేందుకు హెల్ప్ చేస్తుంది. ఈ ఫుడ్ బాడీ బిల్డర్స్‌కి చాలా మంచిది. క్వినోవాలో ప్రోటీన్, ఐరన్, మెగ్నీషియం, విటమిన్ బి 6లు పుష్కలంగా ఉన్నాయి. కాబట్టి, అన్నం బదులు హ్యాపీగా తినొచ్చు. స్నాక్స్‌లా కూడా తినొచ్చు. పనీర్.. పాల ఉత్పత్తుల్లో ఒకటైన పనీర్‌లో ఎక్కువగా ప్రోటీన్స్ ఉంటాయి. ఇందులో చికెన్‌తో సమానమైన ప్రోటీన్ ఉంటుంది. కాబట్టి, కండరాలని పెంచుకోవాలనుకునేవారు వీటిని తింటే కొవ్వుని తగ్గించుకోవచ్చు. కాబట్టి, పనీర్ రెగ్యులర్‌గా తీసుకోవచ్చు. పప్పులు.. పప్పులు, కాయధాన్యాలు, చిక్కుళ్ళు కూడా ప్రోటీన్ సోర్సెస్. కండరాలని పెరుగుదలని పెంచి శరీరానికి అవసరమైన శక్తిని అందిస్తాయి. కార్బోహైడ్రేట్స్ కూడా ఎక్కువగా ఉంటాయి. ఉంటాయి. కాబట్టి, పప్పులు, చిక్కుళ్ళు తినడం మంచిది.



శనగలు.. కండరాల పెరుగుదలని పెంచడంలో శనగలు కీ రోల్ పోషిస్తాయి. ఇందులో ఎక్కువగా కార్బోహైడ్రేట్స్, ప్రోటీన్ కంటెంట్ కండరాలు పెరుగుదలని ప్రోత్సహిస్తాయి. అవసరమైన కేలరీలు, కొవ్వుని బర్న్ చేస్తాయి. వీటిని తిన్న తర్వాత సంతృప్తికరమైన అనుభూతిని అందిస్తుంది. ఎక్కువసేపు ఆకలికాకుండా చేసి కేలరీలని తీసుకోకుండా చేస్తుంది. దీంతో బరువుని తగ్గిస్తుంది.



# సూర్యకుమార్ ఒక్కడే ఒంటి చేత్తో సిరీస్‌లు గెలిపించగలడు

## శివం దూబే కీలక వ్యాఖ్యలు



మరికొన్ని రోజుల్లో టీ20 వరల్డ్ కప్ ఉండగా టీమిండియాపై ఒత్తిడి పెరుగుతోంది. అందుకు కారణంగా ఇద్దరు స్టార్ బ్యాటర్లు వరుసగా విఫలం కావడమే. ముఖ్యంగా ఓపెనర్ శుభ్‌మన్ గిల్, టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ లను వరుస వైఫల్యాలు వెంటాడుతున్నాయి. ఆల్ రౌండర్ శివమ్ దూబే, ఫామ్ లో లేని కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కు మద్దతుగా నిలిచాడు. టీ20 కెప్టెన్ అయిన సూర్యకుమార్ మ్యాచ్ విన్నర్ అని.. అతడు ఒంటరిగా మ్యాచ్ గెలిపించగల బ్యాటర్ అని, సరైన సమయంలో ఫామ్ లోకి వస్తాడని దీమా వ్యక్తం చేశాడు. సూర్యకుమార్ చివరి టీ20 హాఫ్ సెంచరీ అక్టోబర్ 2024లో చేశాడు. ప్రపంచ కప్ నకు రెండు నెలల కంటే తక్కువ సమయం ఉండటంతో ÷ూఐజపై ఒత్తిడి పెరుగుతోంది. దక్షిణాఫ్రికాతో జరిగిన నాల్గవ టీ20 మ్యాచ్ కు కొన్ని గంటల ముందు దూబే మాట్లాడుతూ.. 'సూర్యపై మాకు నమ్మకం ఉంది. అతడు ఒక్కడే 5 మ్యాచ్ లు గెలిపించగలడు. ఫామ్ లో లేకపోతే అతను మంచి ఆటగాడు కాదని అనలేం. ఒంటి చేత్తో భారత్‌కు విజయాలు అందించగల టాలెంట్ అతడి సొంతం' అన్నాడు. 'అతను అత్యుత్తమ ఆటగాళ్లలో ఒకడు. అతడి గణాంకాలు చూస్తే మీకే తెలుస్తుంది. అవును, ప్రస్తుతం సూర్యకుమార్ యాదవ్ పరుగులు బ్యాట్ నుంచి పరుగులు రావడం లేదు. కానీ సరైన సమయంలో అతను ఫామ్ లోకి వస్తాడు. ఏ క్షణంలోనైనా బిగ్ ఇన్నింగ్స్ ఆడగలడు. సూర్య ఓ యోధుడు. అతను పరుగులు చేసినా చేయకపోయినా, మంచి ఆటగాడు. ఎల్లప్పుడూ జట్టు కోసం ఏదైనా చేయాలనుకుంటాడు. అతను చాలా దూకుడుగా ఆడే బ్యాటర్, ఇంకా చెప్పాలంటే 360 డిగ్రీల బ్యాట్స్ మన్' అని శివం దూబే అన్నాడు. వైస్ కెప్టెన్ శుభమన్ గిల్ కూడా ఫామ్ లో లేడు, కానీ అతడు సైతం బెస్ట్ ఓపెనర్, బెస్ట్ బ్యాటర్ అని శివం దూబే అతనిపై కూడా నమ్మకం ఉంచాడు. 'శుభమన్ గిల్ ఒక మంచి ఆటగాడు. ఫామ్ ఉన్నా, లేకపోయినా అతని సగటు, స్ట్రైక్ రేట్ బాగుంటాయి. గత కొన్నేళ్లుగా గిల్ భారతదేశం కోసం మంచి ఇన్నింగ్స్‌లు ఆడుతున్నాడు. ఏ ప్లేయర్ కైనా ఆటలో హెచ్చు తగ్గులు సహజం. కానీ అతను భారతదేశపు అత్యుత్తమ బ్యాటర్లలో ఒకడన్నది వాస్తవం' అన్నాడు. దక్షిణాఫ్రికా చేతిలో టెస్ట్ సిరీస్ ఓడినా, వన్డే సిరీస్ నెగ్గి భారత్ ప్రతీకారం తీర్చుకుంది. ప్రస్తుతం జరుగుతున్న టీ20 సిరీస్ లో 2-1తో టీమిండియా ఆధిక్యంలో ఉంది. నేడు లక్నో వేదికగా నాలుగో టీ20లో ఇరు జట్లు తలపడుతున్నాయి. ఈ మ్యాచ్ భారత్ నెగ్గితే సూర్య సేన సిరీస్ సొంతం చేసుకుంటుంది.

# పాకిస్థాన్‌కు వరుసగా దెబ్బ మీద దెబ్బలు



ఏడాది పాకిస్థాన్‌కు వరుసగా దెబ్బ మీద దెబ్బ తగులుతున్నాయి. పెహల్గామ్ ఘటన తర్వాత ఆపరేషన్ సింధూర్‌తో పాక్‌ని భారత్ వణికించింది. అదే రీతిలో అటు మహిళలు, పురుషుల క్రికెట్‌లో కూడా పాకిస్థాన్‌పై టీమ్‌ఇండియా ఆధిపత్యం చలాయించింది. ఇప్పుడు మరోసారి పాకిస్థాన్‌కు మరో గట్టి దెబ్బ తగిలింది. అది బీసీసీఐ నిర్వహించే ఐపీఎల్ రూపంలో. మంగళవారం అనగా డిసెంబరు 16న జరిగిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) వేలం ఇప్పుడు పాకిస్థాన్ సూపర్ లీగ్ (పీఎస్ఎల్)ను చిక్కుల్లోకి నెట్టేసింది. వచ్చే ఏడాది ఒకే సమయంలో అనగా మార్చి 2026లో ఈ రెండు లీగ్‌లు ప్రారంభం కానున్నాయి. అయితే గతంలో పాకిస్థాన్ సూపర్ లీగ్‌లో ప్రాతినిధ్యం వహించిన 11 మంది విదేశీ ఆటగాళ్లను ఇప్పుడు ఐపీఎల్ ఎగరేసుకుపోయింది. దీని ఫలితంగా పాకిస్థాన్ సూపర్ లీగ్‌కు సుమారు రూ.27.3 కోట్ల నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. పాకిస్థాన్ వేదికగా జరుగుతోన్న సూపర్ లీగ్‌లోని వివిధ జట్ల తరఫున ఆడుతున్న 11 మంది కీలక ఆటగాళ్లను ఐపీఎల్ యాజమాన్యాలు నిన్న జరిగిన వేలంలో భారీ ధరలకు దక్కించుకున్నాయి. ఇందులో 10 మందిని వేలంలో కొనగా, మిచెల్ ఓవెన్‌ను పంజాబ్ కింగ్స్ ముందే రిటైన్ చేసుకుంది.


# ఐపీఎల్ దెబ్బకు పీఎస్ఎల్ ఖాళీ..

పీఎల్ 2026 వేలం కారణంగా పాకిస్తాన్ సూపర్ లీగ్‌కు భారీ నష్టం వాటిల్లింది.




పీఎస్ఎల్ జట్లలో కీలక సభ్యులుగా ఉన్న 11 మంది అంతర్జాతీయ ఆటగాళ్లను ఐపీఎల్ ఫ్రాంఛైజీలు దక్కించుకోవడమే దీనికి ప్రధాన కారణం. వీరి కోసం ఐపీఎల్ యాజమాన్యాలు మొత్తం రూ.27.3 కోట్లు వెచ్చించాయి. ఈ 11 మందిలో 10 మందిని వేలంలో కొనుగోలు చేయగా, మిచెల్ ఓవెన్‌ను పంజాబ్ కింగ్స్ రూ.3 కోట్లకు ముందే రిటైన్ చేసుకుంది. ఐపీఎల్, పీఎస్ఎల్ తదుపరి సీజన్లు ఒకే సమయంలో ప్రారంభమయ్యే అవకాశం ఉండటంతో, ఈ ఆటగాళ్లందరూ పీఎస్ఎల్‌ను వదులుకుని ఐపీఎల్‌లోనే ఆడే అవకాశం ఉంది. పీఎస్ఎల్ నుంచి ఐపీఎల్‌కు మారిన ఆటగాళ్లలో ఫిన్ అలెన్, జేసన్ హోల్డర్, టిమ్ సైఫర్ట్, మాథ్యూ షార్ట్, అకీల్ హోసేన్, కైల్ జేమీసన్, ల్యూక్ వుడ్, ఆడమ్ మిల్నే, జోర్డాన్ కాక్స్, బెన్ ద్వార్షుయిస్ వంటి ప్రముఖులు ఉన్నారు. వీరి చేరికతో ఐపీఎల్ జట్లు మరింత బలోపేతం కాగా, పీఎస్ఎల్ మాత్రం తన స్టార్ ఆటగాళ్లను కోల్పోయి కళ తప్పేలా కనిపిస్తోంది. ఆటగాళ్లు ఆర్థికంగా, క్రీడా పరంగా ఎంతో లాభదాయకమైన ఐపీఎల్‌కే మొదటి ప్రాధాన్యత ఇవ్వడం పీఎస్ఎల్ నిర్వాహకులకు పెద్ద తలనొప్పిగా మారింది. ఈ వేలంలో ఏ ప్లేయర్‌ను ఏ టీమ్ కొనుగోలు చేసిందనే వివరాలను పరిశీలిస్తే.. క్వెట్టా గ్లాడియేటర్స్‌కు ఆడిన ఫిన్ అలెన్‌ను కేకేఆర్ రూ.2 కోట్లకు, అకీల్ హోసేన్‌ను సీఎస్‌కే రూ.2 కోట్లకు, కైల్ జేమీసన్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ రూ.2 కోట్లకు కొనుగోలు చేశాయి. ఇస్లామాబాద్ యునైటెడ్ నుంచి జేసన్ హోల్డర్‌ను గుజరాత్ టైటాన్స్ రూ.7 కోట్లకు, మాథ్యూ షార్ట్‌ను సీఎస్‌కే రూ.1.5 కోట్లకు, జోర్డాన్ కాక్స్‌ను ఆర్‌సీబీ రూ.75 లక్షలకు, బెన్ ద్వార్షుయిస్‌ను పంజాబ్ కింగ్స్ రూ.4.40 కోట్లకు దక్కించుకున్నాయి. కరాచీ కింగ్స్ నుంచి టిమ్ సైఫర్ట్‌ను కేకేఆర్ రూ.1.50 కోట్లకు, ఆడమ్ మిల్నేను రాజస్థాన్ రాయల్స్ రూ.2.40 కోట్లకు తీసుకున్నాయి. అలాగే పెషావర్ జల్మీకి ఆడిన ల్యూక్ వుడ్‌ను గుజరాత్ టైటాన్స్ రూ.75 లక్షలకు సొంతం చేసుకుంది. పీఎస్ఎల్, ఐపీఎల్ మధ్య తలెత్తిన ఈ చిక్కుముడికి ప్రధాన కారణం రెండు లీగ్‌ల షెడ్యూల్‌లు ఒకేసారి రావడం. నివేదికల ప్రకారం రెండు లీగ్‌లు మార్చి 26 నుండే ప్రారంభం కానున్నాయి. ఒకే సమయంలో రెండు లీగ్‌లు జరిగినప్పుడు, ఆటగాళ్లు సహజంగానే అత్యధిక ఆదాయం, క్రేజ్ ఉన్న ఐపీఎల్‌నే ఎంచుకుంటారు. ఈ 11 మంది ఆటగాళ్లు కూడా అదే బాటలో పయనిస్తూ పీఎస్ఎల్ తదుపరి సీజన్‌కు దూరం కానున్నారు.

# ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో నంబర్ 1 ప్లేస్ వరుణ్ చక్రవర్తిదే



టీమిండియా మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి ప్రస్తుతం టి20 అంతర్జాతీయ క్రికెట్‌లో తన అద్భుతమైన బౌలింగ్‌తో ప్రపంచ క్రికెట్‌ను ఆకట్టుకుంటున్నాడు. నిలకడగా రాణిస్తున్న అతను, డిసెంబర్ 17న విడుదలైన తాజా ఐసీసీ టి20 బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో నంబర్-1 స్థానాన్ని నిలబెట్టుకోవడమే కాకుండా తన కెరీర్‌లోనే అత్యుత్తమ రేటింగ్‌ను నమోదు చేసి చరిత్ర సృష్టించాడు. తాజాగా విడుదలైన ఈ జాబితాలో వరుణ్ తన ఖాతాలో 36 రేటింగ్ పాయింట్లను జోడించుకుని, మొత్తం 818 కెరీర్ బెస్ట్ పాయింట్లను సాధించాడు. గత వారం సౌతాఫ్రికాతో జరిగిన రెండు టి20 మ్యాచ్‌లలో ఒక్కో మ్యాచ్‌లో రెండేసి వికెట్లు (మొత్తం 4 వికెట్లు) తీయడం అతను ఈ ఘనత సాధించడానికి దోహదపడింది. 818 రేటింగ్ పాయింట్లతో వరుణ్ చక్రవర్తి ఒక అరుదైన మైలురాయిని చేరుకున్నాడు. పురుషుల టి20 క్రికెట్ చరిత్రలో అత్యధిక రేటింగ్ పాయింట్లు సాధించిన టాప్-10 బౌలర్ల జాబితాలో చోటు దక్కించుకున్న ఏకైక భారతీయ బౌలర్‌గా వరుణ్ నిలిచాడు. ఈ ఆల్-టైమ్ బెస్ట్ రేటింగ్స్ జాబితాలో అతను ప్రస్తుతం 8వ స్థానంలో ఉన్నాడు. ఈ జాబితాలో పాకిస్తాన్ మాజీ పేసర్ ఉమర్ గుల్ 865 రేటింగ్‌తో మొదటి స్థానంలో ఉండగా, వరుణ్ తన ప్రదర్శనతో తబ్రేజ్ షమ్సీ (827), రషీద్ ఖాన్ (828), సునీల్ నరైన్ (832) వంటి దిగ్గజాల సరసన నిలిచాడు. అంతేకాకుండా పాకిస్తాన్ స్టార్ షాదాబ్ ఖాన్ (811), శ్రీలంక స్పిన్నర్ వనిందు హసరంగా (809) కంటే మెరుగైన రేటింగ్‌ను వరుణ్ సొంతం చేసుకున్నాడు. వరుణ్ చక్రవర్తి ఇప్పుడు తన తదుపరి లక్ష్యంగా పాకిస్తాన్ మాజీ కెప్టెన్ షాహిద్ అఫ్రిది సాధించిన 822 రేటింగ్ పాయింట్లపై దృష్టి సారించాడు. ఈ వారంలో జరగబోయే మ్యాచ్‌లలో గనుక అతను మెరుగైన ప్రదర్శన కొనసాగిస్తే, అఫ్రిదిని అధిగమించి ఆల్-టైమ్ టాప్-10 జాబితాలో 7వ స్థానానికి చేరుకునే అవకాశం ఉంది. ప్రస్తుత ఐసీసీ టి20 బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో వరుణ్ 818 పాయింట్లతో అగ్రస్థానంలో ఉండగా, రెండవ స్థానంలో ఉన్న న్యూజిలాండ్ బౌలర్ జాకబ్ డఫ్ఫీ (699) కంటే 119 పాయింట్ల భారీ ఆధిక్యంలో ఉన్నాడు. ప్రస్తుతం టాప్-10 ర్యాంకింగ్స్‌లో ఉన్న ఏకైక భారతీయ బౌలర్ వరుణ్ మాత్రమే కాగా, సౌతాఫ్రికా సిరీస్‌కు దూరమైన అక్షర్ పటేల్ 636 రేటింగ్‌తో 13వ స్థానంలో కొనసాగుతున్నాడు.

# గుజరాత్ టైటాన్స్ పూర్తి జట్టు ఇదే



రేసన్ హోల్డర్ (రూ.7 కోట్లు), అశోక్ శర్మ (రూ.90 లక్షలు),టామ్ బాంటన్ (రూ.2 కోట్లు), పృథ్వీరాజ్ యర్రా (రూ.30 లక్షలు), ల్యూక్ వుడ్ (రూ.75 లక్షలు). రిటెన్షన్స్: అనుజ్ రావత్, ÷-లగెన్ ఫిలిప్స్, గుర్నూర్ సింగ్ బ్రార్, ఇషాంత్ శర్మ, జయంత్ యాదవ్, జోస్ బట్లర్, కగిసో రబాడ, కుమార్ కుశాగ్రా, మానవ్ సుతార్, మహ్మద్ సిరాజ్, మహ్మద్ అర్షద్ ఖాన్, నిశాంత్ సింధు, ప్రసిద్ధ్ కృష్ణ, సాయి కిశోర్, రాహుల్ తెవాతియా, రషీద్ ఖాన్, సాయి సుదర్శన్, షారుక్ ఖాన్, శుభ్‌మన్ గిల్, వాషింగ్టన్ సుందర్.

పంజాబ్ కింగ్స్ పూర్తి జట్టు ఇదే

సూపర్ కునెలి (రూ.3 కోట్లు), బెన్ డ్వార్షుయిస్ (రూ.4.4 కోట్లు),ప్రవీణ్ దూబె (రూ.30 లక్షలు). రిటెన్షన్స్: అర్ష్‌దీప్ సింగ్, అజ్మతుల్లా ఒమర్జాయ్, హర్నూర్ పన్ను, హర్‌ప్రీత్ బ్రార్, లాకీ ఫెర్గూసన్, మార్కో యాన్సెన్, మార్కస్ స్టొయినిస్, మిచ్ ఓవెన్, ముషీర్ ఖాన్, నేహాల్ వధేరా, ప్రభ్‌సిమ్రన్ సింగ్, ప్రియాంశ్ ఆర్య, పైలా అవినాష్, శశాంక్ సింగ్, శ్రేయస్ అయ్యర్, సుర్యాంశ్ షెడ్గే, విష్ణు వినోద్, వైశాక్ విజయ్‌కుమార్, జేవియర్ బార్ట్‌లెట్, యశ్ ఠాకూర్, యుజ్వేంద్ర చాహల్.

సన్‌రైజర్స్ హైదరాబాద్ పూర్తి జట్టు ఇదే

లియామ్ లివింగ్‌స్టోన్ (రూ.13 కోట్లు), సలీల్ అరోరా (రూ.1.5 కోట్లు), శివంగ్ కుమార్ (రూ.30 లక్షలు), సాకిబ్ హుస్సేన్ (రూ.30 లక్షలు), ఓంకార్ తర్మలే (రూ.30 లక్షలు), అమిత్ కుమార్ (రూ.30 లక్షలు), ప్రఫులే హింగే (రూ.30 లక్షలు), క్రెయిన్స్ (రూ.30 లక్షలు), శివమ్ మావి (రూ.75 లక్షలు). రిటెన్షన్స్: అభిషేక్ శర్మ, అనికేత్ వర్మ, బ్రైడన్ కార్స్, ఎషాన్ మలింగ, హర్ష్ దూబె, హర్షల్ పటేల్, హెన్రిచ్ క్లాసెన్, ఇషాన్ కిషన్, జయ్‌దేవ్ ఉనద్కత్, కమిందు మెండిస్, నితీశ్ కుమార్ రెడ్డి, పాట్ కమిన్స్, స్మరన్ రవిచంద్రన్, ట్రావిస్ హెడ్, జిషన్ అన్సారీ.

÷ూజస్థాన్ రాయల్స్ పూర్తి జట్టు ఇదే

వి బిష్ణోయ్ (రూ.7.4 కోట్లు), ఆడమ్ మిల్నే (రూ.2.4 కోట్లు), సుశాంత్ మిశ్రా (రూ.90 లక్షలు), విఘ్నేష్ పుతుర్ (రూ.30 లక్షలు), యశ్ రాజ్ పుంజా (రూ.30 లక్షలు), రవి సింగ్ (రూ. 95 లక్షలు), అమన్ రావు (రూ.30 లక్షలు), బ్రిజేష్ శర్మ (రూ.30 లక్షలు), కుల్‌దీప్ సేన్ (రూ.75 లక్షలు). రిటెన్షన్‌లు: ధ్రువ్ జురెల్, డొనావన్ ఫెరీరా (ట్రేడ్), జోఫ్రా ఆర్చర్, క్వేనా మఫాకా, లువాన్ డ్రే ప్రిటోరియస్, నాంద్రీ బర్గర్, రవీంద్ర జడేజా (ట్రేడ్), రియాన్ పరాగ్, సామ్ కరన్ (ట్రేడ్), సందీప్ శర్మ, షిమ్రోన్ హెట్‌మయర్, శుభమ్ దూబె, తుషార్ దేశ్‌పాండే, వైభవ్ సూర్యవంశీ, యశస్వి జైస్వాల్, యుధ్వీర్ చరక్.

÷ూయల్ ఛాలెంజర్స్ బెంగళూరు

వెంకటేశ్ అయ్యర్ (రూ.7 కోట్లు), జాకబ్ డఫీ (రూ.2 కోట్లు),సాత్విక్ దేస్వాల్ (రూ.30 లక్షలు), మంగేశ్ యాదవ్ (రూ.5.2 కోట్లు), జోర్డాన్ కాక్స్ (రూ.75 లక్షలు), విక్కీ ఓస్త్వాల్ (రూ.30 లక్షలు), విహాన్ మల్హోత్రా (రూ.30 లక్షలు), కాన్షిక్ చౌహాన్ (రూ.30 లక్షలు). రిటెన్షన్స్: అభినందన్ సింగ్, భువనేశ్వర్ కుమార్, దేవ్‌దత్ పడిక్కల్, జాకబ్ బెతెల్, జితేశ్ శర్మ, జోష్ హేజిల్‌వుడ్, కృనాల్ పాండ్య, నువాన్ తుషార, ఫిల్ సాల్ట్, రజత్ పాటిదార్, రసిఖ్ దార్ సలామ్ , రొమారియో షెఫర్డ్, సుయాశ్ శర్మ, స్వప్నిల్ సింగ్, టిమ్ డేవిడ్, విరాట్ కోహ్లీ, యశ్ దయాళ్.

ముంబయి ఇండియన్స్ పూర్తి జట్టు ఇదే

క్వింటన్ డికాక్ (రూ.కోటి), డానిష్ మలేవార్ (రూ.30 లక్షలు), మహ్మద్ ఇజార్ (రూ. 30 లక్షలు), అథర్వ అంకోలేకర్ (రూ. 30 లక్షలు), మయాంక్ రావత్ (రూ. 30 లక్షలు). రిటెన్షన్స్: అల్లా ఘజన్‌ఫర్, అశ్వనీ కుమార్, కార్బిన్ బాష్, దీపక్ చాహర్, హార్దిక్ పాండ్య, జస్‌ప్రీత్ బుమ్రా, మయాంక్ మార్కండే (ట్రేడ్), మిచెల్ శాంట్నర్, నమన్ ధీర్, రఘు శర్మ, రాజ్ అంగద్ బావా, రాబిన్ మింజ్, రోహిత్ శర్మ, ర్యాన్ రికెల్‌టన్, శార్దూల్ ఠాకూర్ (ట్రేడ్), షెర్ఫాన్ రూథర్‌ఫోర్డ్ (ట్రేడ్), సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, ట్రెంట్ బౌల్ట్, విల్ జాక్స్.

దిల్లీ క్యాపిటల్స్ పూర్తి జట్టు ఇదే

÷న్ డకెట్ (రూ.2 కోట్లు), డేవిడ్ మిల్లర్ (రూ.2 కోట్లు), అకిబ్ నబీ (రూ.8.4 కోట్లు), పాథుమ్ నిశాంక (రూ.5 కోట్లు), లుంగి ఎంగిడి (రూ.2 కోట్లు), పృథ్వీ షా (రూ.75 లక్షలు), సాహిల్ పరేఖ్ (రూ.30 లక్షలు), కైల్ జేమిసన్ (రూ.2 కోట్లు). రిటెన్షన్స్: అభిషేక్ పోరెల్, అజయ్ మండల్, అశుతోష్ శర్మ, అక్షర్ పటేల్, దుష్మంత చమీర, కరుణ్ నాయర్, కేఎల్ రాహుల్, కుల్‌దీప్ యాదవ్, మాధవ్ తివారీ, మిచెల్ స్టార్క్, ముకేశ్ కుమార్, నితీష్ రాణా (ట్రేడ్), సమీర్ రిజ్వీ, టి. నటరాజన్, త్రిపురణ విజయ్, ట్రిస్టన్ స్టబ్స్, విప్రాజ్ నిగమ్.

కోల్‌కతా నైట్‌రైడర్స్ పూర్తి జట్టు ఇదే

కామెరూన్ గ్రీన్ (రూ. 25.20 కోట్లు), ఫిన్ అలెన్ (రూ. 2 కోట్లు), తేజస్వి సింగ్ (రూ. 3 కోట్లు), మతీశ పతిరన (రూ.18 కోట్లు), ముస్తాఫిజుర్ రెహ్మాన్ (రూ. 9.2 కోట్లు), టిమ్ సీఫెర్ట్ (రూ. 1.5 కోట్లు), ప్రశాంత్ సోలంకి (రూ. 30 లక్షలు), కార్తీక్ త్యాగి (రూ. 30 లక్షలు), రాహుల్ త్రిపాఠి (రూ. 75 లక్షలు), సార్థక్ రంజన్ (రూ. 30 లక్షలు), దక్ష్ కమ్రా (రూ. 30 లక్షలు), రచిన్ రవీంద్ర (రూ. 2 కోట్లు), ఆకాశ్ దీప్ (రూ. 1 కోటి). రిటెన్షన్స్: అజింక్య రహానె, అంగ్‌క్రిష్ రఘువంశీ, అనుకుల్ రాయ్, హర్షిత్ రాణా, మనీష్ పాండే, రమణ్‌దీప్ సింగ్, రింకు సింగ్, రోవ్‌మన్ పావెల్, సునీల్ నరైన్, ఉమ్రాన్ మాలిక్, వైభవ్ అరోరా, వరుణ్ చక్రవర్తి.

లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ పూర్తి జట్టు ఇదే

÷ఎకుల్ చౌదరి (రూ.2.6 కోట్లు), వానిందు హసరంగా (రూ.2 కోట్లు), అన్రిచ్ నోకియా (రూ.2 కోట్లు), నమన్ తివారీ (రూ.కోటి), అక్షత్ రఘువంశీ (రూ.2.2 కోట్లు), జోష్ ఇంగ్లిస్ (రూ.8.6 కోట్లు). రిటెన్షన్స్: అబ్దుల్ సమద్, ఐదెన్ మార్‌క్రమ్, ఆకాశ్ సింగ్, అర్జున్ టెండూల్కర్ (ట్రేడ్), అర్షిన్ కులకర్ణి, అవేశ్ ఖాన్, ఆయుష్ బదోని, దిగ్వేష్ రాఠీ, హిమ్మత్ సింగ్, మణిమారన్ సిద్ధార్థ్, మాథ్యూ బ్రీట్జ్కే, మయాంక్ యాదవ్, మహ్మద్ షమీ (ట్రేడ్), మిచెల్ మార్ష్, మోసిన్ ఖాన్, నికోలస్ పూరన్, ప్రిన్స్ యాదవ్, రిషభ్ పంత్, షాబాజ్ అహ్మద్.

చెన్నై సూపర్ కింగ్స్ పూర్తి జట్టు ఇదే

÷ూర్తీక్ శర్మ (రూ. 14.20 కోట్లు), ప్రశాంత్ వీర్ (రూ.14.20 కోట్లు), అకీల్ హోసేన్ (రూ.2 కోట్లు), మాథ్యూ షార్ట్ (రూ.1.5 కోట్లు), అమన్ ఖాన్ (రూ.40 లక్షలు), సర్ఫరాజ్ ఖాన్ (రూ.75 లక్షలు), మాట్ హెన్రీ (రూ.2 కోట్లు), రాహుల్ చాహర్ (రూ.5.2 కోట్లు), జాక్ ఎడ్వర్డ్స్ (రూ.3 కోట్లు), జాక్ ఫౌల్క్స్ (రూ.75 లక్షలు). రిటెన్షన్స్: అన్షుల్ కాంబోజ్, గుర్జప్నీత్ సింగ్, జేమీ ఓవర్టన్, ఎంఎస్ ధోనీ, ముకేష్ చౌదరి, నాథన్ ఎల్లిస్, నూర్ అహ్మద్, రామకృష్ణ ఘోష్, సంజు శాంసన్ (ట్రేడ్), రుతురాజ్ గైక్వాడ్, శివమ్ దూబె, శ్రేయస్ గోపాల్, ఖలీల్ అహ్మద్, ఆయుష్ మాత్రే, డెవాల్డ్ బ్రెవిస్, ఉర్విల్ పటేల్.

## నైట్ రైడర్స్ ఒక్క పరుగు తేడాతో ఉత్కంఠ విజయం

ఇంటర్నేషనల్ లీగ్ టీ20లో అబుదాబి నైట్ రైడర్స్ జట్టు అద్భుత విజయాన్ని నమోదు చేసింది. మంగళవారం రాత్రి జరిగిన ఉత్కంఠభరిత పోరులో డెజర్ట్ వైపర్స్‌పై కేవలం 1 పరుగు తేడాతో విజయం సాధించి, ఆ జట్టు విజయాల పరంపరకు బ్రేక్ వేసింది. ఈ విజయంతో నైట్ రైడర్స్ పాయింట్ల పట్టికలో తమ స్థానాన్ని మెరుగుపరుచుకుంది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన అబుదాబి నైట్ రైడర్స్ ఆరంభంలోనే కష్టాల్లో పడింది. కేవలం 9 పరుగులకే 2 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో ఉన్న జట్టును లియామ్ లివింగ్‌స్టన్ ఆదుకున్నాడు. 48 బంతుల్లో 76 పరుగులు (6 ఫోర్లు, 3 సిక్సర్లు) చేసి ఇన్నింగ్స్‌కు వెన్నెముకగా నిలిచాడు. అతనికి అలీషాన్ షరాఫు (39), చివర్లో షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్ (24?) చక్కటి సహకారం అందించడంతో నైట్ రైడర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 181 పరుగులు చేసింది.

82 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన డెజర్ట్ వైపర్స్‌కు ఓపెనర్లు ఫఖర్ జమాన్ (44), మాక్స్ హో÷-డలెన్ (52) అదిరిపోయే ఆరంభాన్ని ఇచ్చారు. వీరిద్దరూ వికెట్ నష్టపోకుండా పవర్ ప్లేలో 53 పరుగులు చేశారు. ఒక దశలో వైపర్స్ విజయం ఖాయమనిపించినా, ఆండ్రీ రస్సెల్ (2/16) వరుస వికెట్లు తీసి మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. సునీల్ నరైన్ కూడా పొదుపుగా బౌలింగ్ చేసి ఒత్తిడి పెంచాడు.

# హిట్ కాంబో





దర్శకధీరుడు రాజమౌళి దర్శకత్వంలో సూపర్‌స్టార్ మహేష్‌బాబు హీరోగా ' వారణాసి ' చిత్రంపై అంచనాలు రోజు రోజుకు పెరుగు తున్నాయి. రాజమౌళి సినిమా అంటేనే ప్రపంచ వ్యాప్తంగా ఆసక్తి నెలకొనడం సహజం. అందులోనూ తొలిసారి మహేష్‌బాబుతో ఆయన చేస్తున్న ప్రాజెక్ట్ కావడంతో ఈ సినిమాపై అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక దృష్టి పడింది.

అసలు విషయానికి వస్తే 'వారణాసి'కి సంబంధించిన మరో కీలక అప్‌డేట్ సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. ఈ సినిమాలో మహేష్‌బాబు తండ్రి పాత్ర అత్యంత కీలకంగా ఉండబోతుందని సమాచారం. ఈ పాత్ర కోసం పలువురు సీనియర్ నటులతో లుక్ టెస్టులు నిర్వహించిన రాజమౌళి చివరకు ప్రకాష్‌రాజ్‌ని ఫిక్స్ చేశారని తెలుస్తోంది. అధికారిక ప్రకటన ఇంకా రాలేదుగానీ ప్రకాశ్ రాజ్ ఇప్పటికే షూటింగ్ లొకేషన్‌లో అడుగుపెట్టారని, ఆయనపై కొన్ని ముఖ్యమైన సన్నివేశాల చిత్రీకరణ కూడా మొదలైందని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. దీంతో "మహేష్ తండ్రిగా ప్రకాశ్ రాజ్" అన్న వార్త నెట్టింట వైరల్‌గా మారింది. ఈ కాంబినేషన్‌కు ఉన్న ట్రాక్ రికార్డ్ అభిమానులను మరింత ఉత్సాహపరుస్తోంది. గతంలో ఒక్కడు, పోకిరి, అతడు, అర్జున్, సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు, దూకుడు వంటి సినిమాల్లో మహేష్‌బాబు ప్రకాశ్ రాజ్ కలిసి నటించారు. ముఖ్యంగా దూకుడు, సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు చిత్రాల్లో ప్రకాశ్ రాజ్ మహేష్‌కు తండ్రిగా కనిపించి బలమైన ఎమోషన్‌ను పండించారు. ఇప్పుడు అదే రిలేషన్‌షిప్ మరోసారి రాజమౌళి స్కేల్‌లో రూపుదిద్దుకోబోతుందంటే అభిమానుల్లో సహజంగానే ఆనందం కనిపిస్తోంది. "హిట్ కాంబినేషన్ రీటర్న్స్" అంటూ సోషల్ మీడియాలో కామెంట్స్ వెల్లువెత్తుతున్నాయి.మొదట్లో మహేష్ తండ్రి పాత్రకు మాధవన్ పేరు వినిపించింది. కానీ ఆ వార్తల్లో నిజం లేదని, మాధవన్ ఈ సినిమాలో మరో కీలకమైన మైథాలజికల్ టచ్ ఉన్న పాత్రలో కనిపించనున్నారని సమాచారం.

ఇక కథ పరంగా చూస్తే, మహేష్‌బాబు ఈ చిత్రంలో ఐదు విభిన్న పాత్రల్లో కనిపించనున్నాడన్న ప్రచారం సినిమాపై ఆసక్తిని మరింత పెంచుతోంది. మహేశ్‌ని రాముడిగా చూపించబోతున్నట్లు రాజమౌళి ఇప్పటికే ప్రకటించారు.

# ఇలా దొరికిపోయావ్ ఏంటి దేవిశ్రీ..





ఓజీ.. ఓజీ.. ఇప్పుడు ఎక్కడ విన్నా ఇదే పేరు వినిపిస్తోంది. ఈ సినిమాకి ఉన్న హైప్ చూస్తుంటే.. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కెరియర్‌లోనే హయ్యెస్ట్ వసూళ్లను రాబట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటివరకూ పవన్ కళ్యాణ్ స్టార్ హీరో రేంజ్ అనుభవించినా.. స్టార్ హీరోల లిస్ట్‌లో ఉన్నా.. లెక్కల పరంగా చూస్తే కలెక్షన్ల విషయంలో వెనుకపడే ఉన్నారు. ఆ విషయాన్ని మనం చెప్పడం కాదు.. స్వయంగా ఆయనే ఒప్పుకున్నమాట. నా సినిమాలు పెద్దగా ఆడవు.. మిగతా హీరోలతో నేను పోటీ పడలేను అని. కానీ ఈసారి ఓజీ చిత్రంతో బాక్సాఫీస్ బద్దలవ్వడం అయితే ఖాయంగా కనిపిస్తోంది.

సెప్టెంబర్ 25న ఈ సినిమా సింగిల్‌గా రిలీజ్ అవుతోంది. పోటీలో ఉంటుందనుకున్న బాలకృష్ణ అఖండ 2 వాయిదా పడటంతో ఓజీ రూ.200 కోట్ల క్లబ్‌లో చేరడం ఖాయంగా కనిపిస్తోంది. ఇదే జరిగితే.. పవన్ కళ్యాణ్ తొలిసారి రూ.200 కోట్లను కొల్లగొట్టినట్టే. ఓజీ ఫస్ట్ లుక్స్ మొదలు.. గ్లింప్స్, టీజర్, సాంగ్స్ ఇలా ప్రతిదీ హైప్‌ని పెంచేదిగానే ఉంది. ఇంతవరకూ అంతా బాగానే ఉంది కానీ.. ఎప్పుడైతే ఒక సినిమాపై విపరీతమైన అంచనాలతో థియేటర్స్‌కి వెళ్లామో.. అక్కడ అంతకుమించిన అద్భుతం జరిగితేనే మనం పైన అనుకున్న లెక్కల్ని దాటగలం. ఏమాత్రం తేడా వచ్చినా కూడా అంచనాలు తలకిందులౌతాయి అనడంలో సందేహం లేదు.

ఎందుకంటే ఒక సినిమాకి హైప్ రావడం అనేది ఎంత ముఖ్యమో.. ఓవర్ హైప్ వచ్చినా కూడా అంతే ప్రమాదం. గతంలో వచ్చిన ఓవర్ హైప్ చిత్రాలే వీటికి ఉదాహరణలు. ఆంధ్రావాలా, అజ్ఞాతవాసి, సాహో, స్పైడర్.. నిన్నగాక మొన్న వచ్చిన కూలీ ఈ సినిమాలన్నీ ఓవర్ హైప్‌తో రిలీజ్ అయ్యి.. బొక్కబోర్లా పడ్డ చిత్రాలే. అయితే అన్ని సినిమాలూ ఇలాగే అవుతాయని చెప్పలేం కానీ.. మిగతా సినిమాల సంగతి పక్కనపెట్టి.. పవన్ కళ్యాణ్ గత చిత్రాలను చూసినా కూడా ఓవర్ హైప్ వల్ల ఇమేజ్ పెరగడం కంటే డ్యామేజ్ అయిన సందర్భాలే ఎక్కువ.

పవన్ కళ్యాణ్ కెరియర్‌లో జల్సా, అత్తవారింటికి దారేది చిత్రాలు బ్లాక్ బస్టర్ హిట్లుగా నిలిచాయి. ఈ రెండు సినిమాలకు దర్శకత్వం వహించింది ఆయన మిత్రుడు త్రివిక్రమ్ శ్రీనివాస్.

ఖుషీ హిట్ తరువాత.. జానీ, గుడుంబా శంకర్, బాలు, బంగారం, అన్నవరం.. వరుసగా వచ్చిన ఈ చిత్రాలన్నీ ఫ్లాప్‌లే. ఇలాంటి తరుణంలో పవన్ కళ్యాణ్ పని ఇక అయిపోయిందిలే అనుకున్న నేపథ్యంలో ట్రబుల్ షూటర్‌గా వచ్చిన త్రివిక్రమ్.. పవన్ కళ్యాణ్‌కి 'జల్సా' చిత్రంతో ఉపశమనం ఇచ్చారు. ఆ తరువాత మళ్లీ.. పులి, తీన్ మార్ వంటి ఫ్లాప్‌లు, గబ్బర్ సింగ్ హిట్.. కెమెరామెన్ గంగతో రాంబాబు ఫ్లాప్.. ఇలా పడుతూ లేస్తూ సాగుతున్న పవన్ కళ్యాణ్ కెరియర్‌లో 'అత్తారింటికి దారేది' అనే సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్‌ని ఇచ్చారు త్రివిక్రమ్.

# రిలీజ్ డేట్ ఫిక్స్..



మెగాస్టార్ చిరంజీవి, అనిల్ రావిపూడి కాంబోలో వస్తున్న 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమా సంక్రాంతి బరిలోకి దిగుతోంది. ఇందులో విక్టరీ వెంకటేష్ స్పెషల్ క్యామియోలో కనిపించనున్నారు.ఇందులో నయనతార హీరోయిన్ గా నటిస్తుండగా.. విక్టరీ వెంకటేష్ స్పెషల్ క్యామియోలో కనిపించ బోతున్నారు. 2026 సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకి తీసుకురావాలనే టార్గెట్ పెట్టుకొని షూటింగ్ చేస్తున్నారు. అయితే ఏ తేదీకి థియేటర్లలో విడుదల చేస్తారనేది మేకర్స్ ప్రకటించలేదు. ఈ సస్పెన్స్ కి తెర దించుతూ తాజాగా రిలీజ్ డేట్ ను అఫీషియల్ గా అనౌన్స్ చేశారు.'మన శంకర వరప్రసాద్ గారు' సినిమాని సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం ప్రకటించింది. రిలీజ్ డేట్ అనౌన్స్ మెంట్ కోసం గ్రాండ్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా లాంచ్ చేసిన చిరంజీవి పోస్టర్ మెగా అభిమానులను ఆకట్టుకుంటోంది.

సంక్రాంతి పండక్కి బాక్సాఫీస్ దగ్గర తీవ్ర పోటీ నెలకొంది. జనవరి 9న 'ది రాజాసాబ్', 'జన నాయకుడు' సినిమాలు రానున్నాయి. జనవరి 14న 'అనగనగా ఒక రాజు', 'నారీ నారీ నడుమ మురారి', 'పరాశక్తి' చిత్రాలు విడుదల కానున్నాయి. ఇప్పుడు 'మన శంకర వరప్రసాద్ గారు' కోసం జనవరి 12వ తేదీని లాక్ చేశారు. వీటి మధ్యలో 'భర్త మహాశయులకి

# అదరగొట్టిన ఆది పినిశెట్టి



నందమూరి బాలకృష్ణ నటించిన 'అఖండ 2' థియేటర్లలో బ్లాక్‌బస్టర్ టాక్‌తో దూసుకుపోతోంది. బాలయ్య రుద్ర తాండవం, హై వోల్టేజ్ యాక్షన్ సన్నివేశాలు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ఈ సినిమాలో తాంత్రికుడి పాత్రలో నటించిన ఆది పినిశెట్టి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు. అతని లుక్, ఆహార్యం, స్క్రీన్ ప్రెజెన్స్ థియేటర్లలో గూస్‌బంప్స్ తెప్పిస్తున్నాయి. అయితే ఈ పాత్రకు మొదట దర్శకుడు బోయపాటి శ్రీను మంచు మనోజ్‌ను సంప్రదించారని సమాచారం. ఇతర కారణాలతో ఆయన ఈ సినిమాను చేయలేకపోవడంతో ఆ పాత్ర ఆది పినిశెట్టికి చేరింది.

ఎన్నో అడ్డంకులు, వాయిదాల మధ్య ఎట్టకేలకు నందమూరి బాలకృష్ణ నటించిన ' అఖండ 2 ' ప్రేక్షకుల ముందుకు వచ్చింది. డిసెంబర్ 12న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ సినిమా మొదటి షో నుంచేఈ చిత్రంలో బాలయ్యతో పాటు కీలక పాత్రలు పోషించిన నటీనటులు కూడా మంచి మార్కులు కొట్టేస్తున్నారు. సంయుక్త మేనన్‌తో పాటు కబీర్ దుహాన్ సింగ్, సాస్వత ఛటర్జీ, పూర్ణ వంటి వారు తమ తమ పాత్రలకు న్యాయం చేశారు. అయితే వీరిలో ప్రత్యేకంగా చెప్పుకోవాల్సింది విలన్ పాత్రలే. సినిమాలో పలువురు ప్రతినాయకులు ఉన్నప్పటికీ, తాంత్రికుడి పాత్రలో నటించిన ఆది పినిశెట్టి ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాడు. అతని లుక్, ఆహార్యం, స్క్రీన్ ప్రెజెన్స్ థియేటర్లలో భయానక వాతావరణాన్ని సృష్టిస్తోంది అన్న మాట వినిపిస్తోంది. ఆది పినిశెట్టి పోషించిన తాంత్రికుడి పాత్ర సినిమాకు ప్రధాన బలంగా మారిందని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

అతని పాత్ర వచ్చే ప్రతిసారీ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, విజువల్స్ కలిసి గూస్‌బంప్స్ ఇచ్చేలా ఉన్నాయని ప్రేక్షకులు చెబుతున్నారు. నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రను ఆది ఎంతో సహజంగా, డేంజరస్‌గా మలిచాడని ప్రశంసలు అందుకుంటున్నాడు. బ్లాక్‌బస్టర్ టాక్‌ను సొంతం చేసుకుంది. ముఖ్యంగా బాలయ్య రుద్ర తాండవాన్ని తలపించే యాక్షన్ సీక్వెన్సులు థియేటర్లను దద్దరిల్లేలా చేస్తున్నాయి. పవర్‌ఫుల్ డైలాగ్స్, భారీ ఫైట్స్, మాస్ ఎలివేషన్లు అభిమానులను పండగ మూడ్‌లోకి నెట్టేశాయి. బోయపాటి శ్రీను తన స్టైల్‌కు తగ్గట్టుగా మాస్, ఆధ్యాత్మికత, యాక్షన్‌ను మేళవిస్తూ ఈ సినిమాను తెరకెక్కించాడన్న ప్రశంసలు వినిపిస్తున్నాయి. విడుదలైన వెంటనే థియేటర్ల వద్ద హౌస్‌ఫుల్ బోర్డులు, అభిమానుల సంబరాలు కనిపించడం సినిమాకు వస్తున్న రెస్పాన్స్‌ను స్పష్టంగా చూపిస్తోంది.

# జేమ్స్ కామెరూన్ మాస్ వార్నింగ్

హాలీవుడ్‌లో విజువల్ వండర్స్‌కు మరో పేరు జేమ్స్ కామెరూన్ . ఆయన దర్శకత్వంలో రూపొందిన సినిమాలు అంటే ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల్లో ప్రత్యేకమైన అంచనాలు ఏర్పడటం సహజం. ముఖ్యంగా 'అవతార్' ఫ్రాంచైజీకి ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. 2009లో విడుదలైన 'అవతార్' సినిమా ప్రపంచవ్యాప్తంగా సంచ లన విజయాన్ని నమోదు చేసి బాక్సాఫీస్ చరిత్రనే మార్చేసింది.

ఆ తర్వాత 2022లో వచ్చిన రెండో భాగం 'అవతార్: ది వే ఆఫ్ వాటర్' కూడా అదే స్థాయిలో ప్రేక్షకులను మెస్మరైజ్ చేసింది. భాష, దేశం, ప్రాంతం అనే తేడా లేకుండా ఈ రెండు సినిమాలు రికార్డు స్థాయి వసూళ్లను సాధించాయి. ఇప్పుడు ఈ సిరీస్‌లో మూడో భాగంగా తెరకెక్కిన ' అవతార్: ఫైర్ అండ్ యాష్ ' డిసెంబర్ 19న ప్రేక్షకుల ముందుకు రానుండటంతో ప్రపంచవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి.





జేమ్స్ కామెరూన్ పండోరా ప్రపంచంలో మరో కొత్త కోణం, సరికొత్త విలన్, మరింత భారీ విజువల్స్ ను చూపించబోతున్నాడనే వార్తలతో ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# పాతికేళ్లుగా ఆనందంగా లేను



బాలీవుడ్‌లో దశాబ్దాలుగా స్టార్ హీరోగా కొనసాగుతోన్న సల్మాన్ ఖాన్‌కు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. మాస్ ఎంటర్‌టైనర్‌లతో పాటు ఫ్యామిలీ ఆడియన్స్‌ను ఆకట్టుకునే సినిమాలతో ఆయన ఒక ప్రత్యేకమైన అభిమాన వర్గాన్ని సంపాదించుకున్నారు. కెరీర్ ఆరంభం నుంచి ఇప్పటివరకు ఎన్నో బ్లాక్‌బస్టర్లు, సూపర్‌హిట్లు ఇచ్చిన సల్మాన్, నటుడిగా మాత్రమే కాకుండా స్టార్‌డమ్‌కు నిర్వచనంగా మారిపోయారు. ప్రస్తుతం ఆయన నటిస్తున్న తాజా చిత్రం 'బ్యాటిల్ ఆఫ్ గల్వాన్'పై భారీ అంచనాలు నెలకొన్నాయి. 2020లో తూర్పు లద్దాక్ సరిహద్దుల్లోని గల్వాన్ లోయలో భారత్, చైనా సైనికుల మధ్య జరిగిన ఉద్రిక్త పరిస్థితుల ఆధారంగా ఈ సినిమా తెరకెక్కుతోంది. దేశభక్తి, సైనికుల త్యాగం, సరిహద్దు ఉద్రిక్తతల నేపథ్యంలో రూపొందుతున్న ఈ చిత్రం సల్మాన్ కెరీర్‌లో మరో ప్రత్యేకమైన ప్రాజెక్ట్‌గా భావిస్తున్నారు.

సౌదీ అరేబియాలో నిర్వహించిన 'రెడ్ సీ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్'కు హాజరైన సల్మాన్‌ఖాన్ అక్కడ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్‌మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. వేదికపై మాట్లాడిన ఆయన తన వ్యక్తిగత జీవితం గురించి సంచలన వ్యాఖ్యలు చేశారు. "గత పాతికేళ్లుగా నేను బయట ప్రశాంతంగా డిన్నర్ చేయలేదు. ఇల్లు, షూటింగ్ లొకేషన్, ఎయిర్‌పోర్టుల మధ్యే నా జీవితం సాగిపోయింది. మీకు తెలియని విషయం ఏంటంటే, నేను మీరు అనుకున్నంత ఆనందంగా ఉండను" అంటూ సల్మాన్ భావోద్వేగానికి లోనయ్యారు. స్టార్‌డమ్ వెనుక దాగి ఉన్న ఒంటరితనం, ఒత్తిడిని ఆయన మాటల్లో స్పష్టంగా వ్యక్తం చేశారు.

ఇంకా మాట్లాడుతూ తన జీవితంలో ఎదురైన నష్టాలను కూడా గుర్తుచేశారు. "నా ప్రాణ స్నేహితుల్ని చాలామందిని కోల్పోయాను. ఇప్పుడు నిజంగా 'నా వాళ్లు' అని చెప్పుకునే నలుగురు మాత్రమే మిగిలారు" అని చెప్పినప్పుడు వేదికపై ఉన్నవారంతా మౌనంగా ఉండిపోయారు. ఈ వ్యాఖ్యలు అభిమానులను కూడా భావోద్వేగానికి గురి చేశాయి. అంతేకాదు, తన నటనపై కూడా సల్మాన్ స్వయంగా సరదాగా, కొంత బాధతో కూడిన వ్యాఖ్యలు చేశారు. "నేను పెద్ద స్టార్ కావచ్చు కానీ గొప్ప నటుడ్ని కాదు. తోచినట్టు నటిస్తాను. ఎమోషనల్ సీన్స్‌లో నేను ఏడిస్తే ప్రేక్షకులు నవ్వుతారు" అంటూ తనపై తానే సెటైర్ వేసుకున్నారు.

అయితే సల్మాన్ చేసిన ఈ వ్యాఖ్యలకు అభిమానుల నుంచి భిన్నమైన స్పందన వస్తోంది. సోషల్‌మీడియాలో ఆయనను సమర్థిస్తూ అనేక పోస్టులు వైరల్‌గా మారాయి. "మీరు అలా మాట్లాడటం సరైంది కాదు. తెరపై మీరు బాధపడితే మేమూ భావోద్వేగానికి లోనవుతాం" అంటూ అభిమానులు రాస్తున్నారు. మరికొందరు "మీరు గొప్ప నటుడే అన్నది 'భజరంగీ భాయిజాన్' సినిమా చూస్తే ఎవరికైనా అర్థమవుతుంది" అంటూ గుర్తు చేస్తున్నారు. సల్మాన్ సినిమాల్లోని భావోద్వేగ సన్నివేశాలు కోట్లాది మంది ప్రేక్షకుల హృదయాలను తాకాయని అభిమానులు చెబు తున్నారు. మొత్తానికి రెడ్ సీ ఫిల్మ్ ఫెస్టివల్ వేదికపై సల్మాన్‌ఖాన్ చేసిన ఈ ఎమోషనల్ కామెంట్స్ ఆయన స్టార్ ఇమేజ్‌కు మరో కోణాన్ని చూపించాయి. ఎంతటి స్టార్‌డమ్ ఉన్నా, లోపల మాత్రం ఒక సాధారణ మనిషిగా ఉన్న సల్మాన్ మనస్తత్వం ఈ మాటల్లో ప్రతిబింబించిందని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. 'బ్యాటిల్ ఆఫ్ గల్వాన్'తో ఆయన మరోసారి ప్రేక్షకులను ఆశ్చర్యపరుస్తారా అన్న ఆసక్తి ఇప్పుడు మరింత పెరిగింది.

# పుష్ప-2 రికార్డును బ్రేక్ చేసిన 'ధురంధర్'



రణవీర్ సింగ్ నటించిన లేటెస్ట్ మూవీ 'ధురంధర్'. ఆదిత్యధర్ దర్శకత్వం వహించిన ఈ యాక్షన్ థ్రిల్లర్ లో సారా అర్జున్ హీరోయిన్ గా నటించింది. ఆర్.మాధవన్, అక్షయ్ ఖన్నా, సంజయ్ దత్, అర్జున్ రాంపాల్ కీలక పాత్రల్లో నటించారు. ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర బ్లాక్ బస్టర్ దిశగా దూసుకుపోతోంది. రోజు రోజుకూ కలెక్షన్స్ పెంచుకుంటూ పోతోంది. ఈ క్రమంలో తాజాగా ఈ చిత్రం ఓ అరుదైన రికార్డ్ క్రియేట్ చేసింది.

'ధురంధర్' సినిమా డిసెంబర్ 5న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో రిలీజయింది. మూడు రోజుల్లో రూ. 100 కోట్ల క్లబ్ లో చేరింది. డిసెంబర్ 11 నాటికి రూ.252 కోట్లకు పైగా నెట్ కలెక్షన్స్ రాబట్టినట్లు ట్రేడ్ వర్గాలు వెల్ల డించాయి. నిన్న శుక్రవారం ఒక్క రోజే రూ.34.70 కోట్ల వసూళ్లు రాబట్టినట్లు పేర్కొ న్నారు. అంతేకాదు రెండో శుక్రవారం నాడు 'పుష్ప 2: ది రూల్', 'ఛావా', 'యానిమల్', 'గదర్ 2', 'బాహుబలి 2' చిత్రాలను క్రాస్ చేసి, సరికొత్త రికార్డు సృష్టించిందని అంటున్నారు

'పుష్ప 2' సినిమా బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి సంచనాలు సృష్టించిందో మనం చూశాం. అత్యధిక గ్రాస్ వసూలు చేసిన చిత్రంగా ఇండియన్ ఇండస్ట్రీ రికార్డ్ క్రియేట్ చేసింది. రూ.800 కోట్లకు పైగా నెట్ తో హిందీలో హయ్యెస్ట్ కలెక్షన్స్ సాధించిన మూవీగా చరిత్ర తిరగరాసింది. ఇక రెండో శుక్రవారం హిందీలో రూ. 27.50 కోట్లు కలెక్ట్ చేయగా.. ఇప్పుడు 'ధురంధర్' సినిమా దాన్ని అధిగమించినట్లు తెలుస్తోంది.

Uttejitha:-Printed,editor,Pablished And owned By M.chandrasek her.46-801u2.Budhawerpeta.kurnool.andrapradesh.pin 518002.printed At Uttejitha -Printers.Kurnool.Ap.cell 9440140418. RNI ApTEEL2008/24570.